RNI No. APTEL/2008/23088

# తెలంగాణ పత్రిక

TELANGANA PATRIKA
TELUGU DAILY

తెలుగు దిన పత్రిక

నిజం మా విజన్

Epaper.Telanganapatrika.in

తెలంగాణ తల్లి



ఎడిటర్ : బూర్ల వెంకన్న కరీంనగర్ సంపుటి :17 సంచిక :142 సోమవారం , సెప్టెంబర్ 08, 2025, పేజీలు -20 వెల :5/-



## ప్రశాంత వాతావరణంలో నిమజ్జనం పూర్తి

- 1.40 లక్షల విగ్రహాలు నిమజ్జనం
- 40 గంటల పాటు నిమజ్జన శోభాయాత్ర
- 1.20 లక్షల విగ్రహాలు బేబీ పాండ్స్

(తెలంగాణ పత్రిక ప్రతినిధి)శనివారం ఉదయం 6.30కి గణేష్ నిమజ్జన శోభాయాత్ర ప్రారంభమైందని సిపి ఆనంద్ తెలిపారు. ఇంకా 900 విగ్రహాల నిమజ్జనం అవ్వాల్సి ఉందని అన్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ..చిన్న విగ్రహాలు కలుపుకొని 25 వేల విగ్రహాలు నిమజ్జనం అవ్వాలని, 40 గంటల పాటు నిమజ్జన శోభాయాత్ర జరిగిందని తెలియజేశారు. 12,034 విగ్రహాలు ఆన్ లైన్ లో - మిగతా2లో

# మూసీ పునరుజ్జీవన పథకంలో కీలక అడుగు

(తెలంగాణ పత్రిక ప్రతినిధి)

మూసీ పునరుజ్జీవన పథకంలో కీలక అడుగు పడింది. గోదావరి డ్రింకింగ్ వాటర్ స్కీమ్ ఫేజ్ 2, 3 పథకానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సోమవారం శంకుస్థాపన చేయనున్నారు. ఈ పథకంలో భాగంగా ఉస్మాన్ సాగర్, హిమాయత్ సాగర్ చెరువులను మంచినీటితో నింపేలా ప్రణాళికలు సిద్ధం చేశారు. రూ. 7,360 కోట్లతో ఈ ప్రాజెక్ట్‌ను రాష్ట్రప్రభుత్వం చేపట్టనుంది. రెండేళ్లలో ఈ ప్రాజెక్ట్‌ను పూర్తి చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. అయితే ఈ ప్రాజెక్ట్ కోసం మల్లన్నసాగర్ రిజర్వాయర్ నుంచి 20 టీఎంసీల నీటిని తరలించనున్నారు. అలాగే ఉస్మాన్ సాగర్, హిమాయత్ సాగర్ జలాశయాలు నింపడంతో పాటు మూసీ పునరుజ్జీవనానికి 2.5 టీఎంసీలు కేటాయింపులు జరపనుంది. మిగతా 17.50 టీఎంసీలు హైదరాబాద్ తాగు నీటి అవసరాలకు వినియోగించనున్నారు. ఆ మార్గ మధ్యలోని 7 చెరువులను సైతం నింపుతారు. డిసెంబర్ 2027 నాటికి హైదరాబాద్ తాగు నీటి అవసరాలు తీర్చేందుకు, ప్రతి రోజూ నల్లా నీటిని సరఫరా చేసేందుకు ఈ ప్రాజెక్టును ప్రభుత్వం లక్ష్యంగా ఎంచుకుంది. ఇందులో ప్రభుత్వం 40 శాతం పెట్టుబడి వాటా పెడుతుండగా.. 60 శాతం నిధులను కాంట్రాక్ట్ కంపెనీ సమకూర్చనుంది.



## పార్టీ మారిన ఎమ్మెల్యేలతో సీఎం రేవంత్ కీలక సమావేశం..

సమావేశానికి డిప్యూటీ సీఎం భట్టి, మంత్రులు శ్రీధర్ బాబు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి హాజర

హైదరాబాద్: తెలంగాణ రాష్ట్రంలో సంచలనంగా మారిన ఎమ్మెల్యేల ఫిరాయింపుల కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. సీఎం రేవంత్ రెడ్డి నివాసంలో పార్టీ మారిన ఎమ్మెల్యేలు అత్యవసర భేటీ అయ్యారు. సుప్రీంకోర్టు తీర్పును గౌరవించి పార్టీ మారిన పది మంది ఎమ్మెల్యేలకు స్పీకర్ నోటీసుల జారీ చేసిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఏం చేయాలనే - మిగతా2లో




## జిల్లాల పర్యటనలకు సిద్ధమవుతోన్న బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

(తెలంగాణ పత్రిక ప్రతినిధి)

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ జిల్లాల పర్యటనలకు సిద్ధమవుతున్నారు. దీనికి సంబంధించి వారం రోజులుగా ఎర్రవల్లి ఫాంహౌస్‌లో పార్టీ అధినేత కేసీఆర్‌తో.. కేటీఆర్ సుదీర్ఘ మంతనాలు జరుపుతున్నట్టు సమాచారం. ప్రస్తుత పరిస్థితుల్లో పార్టీ బలోపేతంపై ఫోకస్ పెట్టాలని ఈ సందర్భంగా కేటీఆర్‌కు కేసీఆర్ సూచించినట్టు తెలుస్తోంది. కవితను సస్పెండ్ చేయటంతో పార్టీ క్యాడర్‌లో నెలకొన్న గందరగోళానికి తెరదించాలని బీఆర్ఎస్ భావిస్తున్నట్టు సమాచారం. - మిగతా2లో

## బిఆర్ఎస్‌లోనే ఉన్నాను ఏ పార్టీ కండువా కప్పుకోలేదు

### బీఆర్ఎస్ గద్వాల్ MLA బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి

(తెలంగాణ పత్రిక ప్రతినిధి) బ్యాక్ టు పెవిలియన్ అంటున్నారు బీఆర్ఎస్ గద్వాల్ మీూా కృష్ణమోహన్‌రెడ్డి. తానెప్పుడూ పార్టీకి వ్యతిరేకంగా మాట్లాడలేదని, ఇప్పటికీ బీఆర్ఎస్ ఎమ్మెల్యేగానే ఉన్నానని కృష్ణమోహన్‌రెడ్డి చెప్పారు. పార్టీ ఫిరాయింపు అంశానికి సంబంధించి స్పీకర్ నోటీస్‌కు సమాధానం ఇచ్చానని మీూా బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డిని కలిసిన వివరాలు అందులో పొందుపరిచానని ఆయన తెలిపారు.పార్టీ ఫిరాయించేరనే అంశానికి సంబంధించి ఆయన తాజాగా మరోసారి వివరణ ఇచ్చారు. తాను ఎప్పుడూ బీఆర్ఎస్ పార్టీలోనే ఉన్నానని, మరో పార్టీ కండువా కప్పుకోలేదని ఎమ్మెల్యే కృష్ణమోహన్‌రెడ్డి స్పష్టతనిచ్చే ప్రయత్నం చేశారు.





## ఎంపి అసదుద్దీన్‌కు కృతజ్ఞతలు తెలిపిన సిఎం రేవంత్

(తెలంగాణ పత్రిక ప్రతినిధి) భారతదేశ ఉప రాష్ట్రపతి ఎన్నిక మంగళవారం (సెప్టెంబర్ 9) జరగనుంది. ఎన్డిఎ అభ్యర్థిగా సిపి రాధాకృష్ణన్ ప్రకటించగా.. ఇండియా కూటమి తమ అభ్యర్థిగా సుదర్శన్ రెడ్డిని ఎంపిక చేసింది. అయితే పార్టీలకు అతీతంగా తెలుగువాడైన సుదర్శన్ రెడ్డిని ఉపరాష్ట్రపతిగా గెలిపించాలని సిఎం రేవంత్ రెడ్డి కోరారు.ఈ నేపథ్యంలో హైదరాబాద్ ఎంపి.. ఎంఐఎం పార్టీ అధినేత అసదుద్దీన్ ఓవైసీసుదర్శన్ రెడ్డికి తన మద్దతు - మిగతా2లో

## దేశానికే ఆదర్శం తెలంగాణ ప్రభుత్వం

- కాంగ్రెస్ లో ఉన్న అన్ని వర్గాల నాయకులు బీసీ రిజర్వేషన్ కు జై అంటున్నారు
- వచ్చే ఎన్నికల్లో రాహుల్ గాంధీయే ప్రధాని
- బిజెపి నాయకులు దేవుళ్ళ పేరు చెప్పి ఓట్లు అడుగుతున్నారు
- బండి సంజయ్ నేను సెక్యూరిటీ లేకుండా వస్తాను నువ్వు వస్తావా
- టి పి సి సి రాష్ట్ర అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్

(తెలంగాణ పత్రిక ప్రతినిధి) బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేసి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం దేశానికి ఆదర్శంగా నిలిచిందని టీపీసీసీ రాష్ట్ర అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ అన్నారు. ఈనెల 15న కామారెడ్డి జిల్లా కేంద్రంలో బీసీ డిక్లరేషన్ సభను ఏర్పాటు చేసేందుకు ఆదివారం జిల్లా కేంద్రంలోని శుభం కన్వెన్షన్ హాల్లో నిర్వహించిన సన్నాక సమావేశానికి ఆయన ముఖ్య అతిథి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ లో - మిగతా2లో



## కాంగ్రెస్ పాలనలో దీనస్థితికి గురుకులాలు

(తెలంగాణ పత్రిక ప్రతినిధి) కాంగ్రెస్ పాలనలో గురుకుల విద్యావ్యవస్థ దీనస్థితికి చేరడం శోచనీయం అని మాజీ మంత్రి, బిఆర్ఎస్ ఎంఎల్ఎ హరీష్‌రావు పేర్కొన్నారు. విష జ్వరాలు, పాముకాట్లు, ఎలుక కాట్లు, కుక్కకాట్లు, ఫుడ్ పాయిజనింగ్‌తో విద్యార్థులు ఆస్పత్రుల పాలై ప్రాణాలు కోల్పోయే పరిస్థితి దాపురించిందని ఎక్స్ వేదికగా ఆగ్రహం వ్యక్తం చేశారు. గురుకులాల్లో పనిచేస్తున్న 2500 మంది కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ సిబ్బందికి రెండు నెలల నుంచి జీతాలు ఇవ్వని దుస్థితి ఉందని అన్నారు. - మిగతా2లో



## ట్రిపుల్ ఆర్ రైతుల కోసం ఏ త్యాగానికైనా సిద్ధం



(తెలంగాణ పత్రిక ప్రతినిధి) ఆర్ఆర్ఆర్ అలైన్‌మెంట్‌పై ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. సంస్థాన్ నారాయణపురంలో ఆయన భూనిర్వాసితులతో చర్చలు జరిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఓ కంపెనీ కోసం గత ప్రభుత్వ హయాంలో అలైన్‌మెంట్ మార్చారని అన్నారు. ఇప్పుడు దక్షిణభాగం అలైన్‌మెంట్ మారాలంటే.. ఉత్తరభాగం మారాలని.. ఉత్తరభాగం అలైన్‌మెంట్ - మిగతా2లో



## ఉపరాష్ట్రపతి ఎన్నికపై మాక్ పోల్

(తెలంగాణ పత్రిక ప్రతినిధి)ఈనెల 9న ఉపరాష్ట్రపతి ఎన్నికల జరగనున్న విషయం తెలిసిందే. ఎన్డీయే కూటమి అభ్యర్థిగా మహారాష్ట్ర గవర్నర్ సీపీ రాధాకృష్ణన్ బరిలో ఉండగా..ఇండియా బ్లాక్ కూటమి తరుపున తెలంగాణ వాసి బి.సుదర్శన్ రెడ్డి పోటీ చేయనున్నారు. ఇప్పటికే అధికార, ప్రతిపక్ష కూటములు ఉపరాష్ట్రపతి → 2లో

## జపాన్ పీఎం ఇషిబా రాజీనామా



జపాన్ ప్రధాని షిగేరు ఇషిబా తన పదవికి రాజీనామా చేయనున్నారు. అధికార లో అంతర్గత విభేదాలకు స్వస్తి పలకాలనే ఉద్దేశంతో ఆయన ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆ దేశ పబ్లిక్ బ్రాడ్‌కాస్టర్ తెలిపింది. దీనిపై ఇవాళ సాయంత్రం 6 గంటలకు ప్రెస్‌మీట్



## బాక్సైట్ ప్రాజెక్టుకు బ్రేక్

- ఒడిశాలో నకిలీ గ్రామసభలతో వేదాంత ఆమోదముద్ర
- హైకోర్టు తలంటడంతో దిగొచ్చిన మోడీ సర్కార్
- అనుమతులు తాత్కాలికంగా రద్దు చేస్తున్నట్టు వెల్లడి

## తెగిన రోప్‌వే ఆరుగురు మృతి




పోచారం ప్రాజెక్టు వద్ద

## పర్యటకుల సందడి..




PDF created with pdfFactory Pro trial version pdffactory.com

# పార్టీ మారిన ఎమ్మెల్యేలతో సీఎం రేవంత్ కీలక సమావేశం

**-మొదటిపేజీ తరువాయి:** ఈ నేపథ్యంలో ఏం చేయాలనే అంశంపై సీఎం చర్చిస్తున్నట్లు తెలుస్తోంది. ఈ సమావేశానికి డిప్యూటీ సీఎం భట్టి, మంత్రులు శ్రీధర్ బాబు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి హాజరయ్యారు. ఎమ్మెల్యేల ఫిరాయింపుల కేసులో భాగంగా బీఆర్ఎస్ నుంచి పార్టీ మారిన పదిమంది ఎమ్మెల్యేలకు స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్ నోటీసులు జారీ చేశారు. అయితే.. ఫిరాయింపు ఆరోపణలు ఎదుర్కొంటున్న పలువురు ఎమ్మెల్యేలు తాము బీఆర్ఎస్‌లోనే కొనసాగుతున్నామంటూ.. పలు సందర్భాల్లో ప్రకటించారు. శాసనసభ రికార్డుల్లోనూ పది మంది ఎమ్మెల్యేలు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలుగానే ఉన్నారు. ఈ నేపథ్యంలో సీఎం రేవంత్ సమావేశం ప్రాధాన్యత సంతరించుకుంది. అయితే.. సుప్రీంకోర్టు నిర్దేశించిన గడువు లోపల పది మంది ఎమ్మెల్యేలపై విచారణ పూర్తి చేసి స్పీకర్ నిర్ణయం ప్రకటిస్తారా..? లేక పెండింగ్‌లో పెడతారా..? అన్నది చర్చనీయాంశంగా మారింది.

# ప్రశాంత వాతావరణంలో నిమజ్జనం పూర్తి: సిపి ఆనంద్

**-మొదటిపేజీ తరువాయి:** ఇవి కాకుండా 1.20 లక్షల విగ్రహాలు బేబీ పాండ్స్, ఇతర ఇతర చెరువుల్లోనూ, హైదరాబాద్ కమిషనరేట్ పరిధిలో మొత్తం 1.40 లక్షల విగ్రహాలు నిమజ్జనం చేశారన్నారు. సున్నిత ప్రాంతమైన సౌత్ జోన్ విగ్రహాలను ముందు తీయించామని, 40 అడుగుల కన్నా ఎత్తు ఉన్న విగ్రహాలు ఈ సారి పెరిగాయని చెప్పారు. విగ్రహాల ఎత్తు పెరగడంతో శోభాయాత్ర ఆలస్యమైందని, శనివారం రాత్రి శోభాయాత్రలో జరిగిన గొడవల్లో 5 కేసులు నమోదు చేశామని అన్నారు. నిమజ్జనం ప్రశాంతంగా పూర్తి చేసేందుకు పోలీసులకు అభినందనలు సిపి ఆనంద్ తెలియజేశారు. సిఎం రేవంత్ రెడ్డి సర్ ప్రైజ్ విజిట్ చేయడం మంచిదేనని ఎలాంటి సమస్య రాలేదని, అన్ని శాఖల సమన్వయంతో నిమజ్జన కార్యక్రమం విజయవంతమైందని ఆనందాన్ని వ్యక్తం చేశారు. మహిళల పట్ల అసభ్యకరంగా ప్రవర్తించిన 1,070 మందిని పట్టుకున్నామని, పిక్ పాకెటింగ్ కేసులు కూడా నమోదు చేశామని అన్నారు. గతేడాదితో పోలిస్తే ఈ సారి క్రైమ్ రేట్ తగ్గిందని, ఈ సారి నిమజ్జనంలో సాంకేతికతను వాడామని.. 9 డ్రోన్లు ఉపయోగించామని చెప్పారు. 35 హై రైజ్ బిల్డింగ్స్ పైన కెమెరాలు పెట్టి మానిటరింగ్ చేశామని సిపి ఆనంద్ స్పష్టం చేశారు.

## జిల్లాల పర్యటనలకు సిద్ధమవుతోన్న బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

**-మొదటిపేజీ తరువాయి:** మరోవైపు, పార్టీ వీడిన ఎమ్మెల్యేల నియోజకవర్గాలను ముఖ్యంగా టార్గెట్ చేయాలని కేటీఆర్ భావిస్తున్నారు. వీటితోపాటు, స్థానిక సంస్థల ఎన్నికలు, జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా కేటీఆర్ ప్రణాళికలు సిద్ధం చేసుకుంటున్నారు. ఈనెల 10న కొత్తగూడెం, 11న భద్రాచలం నియోజకవర్గాల్లో కేటీఆర్ టూర్ ఉండబోతున్నట్లు తెలుస్తోంది. 13న గద్వాల్ నియోజకవర్గంలో ర్యాలీ, బహిరంగ సభ నిర్వహించాలని కేటీఆర్ భావిస్తున్నారు. దసరా లోపు వీలైనన్ని ఎక్కువ నియోజకవర్గాల్లో పర్యటించాలని కేటీఆర్ ప్లాన్ చేసుకుంటున్నారు.

## కామారెడ్డిలో ఈ నెల 15న బిసి సభ నిర్వహించనున్నాం: మహేశ్ గౌడ్

**-మొదటిపేజీ తరువాయి:** బిసిలకు 42 శాతం రిజర్వేషన్ అమలుకాకుండా బిజెపి చేస్తోందని, బిజెపి ఎప్పుడూ మతం, దేవుడి పేరు చెప్పి రాజకీయం చేస్తోందని మండిపడ్డారు. కేంద్రమంత్రి బండిసంజయ్, ధర్మపురి అర్వింద్ బిసిల గురించి మాట్లాడటం లేదని విమర్శించారు. అవినీతి సొమ్ము వాటాల పంపకాల్లో తేడా రావడంతో ఎమ్మెల్సీ కవిత బయట పెట్టిందని, ఇదే విషయం ఐదేళ్ల క్రితం చెప్పి ఉంటే కవితను ప్రజలు నమ్మేవారని మహేశ్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు.

## ఎంపి అసదుద్దీన్‌కు కృతజ్ఞతలు తెలిపిన సిఎం రేవంత్

**-మొదటిపేజీ తరువాయి:** ఎంఐఎం పార్టీ అధినేత అసదుద్దీన్ ఓవైసీ సుదర్శన్ రెడ్డికి తన మద్దతు ఇస్తున్నట్లు కొద్ది రోజుల క్రితం ప్రకటించారు. ఈ నేపథ్యంలో సిఎం రేవంత్ ఆయనకు ధన్యవాదాలు తెలిపారు. 'జాతీయ ప్రయోజనం దృష్ట్యా మంచి నిర్ణయం తీసుకున్నారు ఓవైసీ. అసదుద్దీన్ ఓవైసికి హృదయపూర్వక ధన్యవాదాలు' అంటూ రేవంత్ రెడ్డి తన ఎక్స్ ఖాతాలో పోస్ట్ చేశారు. ఈ పోస్ట్‌కి ఆయన అసదుద్దీన్ ఓవైసీని, ఎంఐఎం పార్టీని ట్యాగ్ చేశారు.

## ఉపరాష్ట్రపతి ఎన్నికపై మాక్ పోల్

**-మొదటిపేజీ తరువాయి:** ఈ క్రమంలో ఉపరాష్ట్రపతి ఎన్నిక విధానంపై బీజేపీ ఎంపీలకు వర్క్ షాప్, మాక్ పోలింగ్నిర్వహిస్తున్నారు. ఆదివారం ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం వరకు వర్క్‌షాప్ కొనసాగనుంది. దీంతో ఎన్డీయే కూటమికి చెందిన ఎంపీలందరూ మాక్ పోలింగ్ లో పాల్గొనున్నారు. రేపు ఇండియా బ్లాక్ కూటమి ఎంపీలకు మాక్ పోల్ నిర్వహించనున్నట్లు పార్టీ వర్గాలు చెబుతున్నాయి.

## జపాన్ పీఎం ఇషిబా రాజీనామా

**-మొదటిపేజీ తరువాయి:** జపాన్ ప్రధాని షిగేరు ఇషిబా తన పదవికి రాజీనామా చేయనున్నారు. అధికార లో అంతర్గత విభేదాలకు స్వస్తి పలకాలనే ఉద్దేశంతో ఆయన ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆ దేశ పబ్లిక్ బ్రాడ్‌కాస్టర్ తెలిపింది. దీనిపై ఇవాళ సాయంత్రం 6 గంటలకు ప్రెస్‌మీట్ నిర్వహిస్తారని పేర్కొంది. జులైలో జరిగిన హౌస్ ఆఫ్ కౌన్సిలర్స్ (అప్పర్ హౌస్) ఎన్నికల్లో , మిత్రపక్షం కొమైటో మెజారిటీ కోల్పోయింది. దీంతో ఆయనపై వ్యతిరేకత పెరిగింది.

## తెగిన రోప్‌వే ఆరుగురు మృతి

**-మొదటిపేజీ తరువాయి:** కొండపై ఉన్న ఆలయం వద్ద కార్గో రోప్ వే తెగి ప్రమాదం చోటు చేసుకున్నది. ఈ ఘటనలో ఆరుగురు సిబ్బంది మరణించారు. పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది, అధికారులు అక్కడకు చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. గుజరాత్‌లోని పంచమహల్ జిల్లాలో ఈ ఘటన జరిగింది. శనివారం మధ్యాహ్నం 3.30 గంటలకు శక్తిపీఠమైన పావగఢ్ కొండ ఆలయం వద్ద గూడ్స్ రోప్‌వే వైర్ తెగిపోయింది. కొండపైకి నిర్మాణ సామాగ్రిని తీసుకెళ్లడానికి ఉపయోగించే కార్గో ట్రాలీ కేబుల్స్ తెగిపోయాయి. దీంతో నాలుగో టవర్ నుంచి ట్రాలీ కిందపడింది.కాగా, ఈ సమాచారం తెలిసిన వెంటనే పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది, అధికారులు అక్కడకు చేరుకున్నారు. సహాయక చర్యలు చేపట్టారు. ఈ ప్రమాదంలో ఆరుగురు మరణించినట్టు పంచమహల్ కలెక్టర్ ధృవీకరించారు. మృతుల్లో ఇద్దరు లిఫ్ట్‌మెన్లు, ఇద్దరు కార్మికులు, మరో ఇద్దరు ఉన్నట్లు తెలిపారు. సాంకేతిక బృందంతో ఈ ప్రమాదంపై దర్యాప్తు జరుపుతామని అన్నారు.మరోవైపు పావగఢ్ ఆలయం సుమారు 800 మీటర్ల ఎత్తులో ఉన్నది. 2,000 మెట్లు ఎక్కడం లేదా కేబుల్ కార్ల ద్వారా భక్తులు, యాత్రికులు శిఖరానికి చేరుకుంటారు. అయితే శనివారం ప్రతికూల వాతావరణం కారణంగా ప్రజలు ఉపయోగించే రోప్‌వేను మూసివేసినట్టు అధికారులు వెల్లడించారు.

# బిఆర్ఎస్‌లోనే ఉన్నాను ఏ పార్టీ కండువా కప్పుకోలేదు

**-మొదటిపేజీ తరువాయి:** పార్టీ ఫిరాయించేరనే అంశానికి సంబంధించి ఆయన తాజాగా మరోసారి వివరణ ఇచ్చారు. తాను ఎప్పుడూ బీఆర్ఎస్ పార్టీలోనే ఉన్నానని, మరో పార్టీ కండువా కప్పుకోలేదని ఎమ్మెల్యే కృష్ణమోహన్‌రెడ్డి స్పష్టతనిచ్చే ప్రయత్నం చేశారు. కేసీఆర్‌ను గౌరవించేవారిలో తాను మొదటి వ్యక్తినని, అభివృద్ధి లేకుండా ప్రజలను ఓట్లు అడగలేమని, పార్టీల కన్నా తనకు గద్వాల్ అభివృద్ధే ముఖ్యమని అందుకే తాను సీఎంను కలిశానని కృష్ణమోహన్‌రెడ్డి చెప్పుకొచ్చారు. కేవలం తన నియోజకవర్గ అభివృద్ధికి సంబంధించి మాత్రమే తాను సీఎం రేవంత్ రెడ్డిని కలిశానని, పార్టీ మారేందుకు కాదని కొత్త వాణి వినిపించారు కృష్ణమోహన్ రెడ్డి. కాగా, ఎమ్మెల్యే బండ్ల సీఎంను కలిసిన సందర్భాన ఆయన కాంగ్రెస్ లోకి వెళ్లిపోయారని బాగానే వార్తలు చక్కర్లు కొట్టాయి. ఆయన వ్యవహారం కూడా అందుకు బలాన్నిచ్చే విధంగానే సాగింది. అయితే, తాజాగా స్పీకర్ పార్టీ ఫిరాయింపులకు సంబంధించి నోటీసులు ఇవ్వడంతో సీన్ రివర్స్ అయినట్టు సమాచారం.

# కాంగ్రెస్ పాలనలో దీనస్థితికి గురుకులాలు: హరీష్ రావు

**-మొదటిపేజీ తరువాయి:** ఉపాధ్యాయుల దినోత్సవం నాడు ఆడంబరంగా ప్రకటనలు చేయడం కాదు..ముందు వారికి సకాలంలో జీతాలు చెల్లించాలని సిఎం రేవంత్ రెడ్డిని డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా తానే ఇక నుండి గురుకులాలను పర్యవేక్షిస్తానని చెప్పిన మాటలు నీటి మూటలు అయ్యాయి..కల్తీ ఆహారం పెడితే జైలుకే అని ఇచ్చిన ప్రకటనలు గాలి మాటలయ్యాయని విమర్శించారు. కెసిఆర్ హయాంలో గురుకుల విద్యా వ్యవస్థ దేశానికి ఆదర్శంగా నిలిస్తే, రేవంత్ రెడ్డి పాలనలో నరక కూపాలుగా మారాయని ఆరోపించారు. నాడు 294గా ఉన్న గురుకులాల సంఖ్యను 1024కి పెంచిన ఘనత కెసిఆర్‌ది అని పేర్కొన్నారు. గురుకులాల్లో లక్ష 90 వేలుగా ఉన్న విద్యార్థుల సంఖ్యను ఆరున్నర లక్షలకు పెంచి కెసిఆర్ నాణ్యమైన విద్యను అందించారని అన్నారు. విద్యపై చేసే వ్యయాన్ని క్యాపిటల్ ఇన్వెస్ట్‌మెంట్‌గా భావించిన కెసిఆర్ గురుకులాలకు అత్యంత ప్రాధాన్యత ఇచ్చారని తెలిపారు. కానీ, కాంగ్రెస్ 22 నెలల పాలనలో గురుకులాల ఖ్యాతి అధఃపాతాళానికి దిగజారిందని, ఇది మీ అసమర్థత పాలనకు మరో నిదర్శనం అని వ్యాఖ్యానించారు. గురుకులాలంటే సిఎం రేవంత్‌రెడ్డికి ఎందుకు అంత చిన్న చూపు..? అని అడిగారు. ఇప్పటికైనా కళ్ళు తెరిచి గాడిదప్పిన గురుకుల విద్యా వ్యవస్థపై శ్రద్ధ వహించాలని, తక్షణమే గురుకులాల సమస్యలను పరిష్కరించాలని అన్నారు. 2500 మంది కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ సిబ్బందికి పెండింగ్ జీతాలను చెల్లించాలని హరీష్‌రావు బిఆర్ఎస్ పక్షాన డిమాండ్ చేశారు.

# ట్రిపుల్ ఆర్ రైతుల కోసం ఏ త్యాగానికైనా సిద్ధం: రాజగోపాల్‌రెడ్డి

**-మొదటిపేజీ తరువాయి:**ఆర్ఆర్ఆర్ అలైన్‌మెంట్‌పై ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి  ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. సంస్థాన్ నారాయణపురంలో ఆయన భూనిర్వాసితులతో చర్చలు జరిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఓ కంపెనీ కోసం గత ప్రభుత్వ హయాంలో అలైన్‌మెంట్ మార్చారని అన్నారు. ఇప్పుడు దక్షిణభాగం అలైన్‌మెంట్ మారాలంటే.. ఉత్తరభాగం మారాలని.. ఉత్తరభాగం అలైన్‌మెంట్ మారాలంటే ప్రభుత్వమే మారాలేమో అని ఎద్దేవా చేశారు. చౌటుప్పల్ డివిజన్‌లో ఆర్ఆర్ఆర్ నిర్వాసితులు తొక్కని గడపలేదని.. ఢిల్లీలోని పెద్దలను కలిసినా భూనిర్వాసితులకు న్యాయం జరగలేదని తెలిపారు.ఽట్రిపుల్ ఆర్ రైతుల కోసం ఎలాంటి త్యాగం చేయడానికైనా సిద్ధంగా ఉన్నానని రాజగోపాల్ రెడ్డి  హామీ ఇచ్చారు. మునుగోడులో నిధులు ఇవ్వకపోతే గతంలో రాజీనామా చేసిన విషయాన్ని గుర్తు చేశారు. తన రాజీనామాతో నియోజకవర్గం అభివృద్ధికి నిధులు వచ్చాయని అన్నారు. మంత్రి పదవి విషయంలో నాకు హామీ ఇచ్చారు.. కానీ, తనకు అన్యాయం జరిగిన ఫర్యాలేదు.. ప్రజలకు న్యాయం జరగాలని డిమాండ్ చేశారు. మునుగోడు ప్రజలకు అన్యాయం జరిగితే ఎంత దూరమైనా వెళ్తా అని పేర్కొన్నారు. ప్రభుత్వాన్ని స్తంభింపజేస్తేనే సమస్య పరిష్కారం అవుతుందని అన్నారు.

# దేశానికే ఆదర్శం తెలంగాణ ప్రభుత్వం

**-మొదటిపేజీ తరువాయి:** బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేసి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం దేశానికి ఆదర్శంగా నిలిచిందని టీపీసీసీ రాష్ట్ర అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ అన్నారు. ఈనెల 15న కామారెడ్డి జిల్లా కేంద్రంలో బీసీ డిక్లరేషన్ సభను ఏర్పాటు చేసేందుకు ఆదివారం జిల్లా కేంద్రంలోని శుభం కన్వెన్షన్ హాల్లో నిర్వహించిన సన్నాక సమావేశానికి ఆయన ముఖ్య అతిథి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ  ఇచ్చిన హామీ లో ప్రధానమైన బీసీ డిక్లరేషన్ పై అసెంబ్లీలో తీర్మానం చేసిందన్నారు. ఆ బిల్లు గవర్నర్ వద్ద పెండింగ్ ఉందన్నారు. కేంద్రం బిల్లును పెండింగ్ లో పెట్టిన దానిని అసెంబ్లీలో తీర్మాణం ప్రకారం అమలు చేసి తీరుతామని అన్నారు. కేంద్రం బీసీలపట్ల ఉన్న వివక్షతను ఎండగట్టేందుకు కాంగ్రెస్ పార్టీ సిద్ధంగా ఉందన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రతి కార్యకర్త ఇంటింటికి వెళ్లి బీసీ డిక్లరేషన్ పై వివరణ ఇచ్చి ఈ నెల 15న నిర్వహించే బిసి డిక్లరేషన్ సమావేశానికి లక్షకు పైగా ప్రజలు అచ్చే విధంగా చూడాలన్నారు. బీసీ రిజర్వేషన్ బిల్లును అసెంబ్లీలో పాస్ చేయగానే బిజెపి నాయకలకు ఏం మాట్లాడాలో తెలియకుండా పోయింది అన్నారు. ఈ సందర్భంగా బండి సంజయ్ కి మహేష్ కుమార్ గౌడ్ సవాల్ విసిరారు, నేను నాకు ఎలాంటి సెక్యూరిటీ లేకుండా బయట రోడ్డుపై తిరుగుతాను నువ్వు కూడా తిరగాలని అన్నారు. మేము ప్రజలకు ఇచ్చిన ప్రతి మాటను నిలబెట్టుకుంటున్నామని పేర్కొన్నారు. మేము ఓట్లు అడగడానికి వెళితే దేవుళ్ళ పేరు చెప్పమని, మేము చేసిన అభివృద్ధి ప్రజలకు ఇచ్చిన సంక్షేమ పథకాలను వివరించి ఓట్లు అడుగుతామన్నారు. కామారెడ్డి వేదికగా ప్రజలకు ఇచ్చిన హామీని అమలు చేస్తున్నామని అందుకే లక్ష మందితో సంబరాలను నిర్వహిస్తున్నామన్నారు. ఈ సభకు కాంగ్రెస్ అగ్రనేతలు రాహుల్ గాంధీ, మల్లిఖార్జున్ ఖర్గేలతో పాటు రెండు రాష్ట్రాల ముఖ్యమంత్రులు రేవంత్ రెడ్డి, సిద్ధ రామయ్యలు హాజరు అవుతారన్నారు. కాంగ్రెస్ పార్టీ ఒక నిజాయితీ నిబద్ధతతో గల పార్టీ అని ఆ పార్టీ ఒక నిర్ణయం తీసుకుంటే అందులో ఎవరైనా ఆ నిర్ణయాన్ని సమర్థించడం జరుగుతుందని బిసి డిక్లరేషన్ పై కాంగ్రెస్ పార్టీలో ఉన్న రెడ్డి, బ్రాహ్మణ, ఎస్టి, మైనారిటీ తదితర నాయకులు బీసీ డిక్లరేషన్కు కట్టుబడి ఉన్నారన్నారు. బండి సంజయ్ ఒక బీసీ అయి ఉండి బిసి రిజర్వేషన్ క  అడ్డుపడుతున్నాడన్నారు. అనంతరం ఈ సమావేశానికి హాజరైన మంత్రులు కొండా సురేఖ, శ్రీహరి, సీతక్క, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ సలహాదారు మహ్మద్ అలీ షబ్బీర్, జుక్కల్ ఎమ్మెల్యే లక్ష్మీకాంతరావు, ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్మోహన్ రావు, వేములవాడ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్పు ఆది శ్రీనివాస్, జహీరాబాద్ ఎంపీ ఎంపీ సురేష్ షెట్కర్, నిజాంబాద్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి, నిజాంబాద్ రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి తదితరులు మాట్లాడుతూ బీసీ రిజర్వేషన్ బిల్లును ఆపాలని అటు బిజెపి, ఇటు బిఆర్ఎస్ పార్టీలు కృషి చేస్తున్నాయని, వారిద్దరికీ బుద్ధి చెప్పాలంటే బీసీ డిక్లరేషన్ సభ విజయవంతం కావాలన్నారు. అందుకు ప్రతి కార్యకర్త గ్రామాలకు వెళ్లి కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు వివరిస్తూ బీసీ డిక్లరేషన్ను వారికి వివరించి ఈ నెల 15న జరిగే బీసీ డిక్లరేషన్ సభకు లక్ష నుండి రెండు లక్షల వరకు మంది వచ్చేలా చూడాలన్నారు. ఈ సమావేశంలో టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడ్డం చంద్రశేఖర్ రెడ్డి, ఎమ్మెల్సీ బల్మర్ వెంకట్, ఏనుగు రవీందర్ రెడ్డి, మానాల మోహన్ రెడ్డి, కామారెడ్డి కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు కైలా శ్రీనివాసరావు, జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి, తాజా మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం ఇందుప్రియ  చంద్రశేఖర్ రెడ్డి, బీబీపేట్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సుతారి రమేష్,  కార్పొరేషన్ల మాజీ చైర్మన్లు, మాజీ జెడ్పిటిసిలు, ఎంపిటిసిలు, సర్పంచులు వివిధ కార్పొరేషన్ల చైర్మన్లు తదితరులు పాల్గొన్నారు.

## బాక్సైట్ ప్రాజెక్టుకు బ్రేక్

బ్రిటన్‌కు చెందిన మైనింగ్ కంపెనీ వేదాంత ఒడిశాలో తలపెట్టిన బాక్సైట్ మైనింగ్ ప్రాజెక్టుకు బ్రేక్ పడింది. ఈ ప్రాజెక్టును వ్యతిరేకిస్తూ స్థానిక గిరిజనులు పెద్దయెత్తున ఆందోళనలు చేపట్టారు. అయితే తమ ప్రాజెక్టుకు ఆదివాసీల సమ్మతి ఉందని, గ్రామసభ సైతం ఆమోదం తెలిపిందని నకిలీ పత్రాలు సృష్టించి పాగా వేసేందుకు వేదాంత కుట్ర పన్నింది. దీనిపై బాధిత గిరిజనం హైకోర్టును ఆశ్రయించడంతో వేదాంత చర్యల పట్ల ధర్మాసనం తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. ఈ నేపథ్యంలో దిగొచ్చిన కేంద్రంలోని మోదీ ప్రభుత్వం ఒడిశాలో వేదాంత ప్రాజెక్టుకు తాత్కాలికంగా అనుమతులు నిలిపివేస్తున్నట్టు ప్రకటించింది. బీజేపీకి పెద్ద మొత్తంలో ఎన్నికల విరాళాలు సమర్పించిన శతకోటీశ్వరుడు అనిల్ అగర్వాల్‌కు చెందిన వేదాంత కంపెనీ ఏడాదికి 90 లక్షల టన్నులు (9 ఎంటీపీఏ) ఉత్పత్తి లక్ష్యంతో ఒడిశాలోని కలహండి, రాయగడ జిల్లాల పరిధిలో 708.20 హెక్టార్ల అటవీ భూమిలో సిజిమాలి బాక్సైట్ ప్రాజెక్టును చేపట్టేందుకు అనుమతులు ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరింది. 2025 ఏప్రిల్‌లో ఈ మేరకు కేంద్ర పర్యావరణ, అటవీ, వాతావరణ మార్పుల మంత్రిత్వశాఖకు దరఖాస్తు చేసింది. అయితే అటవీ హక్కుల చట్టం 2006 ప్రకారం..అటవీ భూములను వేరే అవసరాలకు మార్పు చేయాలంటే స్థానిక గిరిజనులు సమ్మతించాలి. గ్రామంలోని వయోజనులు అందరూ పాల్గొనే గ్రామ సభల్లో ఆమోదం చేయడం తప్పనిసరి. అయితే గ్రామసభలేవీ నిర్వహించకుండానే.. నిర్వహించినట్టు, ఆమోదం కూడా తెలిపినట్టు వేదాంత' నకిలీ పత్రాలు సృష్టించింది. గిరిజనేతరులను ప్రాజెక్టు ప్రతిపాదిత గ్రామాలకు తరలించి వారితోనే సభను నిర్వహించి.. ఇదిగో గ్రామసభ నిర్వహించాం. వీరు సమ్మతి కూడా చెప్పారు అంటూ పెద్ద కుట్రలకు తెర లేపారు. ఈ దుర్మార్గపు ఎత్తుగడులపై స్థానిక గిరిజనులు హైకోర్టును ఆశ్రయించారు. ఆదివాసీల మొరను ఆలకించిన ధర్మాసనం స్థానిక ఆదివాసీల ఆమోదం తప్పనిసరి అంటూ, ప్రాజెక్టుకు ఆమోదం తెలిపేముందు వీరి సమ్మతి కచ్చితంగా తీసుకోవాల్సిందేనని ఆదేశాలు జారీ చేసింది. స్థానిక గిరిజనం చెబుతున్నదేమిటి 2023 డిసెంబరు 8న గ్రామసభ నిర్వహించినట్లు, అందులో తమ ప్రాజెక్టుకు ఆదివాసీలు ఆమోదం తెలిపినట్టు వేదాంత తప్పుడు పత్రాలు సృష్టించిందని, తమ సంతకాలను ఫోర్జరీ చేసిందని స్థానికులు విమర్శించారు. రాయగడ జిల్లాలోని కాశీపూర్ బ్లాక్‌లో ఉన్న పలాసగూడ నుంచి గిరిజనేతరులను ఇక్కడకు తీసుకొచ్చారని, వారితోనే గ్రామసభను నిర్వహించారని ఈ ప్రాంతానికి చెందిన 'భూమి, ప్రకృతి వనరుల పరిరక్షణ సమితి' నాయకులు సుభా సింగ్ మాఝి విమర్శించారు. ఇదే రీతిలో రాయగడ, కలాహండి జిల్లాల్లో 10 గ్రామాల్లో బూటకపు గ్రామసభలు నిర్వహించినట్టు చెప్పారు. గ్రామసభల్లో స్థానిక గిరిజనులే పాల్గొన్నట్టుగా నమ్మించేందుకు వారి సంతకాలను సైతం ఫోర్జరీ చేసినట్లు మాఝి తెలిపారు. కాలేజీల్లో, విశ్వవిద్యాలయాల్లో చదువుతున్న యువత వేలిముద్రలు వేసినట్లు ఆయా పత్రాల్లో ఉన్నాయని, వేదాంత వంచనకు ఇంతకంటే రుజువులు ఇంకేం కావాలని ఆయన పేర్కొన్నారు.

PDF created with pdfFactory Pro trial version pdffactory.com

# జై బోలో గణేష్ మహారాజ్ కీ

**-కన్నుల పండుగ గా గణేష్ నిమజ్జనోత్సవం**
**-భక్తి గీతాలతో పులకరించిన మండల కేంద్ర వీధులు**

వాంకిడి, సెప్టెంబర్ 7 (తెలంగాణ పత్రిక):- భక్తుల తన్మయత్వం, యువత ఉత్సాహం, చిన్నారుల కేరింతలు, మండల వాసుల జయ జయధ్వానాలతో గణేష్ నిమజ్జనోత్సవం శనివారం మండల వ్యాప్తంగా కన్నుల పండుగగా జరిగింది. నవరాత్రుల పాటు పూజలందుకున్న గణనాథుడిని నృత్యాలు, కోలాటాల మధ్య ఊరేగింపుతో నిమజ్జనానికి తరలించారు. బ్యాండు మేళాలు, భాజా భజంత్రీలు, సంప్రదాయ నృత్యాలు వెరసి ఉండ్రాలయ్యను తల్లి గంగమ్మ ఒడికి సాగ నంపాయి.



గణపతి బొప్పా మోరియా ... ఆదా లడ్డూ చోరియా అంటూ భక్తులు హోరెత్తిన నినాదాలతో గణపయ్యకు ఘనమైన వీడ్కోలు పలికారు.

**వైభవంగా శోభా యాత్ర**

మండల కేంద్రం నుంచి చిక్లి వాగు వరకు గణనాథుడి శోభాయాత్రను భక్తులు ఘనంగా నిర్వహించారు. ట్రాలీ ఆటోలు, ట్రాక్టర్లు ద్వారా



గణపయ్య విగ్రహాలను చిక్లి వాగు వద్దకు తీసుకొచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించినిమజ్జనం చేశారు. సాయంత్రం 7 మొదలైన శోభాయాత్ర రాత్రి 11 గంటల వరకు కొనసాగింది. శోభయాత్రలో ఎటువంటి ఆవాంఛనీయ సంఘటనలు జరగకుండా మండల సిఐ సత్యనారాయణ మరియు ఎస్సై దుర్గం మహేందర్ గట్టి పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు.

# వరద నీటిలో నిలిచిపోయిన బస్సు ప్రయాణికులను సురక్షితంగా చేర్చిన ఇంతేజార్ గంజ్ ఇన్స్ స్పెక్టర్

తెలంగాణ పత్రిక హనుమకొండ రిపోర్టర్ సెప్టెంబర్ 7



వరంగల్ నగరంలో కొద్దిసేపటి క్రితం కురిసిన భారీ వర్షం కారణంగా వరంగల్ ప్రాంతాల్లోని అండర్ బ్రిడ్జి కింద భారీగా వర్షం నీరు చేరుకోవడంతో బస్సు ఒక్కసారిగా ఈ నీటిలో బస్సు వరద నీటిలో చిక్కి నిలిచిపోవడంతో సమాచారం అందుకున్న ఇంతేజార్ గంజ్ ఇన్స్ స్పెక్టర్ షుకూర్ తన సిబ్బందితో కలిసి తాళ్ల సహాయంతో ప్రయాణికులకు సురక్షితంగాగా బయటకు రప్పించారు.

# మరవెల్లి ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయ దినోత్సవం

**-తల రాతలు రాసేది బ్రహ్మదేవుడైతే బడి రాతలు రాయించి మన భవిష్యత్ కి బంగారు బాటలు వేయించేది ఉపాధ్యాయులు**

సంగారెడ్డి సెప్టెంబర్ 07(తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి.
సంగారెడ్డి జిల్లా వట్టిపల్లి మండలం మరవెల్లి గ్రామంలో ప్రాథమిక పాఠశాలలో నేడు ఘనంగా జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం జరుపుకోవడం జరిగినది. ప్రధానోపాధ్యాయురాలు పిఎస్ హెచ్ఎం అనురాధ ఆధ్వర్యంలో ఈ యొక్క కార్యక్రమం విద్యార్థులు ఉపాధ్యాయులకు మ్యాజిక్ చైర్ ,రేట్ గేమ్స్, వంటి చిన్న చిన్న గేమ్స్ ద్వారా ఉపాధ్యాయులను ఉత్సవ పరుస్తూ వారు కూడా ఆటపాటలతో పాఠశాలలో ఆహ్లాదకరంగా ఉత్సవంగా ఆటలు చేయడం జరిగినది. విద్యార్థులు తమకు రోజు పాఠ్యాంశాలను బోధించే ఉపాధ్యాయులను ఘనంగా పూలమాలతో శాలువలతో ఘనంగా సన్మానించడం జరిగినది. ప్రతి విద్యార్థి ఉన్నత శిఖరాలకు



చేరుకోవాలని చక్కగా చదువుకున్నప్పుడే ఉపాధ్యాయులందరికీ ఎంతో సంతోషకరంగా ఉంటుందని ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయురాలు అనురాధ సూచించడం జరిగినది. షీలా శిల్పంగా మారాలంటే ఎన్నో దెబ్బలకు తట్టుకుంటేనే విగ్రహంగా ఎంతోమంది పూజలను అందుకుంటుంది విద్యార్థులు కూడా జీవితంలో కలిగే ఎన్నో కష్టాలకు భరించినప్పుడే



ఉన్నత స్థానాలకు చేరుకుంటారని పండితులు సంగమేశ్వర్ సార్ సూచించడం జరిగినది. ప్రాథమిక స్థాయిలోనే విద్యార్థులు క్రమశిక్షణ మెరుగుపడాలని, నరసింహ సార్ సూచించడం జరిగినది పాల్గొన్న విద్యార్థులందరికీ బిస్కెట్లు చాక్లెట్లు బహుమతులను అందించడం జరిగినది. భావితరాలకు నేటి విద్యార్థులే ఆదర్శంగా నిలుస్తారని తెలిపారు.

# మార్చాల ప్రగతి యువజన సంఘం గణపతి లడ్డూల వేలం 98 వేలు



తెలంగాణ పత్రిక ( కల్వకుర్తి ప్రతినిధి).
కల్వకుర్తి మండలం మార్చాల గ్రామంలో ప్రగతి యువజన సంఘం ఆధ్వర్యంలో వినాయక విగ్రహాన్ని ఏర్పాటు చేశారు, వినాయక చవితి సందర్భంగా వినాయక విగ్రహాన్ని ఏర్పాటు చేసి పద కొండు రోజుల ప్రత్యేక పూజలు చేశారు,అశేష భక్తకోటి పూజలు అందుకున్న వినాయకుడు గంగమ్మ ఒడికి చేరాడు. నామస్మరణ, భజనలు, కోలాటాలు, నృత్యాల మధ్య 'వెళ్లిరా.. గణేశా' అంటూ భక్తులు ఘనంగా వీడ్కోలు పలికారు. శనివారం గణేశ్ నిమజ్జనం ప్రశాంతంగా జరిగింది.మొదటి లడ్డు కొన్ రెడ్డి శ్రీను 70,000 వేలకు దక్కించుకోగా,రెండవ లడ్డును గంజి యాదయ్య 28,000 వేలకు దక్కించుకున్నారు.వినాయకుడి ప్రసాదంగా ఉంచిన లడ్డూలకు జరిగే వేలం పాటలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది,వేలంలో లడ్డును లెక్కించుకున్న వారికి ప్రగజీవన సంఘం సభ్యులు సన్మానించారు.

# రక్తదానం నిర్వహించడం అభినందనీయం - ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి

పటాన్చెరు నియోజకవర్గ సెప్టెంబర్ 7 తెలంగాణ పత్రిక
మిలాద్ ఉన్ నబీ పర్వదినం సందర్భంగా గుమ్మడిదలలో వాయిస్ ఆఫ్ ముస్లిం యూత్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మిలాద్ మెగా బ్లడ్ డొనేషన్ క్యాంప్ను పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ –"అన్ని దానాలలో కన్నా రక్తదానం అత్యంత గొప్పది" అని పేర్కొన్నారు. ఐదు సంవత్సరాలుగా నిరంతరాయంగా రక్తదాన శిబిరాలు నిర్వహిస్తూ, రక్తదాన ప్రాధాన్యతను ప్రచారం చేస్తున్న నిర్వాహకులను




అభినందించారు. రక్తదానంతో పాటు వివిధ సమాజ సేవా కార్యక్రమాలు చేయాలని సూచించారు. రక్తదానం ఆరోగ్యానికి మేలు చేస్తుందని, యువత ఈ దిశగా మరింత ముందుకు రావాలని కోరారు.




కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసి కుమార్ గౌడ్, సీనియర్ నాయకులు విజయభాస్కర్ రెడ్డి, షేక్ హుస్సేన్, సిఐ నయీముద్దీన్, స్వచ్ఛంద సంస్థ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# పేదలకు వరం ముఖ్యమంత్రి సహాయనిధి ఎమ్మెల్యే కృష్ణారావు



కూకట్పల్లి సెప్టెంబర్ 7 (తెలంగాణ పత్రిక)
తెలంగాణలో ముఖ్యమంత్రి సహాయ నిధి పేద ప్రజలకు వరంలా మారిందని కూకట్పల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. అల్లాపూర్ డివిజన్ కు చెందిన మద్దూరి మురళీకృష్ణకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన రెండు లక్షల రూపాయల చెక్కును కూకట్ పల్లిలోని క్యాంపు కార్యాలయంలో ఆదివారం ఎమ్మెల్యే కృష్ణారావు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాష్ట్ర ప్రజల పాలిట సీఎం రిలీఫ్ ఫండ్ సంజీవనిలా మారి ఆపదలో ప్రజలను ఆదుకుంటున్నదని చెప్పారు. అనారోగ్యంతో బాధపడుతున్న ప్రజలకు మెరుగైన వైద్య చికిత్సలు అందించేందుకు సీఎం రిలీఫ్ ఫండ్ ఆర్థికంగా భరోసా ఇస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు బీఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# కమ్యూనిటీ సీసీ కెమెరాలతో భద్రత బలోపేతం

**-ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి**

పటాన్చెరు నియోజకవర్గం సెప్టెంబర్ 7 తెలంగాణ పత్రిక
అమీన్పూర్ : పెరుగుతున్న జనాభా, అభివృద్ధి చెందుతున్న కొత్త కాలనీలలో భద్రతను మెరుగుపర్చడంలో కమ్యూనిటీ సీసీ కెమెరాలు కీలక పాత్ర పోషిస్తున్నాయని పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. అమీన్పూర్ మున్సిపల్ పరిధిలోని న్యూ సాయి భగవాన్ కాలనీలో రెండు లక్షల రూపాయల సొంత నిధులతో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను ఆయన ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడిన ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ నేరాల నియంత్రణ, నేరస్థుల గుర్తింపులో సీసీ కెమెరాలు ముఖ్యమైన సాధనమని, రాష్ట్ర ప్రభుత్వం కమాండ్ కంట్రోల్



సెంటర్ ద్వారా ప్రతి కెమెరాను అనుసంధానం చేసి తక్షణ స్పందనకు చర్యలు చేపడుతోందని, పటాన్చెరు నియోజకవర్గంలోని ప్రతి గ్రామం, పట్టణం, డివిజన్లో కమ్యూనిటీ కెమెరాలు ఏర్పాటు చేయడానికి కృషి చేస్తున్నామని తెలిపారు. కాలనీవాసుల సౌకర్యార్థం త్వరలో మినీ ఫంక్షన్



హాల్, పార్క్ అందుబాటులోకి తీసుకురానున్నామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. కార్యక్రమంలో అమీన్పూర్ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నరసింహ గౌడ్, సిఐ నరేష్, సీనియర్ నాయకులు మల్లేష్, బాలరాజు, ప్రమోద్ రెడ్డి, అనిరుధ్ రెడ్డి, కృష్ణ, జగదీష్, దాసు, కాలనీ ప్రతినిధులు పాల్గొన్నారు.

# నిత్యావసర వస్తువులు పంపిణి చేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

వాంకిడి, సెప్టెంబర్ 7(తెలంగాణ పత్రిక):-



వాంకిడి మండలం లోని సవాతి గ్రామ పంచాయతీ పరిధి గల డొంగర్ గావ్ చెందిన ఆత్రం దేవు బాయి బాలింత ఇటీవల ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మరణించింది. దాంతో విషయం తెలుసుకున్నా ఆసిఫాబాద్ నియోజకవర్గ ఇన్చార్జి అజ్మీర శ్యామ్ నాయక్ కాంగ్రెస్ మండల పార్టీ నాయకులతో కలిసి శనివారం ఆ గ్రామాన్ని సందర్శించి దేవుబాయ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించి, బాలింత కుటుంబానికి ఆయన సొంత పైకం తో నిత్యావసర వస్తువులు అందించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ..దేవు బాయి చనిపోవడం చాలా బాద గా ఉన్నదని, బిడ్డకు తల్లి లేని లోటు తీర్చ లేని దంటు 20 రోజుల పసి పాపను చూసి కంట నీరు పెట్టిస్తుందని,కుటుంబాన్ని, ప్రభుత్వం నుంచి కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకుంటుందని ప్రభుత్వం నుంచి ఆర్థిక సాయం వచ్చేటట్లు కృషి చేస్తానని, డొంగర్ గావ్ గ్రామానికి అతి త్వరలో రోడ్డు సౌకర్యాన్ని కల్పించే టట్లు చర్యలు తీసుకుంటామని ఆయన గ్రామస్తులకు హామీ ఇచ్చారు.ఆయన తో పాటు మండల కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు ముండే దీపక్,తాజా మాజీ ఎంపీటీసీ కొడప మారుతి , ఖొబ్రగడె విలస్,వెంకట రెడ్డి మండల కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ఉన్నారు.

## బీరంగూడ గణనాథుడు శోభాయాత్ర: లడ్డూ వేలంలో 4లక్షల 56వేలకు దక్కించుకున్న కాటా సుధా శ్రీనివాస్ గౌడ్



పటాన్చెరు నియోజకవర్గం సెప్టెంబర్ 7 తెలంగాణ పత్రిక
అమీన్పూర్ మున్సిపాలిటీ బీరంగూడ ఎక్స్ రోడ్ వద్ద ఈ ఏడాది ఘనంగా నిర్వహించబడిన గణనాథుడి శోభాయాత్ర అంగరంగ వైభవంగా, కన్నుల పండుగగా జరిగింది. వివిధ కళాబృందాల సాంస్కృతిక కార్యక్రమాలు, సంగీత ప్రదర్శనలు, నాటకాలు ఘనంగా నిర్వహించబడ్డాయి. శోభాయాత్రలో నిర్వహించిన లడ్డూ వేలంపాటలో మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కాటా సుధా శ్రీనివాస్ గౌడ్ రూ.4,56,000కు లడ్డును దక్కించుకుని విజేతగా నిలిచారు. అంతేకాదు, స్వామివారి



పాదాల వద్ద ఉంచిన ఐదు వెండి నాణాల వేలంపాటలో పల్లపు కొండల్ రూ.51,000కు, పెద్ద లక్ష్మణ్ రూ.51,000కు, సుజై రూ.60,000కు, సాయి రూ.80,000కు, ప్రవీణ్ రూ.1,07,000కు విజేతగా నిలిచారు. ఈ సందర్భంగా కాటా సుధా మాట్లాడుతూ, ఈ సంవత్సరం లడ్డును దక్కించుకోవడం సంతోషంగా ఉందని, భగవంతుని ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని ఆకాంక్షించారు. బీరంగూడ ఆలయ చైర్మన్, ఉత్సవ కమిటీ అధ్యక్షులు సుధాకర్ యాదవ్



వివరించినట్లుగా, గణనాథుడి శోభాయాత్ర అంగరంగ వైభవంగా, కన్నుల పండుగగా సాగి, లడ్డూ మరియు వెండి నాణాల వేలంపాట విజయవంతంగా పూర్తయ్యాయని తెలిపారు. అనంతరం గణనాథుడి విగ్రహాన్ని బీరంగూడ చెరువులో నిమజ్జనం చేశారు. ఈ కార్యక్రమంలో బీరంగూడ ఆలయ చైర్మన్ బైంసా సుధాకర్ యాదవ్, మున్సిపల్ కాంగ్రెస్ నాయకులు శశిధర్ రెడ్డి, రామ్ రెడ్డి, శ్రీనివాస్ యాదవ్, దండు రమేష్ యాదవ్, కృష్ణారెడ్డి, మల్లేష్, కుమారి శ్రీనివాస్, ఉత్సవ కమిటీ సభ్యులు మరియు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

PDF created with pdfFactory Pro trial version pdffactory.com

## గణేశుడి కృపతో పాడిపంటలతో తెలంగాణ సుభిక్షంగా వర్ధిల్లాలి అరుణ్ కుమార్

**కూకట్‌పల్లి సెప్టెంబర్ 7 (తెలంగాణ పత్రిక)**



ప్రజల్లో స్నేహభావాన్ని ఐక్యతను మరింత పెంపొందించేందుకు గణేష్ నవరాత్రి ఉత్సవాలు ఎంతగానో దోహపడుతున్నాయని హైదర్ నగర్ 123 డివిజన్ భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు జి.అరుణ్ కుమార్ అన్నారు. డివిజన్ లోని వివిధ ప్రాంతాల్లో కొలువుదీరిన గణేష్ మండపాలలోని వినాయకులకు ఆదివారం ఆయన స్థానికులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రజలందరూ కలిసిమెలిసి ఐకమత్యంగా గణేష్ నవరాత్రి ఉత్సవాలను ఆనందోత్సాహాల మధ్య వైభవంగా జరుపుకోవడం శు భ పరిణామమన్నారు. గణేశుడి కృపాకటాక్షంతో రాష్ట్రంలో సకాలంలో వర్షాలు కురిసి పాడిపంటలతో తెలంగాణ సుభిక్షంగా వర్ధిల్లాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ కు చెందిన పలువురు పార్టీ నాయకులు, స్థానికులు పాల్గొన్నారు.

## పాము కాటుకు రైతు మృతి

**వెల్దుర్తిమండలప్రతిని సెప్టెంబర్, 07(తెలంగాణ పత్రిక):**



మెదక్ జిల్లా వెల్దుర్తి మండలంలోని చేరిలా గ్రామంలో శనివారం ఓ రైతు పాము కాటు వేయడంతో మృతి చెందారు. చేరిలా గ్రామానికి చెందిన పులి ఆగమయ్య పాడి రైతు కొన్ని ఏళు గా తనకున్న వ్యవసాయ భూమి సాగు చేసుకుంటూ పాడి పశువులు మేపుతూ పాల వ్యాపారం చేస్తున్నారు. ఈ క్రమంలో శనివారం రోజు మాదిరిగానే తన పొలం వద్దకు మేత కోసం పాడి పశువులను తీసుకెళ్లారు. పశువులను మేపుతుండగా పాము కాటు వేయడంతో గమనించిన రైతులు గ్రామస్తులు చికిత్స నిమిత్తం వెల్దుర్తి లోని ప్రైవేటు ఆసుపత్రికి తరలించగా అప్పటికే పరిస్థితి విషమించడంతో ఆగమయ్య మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు మృతుడికి భార్య పిల్లలు ఉన్నారు.

## నాణ్యమైన విద్యుత్ అందించడమే లక్ష్యం

**-బోధన్ డిఈ ఎండి ముక్తార్**



**కోటగిరి తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 7.**

కోటగిరి మండలంలోని కొత్తపల్లి సబ్ స్టేషన్ నందు విద్యుత్ సంస్థ అభివృద్ధిలో భాగంగా కోటగిరి సెక్షన్, రుద్రూర్ సబ్ డివిజన్ లో నూతన విసిబి ఎండి ముక్తార్ డిఈ ఆపరేషన్ బోధన్ చేతుల మీదుగా ప్రారంభించబడింది ప్రజలకు గృహ వినియోగదారులకు, రైతులకు నాణ్యమైన విద్యుత్ అందించే భాగంలో నూతన విసిపి ప్రారంభించబడింది. 3 లక్షల వ్యయంతో కొత్తపల్లి గ్రామ వినియోగదారులకు విద్యుత్ సరఫరాలో అంతరాయం రాయడం లేకుండా కొత్తపల్లి అగ్రికల్చర్ ఫీడర్ కి అంతరాయం లేకుండా విద్యుత్ సరఫరాను అందజేయడం జరుగుతుందన్నారు. ముందస్తు తరం అభివృద్ధి ఫలాల అందచేయడానికి ఎన్పీడీసీఎల్ చైర్మన్ వరుణ్ రెడ్డి ఐఏఎస్ ఆదేశాల మేరకు అభివృద్ధి పనులు జరుగుతున్నాయన్నారు. మనం ప్రతి ఒక్కరం కూడా విద్యుత్ ఉద్యోగులు భద్రతతో పాటు పని చేయాలని సూచించారు. రైతుల ఎవరు సొంతగా పనులు చేసుకోవద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏ డి ఈ రుద్రూర్ తోట రాజశేఖర్ కోటగిరి ఏఈ కోటగిరి బుజ్జిబాబు విద్యుత్ సిబ్బంది ప్రేమ్ దాస్ వెంకటేశం రాజు గౌడ్ రవి వైద్యనాథ్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాస్థాయి ఇంగ్లీష్ హ్యాండ్ రైటింగ్ పోటీల్లో పాల్గొన్న వీణవంక జిజేసి విద్యార్థులు



**వీణవంక ప్రతినిధి, సెప్టెంబర్ 7 ( తెలంగాణ పత్రిక):**

కరీంనగర్ జిల్లా కేంద్రంలోని పద్మా నగర్ పారామిత పాఠశాల యందు ఆదివారం నిర్వహించిన జిల్లాస్థాయి ఇంగ్లీష్ హ్యాండ్ రైటింగ్ కాంపిటీషన్లో వీణవంక మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు ఎన్. వివేక్, డి.రజిని,జె. శ్రీ నిత్య,కే. సింధుజ,డి. వైశాలి పాల్గొన్నారు.పోటీలో పాల్గొన్న విద్యార్థినీ, విద్యార్థులను కళాశాల ప్రిన్సిపాల్ కొల్ల రాజిరెడ్డి,లైబ్రేరియన్, అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది అభినందించారు.

# చిన్నారులు ప్లకార్డులతో రోడ్లు వేయాలని ధర్నా







**` MPR అర్బన్ సిటీ, మిర్చి విలాస్ కాలనీవాసుల ఆందోళన**

**– పాటి గ్రామ శివారు రోడ్ల దారుణ పరిస్థితులపై ఆగ్రహం**

**పటాన్చెరు నియోజకవర్గం సెప్టెంబర్ 7 తెలంగాణ పత్రిక**

తెల్లాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని పాటి గ్రామ శివారులో రోడ్ల పరిస్థితిపై స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేశారు. రోడ్లు గుంతల మయమై ప్రయాణం నరకయాతనగా మారిందని ఆరోపిస్తూ MPR అర్బన్ సిటీ, మిర్చి విలాస్ గేటెడ్ కమ్యూనిటీ కాలనీవాసులు చిన్నారులతో కలిసి ప్లకార్డులు పట్టుకుని ధర్నా చేపట్టారు. కాలనీవాసులు మాట్లాడుతూ – "మేము రెండుమూడు సంవత్సరాలుగా ఇక్కడ నివసిస్తున్నాం. హౌస్ టాక్స్, రోడ్ టాక్స్ అన్నీ సమయానికి చెల్లిస్తున్నాం. కానీ రోడ్డు సమస్య మాత్రం పరిష్కారం కావడం లేదు. అధికారులు వెంటనే స్పందించి పనులు ప్రారంభించాలి" అని ఆవేదన వ్యక్తం చేశారు. ఇటీవల ఇదే రోడ్డులో స్కూల్ బస్సు గుంతల్లో పడిపోవడంతో ఒక చిన్నారి తీవ్రంగా గాయపడిన ఘటనను గుర్తు చేస్తూ, ఇలాంటి ప్రమాదాలు ఎప్పుడైనా పునరావృతం కావచ్చని హెచ్చరించారు. భారీ వాహనాల రాకపోకలతో రోడ్లు పూర్తిగా దెబ్బతిన్నాయని, వర్షాకాలం వస్తే పరిస్థితి మరింత దారుణంగా మారుతోందని అన్నారు. ముసలి వారు, గర్భిణీ స్త్రీలు, చిన్నారులు ఈ రోడ్డుపై ప్రయాణించడం నరకయాతనగా మారిందని వాపోయారు. ఈ ధర్నాలో బాబు శెట్టి, అభిషేక్, శ్రీనివాస్, రమేష్, అమూల్, సోనియా, కుసుమ కిరణ్, శ్రవణ్ కుమార్, యశ్వంత్, శ్రీకాంత్, హరీష్, శంభులింగం, MPR అర్బన్ సిటీ, మిర్చి విలాస్ కాలనీవాసులు, చిన్నారులు పాల్గొన్నారు.

# బీటీ రోడ్డుకు 5.30 కోట్ల నిధి మంజూరు పై హర్షం

**కథలాపూర్ తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 7**



కథలాపూర్ మండలంలోని పోతారం గ్రామా బీటీ రోడ్డు కు 5.30 కోట్ల నిధి కేటాయించడం పట్ల గ్రామస్థులు ఆదివారం హర్షం వ్యక్తం చేస్తూ వేములవాడ క్యాంపు కార్యాలయంలో ప్రభుత్వ విప్ నియోజకవర్గ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ కు కృతజ్ఞతలు తెలిపి సాల్వతో సత్కరించారు. ఈ సందర్భంగా టిపిసిసి కార్యవర్గ సభ్యులు తోట్ల అంజయ్య మాట్లాడుతూ కలికోట రోడ్డు నుండి పోతారం గ్రామమైన మారుమూల లోంకరమన్న తండా కు నిధి కేటాయించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తున్నట్లు తెలిపారు.ఎన్నో ఏళ్లుగా దారి దుస్థితి బాగా లేకపోవడంతో వర్షాకాలంలో ఎదురయ్యే రాకపోకల ఇబ్బందులు తొలగిపోనున్నట్లు ప్రజలు ఆలయానికి,తండా కు వెళ్లడానికి నానా ఇబ్బందులు ఎదుర్కొన్నారని, ఎమ్మెల్యే ఎన్నికల సమయంలో ఇచ్చిన మాట నిలబెట్టుకున్నారని అన్నారు. ప్రతి సోమవారం ఆలయానికి వివిధ జిల్లాల నుండి గ్రామాల నుండి మొక్కులు చెల్లించుకోవడానికి వెళు తుంటారని వారి కష్టాలు తీరని ఉన్నాయని తెలిపారు. బీటు రోడ్డు నిర్మాణా నికి నిధులు మంజూరు చేయడంపై రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంత్రి అల్లూరి లక్ష్మణ్, ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామస్థులు మట్టగజపు నర్సయ్య, జక్కుల లక్ష్మీ నారాయణ, కల్లూరి రమేష్ యాదవ్,కుప్ప రాజారెడ్డి,చిలివేరి రవి,కుప్ప రాజలింగం, మస్కట్ మల్లయ్య,గడ్డం దామోదర్,బండ దేవయ్య,శంకర్ నాయక్,నాగుల భూమగంగారం,గుగిళ్ళ నడిపి రాజం, సిరికొండ చిన్న రాములు, మామిడి పెల్లి ప్రకాష్, మస్కట్ రాజం, గూగులోత్ తుక్కరం, ఇంద్రాల రాము, తదితరులు పాల్గొన్నారు.

## గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం చేసిన తప్పిదాలలే, ఈసారి కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తుంది

**-కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే యూరియాను సకాలంలో రైతులకు అందించాలి**

**తెలంగాణ పత్రిక, తుడుం జీతేందర్, మంచిర్యాల జిల్లా అర్నీ, సెప్టెంబర్ 7:**



రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న రైతులు పంటలు వేసుకొని వారి రోజువారి పనులు వీడి ఎరువుల కోసం ప్రతిరోజు గంటల తరబడి ఎరువుల కోసం వ్యవసాయ కేంద్రాల చుట్టూ తిరుగుతున్నారు. ఒక్కో రైతుకు సరిపడ యూరియా ఇవ్వకుండా ఒక్క బస్తా మాత్రమే ఇవ్వడం జరుగుతుంది. ఒక్క బస్తా గురించి కూడా రైతులు రాత్రనకా పగలనకా వానలో తడుస్తూ తిండి తిప్పలు మానేసి ఖాళీ కడుపుతో లైన్లో నిలబడి రోజుల తరబడి ఎదురుచూడాల్సి వస్తుంది. రైతులను ఇబ్బంది పెట్టిన ఏ ప్రభుత్వం కూడా ఇంతవరకు తెలంగాణ రాష్ట్రంలో మనుగడ సాధించలేదని గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం చేసిన తప్పిదాలు మళ్లీ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చేస్తున్నారు దీనికి మూల్యం ఇప్పుడు వచ్చే లోకల్ ఎలక్షన్ లో చెల్లించుకోక తప్పదు.... వెంటనే రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న రైతన్నలకు సరిపడా ఎరువులు అందించాలి....

# ఇబ్రహీంపేట్ అంబేద్కర్ సంఘం అధ్యక్షుడు గుండెపోటుతో మృతి

**కోటగిరి తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 7.**





కామారెడ్డి జిల్లా బాన్సువాడ నియోజకవర్గంలోని ఇబ్రహీంపేట్ గ్రామానికి చెందిన అంబేద్కర్ సంఘం అధ్యక్షుడు మాదరి శివయ్య గుండెపోటుతో మృతి చెందాడని కుటుంబ సభ్యులు తెలిపారు. ఆయన అంబేద్కర్ సంఘం డివిజన్ కార్యవర్గంలో చురుకైన పాత్ర పోషిస్తూ కుల సంఘాలను ఏకతాటిపై తీసుకొస్తూ అంబేద్కర్ ఆశయాలను గ్రామాలలో తెలియజేస్తూ గ్రామ స్థాయిలో డివిజనల్ స్థాయిలో జయంతిలను, వర్ధంతిలను ఘనంగా నిర్వహించే వారని ఆల్ ఇండియా అంబేద్కర్ సంఘ అధ్యక్షులు మైసయ్య పేర్కొన్నారు. ఆయన మరణం బాన్సువాడ నియోజకవర్గంలోని దళిత సంఘ నాయకులకు తీరనిలోటు అని అన్నారు. ఆత్మకు శాంతి చేకూరాలని అల్ ఇండియా అంబేద్కర్ సంఘ కమిటీ నాయకుల తరఫున ప్రగాఢ సంతాపం తెలియజేశారు. ఈ అంతిమ యాత్రలో ఆల్ ఇండియా అంబేద్కర్ సంఘ రాష్ట్ర అధ్యక్షులు బంగారు మైశయ్య ఏయంసి మాజీ చైర్మన్ నర్సింలు దేశాయ్ పేట్ ప్రశాంత్ గైని రవి మన్నే చిన్న సాయిలు మాజీ సర్పంచ్ సాయిలు ఆల్ ఇండియా అంబేద్కర్ సంఘ నాయకులు గంగాధర్ పెద్ద సాయిలు బేగరి సాయిలు పాశం భూమయ్య పెద్ద సాయిలు చిన్న సాయిలు జలయ్య మొగులయ్య శ్రీకాంత్ కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# కోటేశ్వరస్వామి ఆలయ అభివృద్ధి నిధుల కోసం మంత్రి అడ్లూరి ని కలిసి వినతి పత్రం ఇచ్చిన ఆలయ కమిటీ

**-చైర్మన్ పూదారి రమేష్**

**వెల్గటూర్ సెప్టెంబర్ 07( తెలంగాణ పత్రిక)**





2027 సంవత్సరం లో జరుగబోయే గోదావరి పుష్కరాలను దృష్టిలో ఉంచుకొని శ్రీ కోటిలింగాల కోటేశ్వర స్వామి ఆలయ అభివృద్ధి కోసం నిధులు మంజూరు చేయవలసిందిగా ఎస్సీ,ఎస్టీ,మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు లక్ష్మణ్ కుమార్ ని మర్యాదపూర్వకంగా కలిసి వినతి పత్రం ఇవ్వడం జరిగినది.ఆలయం చుట్టూ పరిసరాలు, రోడ్లు, స్నాన గట్టలు, బాత్రూంలు,పార్కింగ్ అదేవిదంగా ఆలయ అభివృద్ధి పనుల దృష్ట్యా నిధులు మంజూరు చేయవలసిందిగా కోరారు.మంత్రి లక్ష్మణ్ కుమార్ సానుకూలంగా స్పందించారు.అనంతరం స్వామివారి శేష వత్రం తో సన్మానించి స్వామివారి తీర్ధ ప్రసాదాలను అందించడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ పూదరి రమేష్,ఈవో కాంతారెడ్డి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శైలేందర్ రెడ్డి, మాజీ సింగల్ విండో చైర్మన్ గోపాల్ రెడ్డి,డైరెక్టర్ గుమ్ముల వెంకటేష్ ,అర్చకులు నాగరాజు,సంజీవ్ శర్మ ,క్లర్క్ రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

PDF created with pdfFactory Pro trial version pdffactory.com

# జల్సాలకు అలవాటు పడి, చైన్ స్నాకర్ గా మారిన వ్యక్తి అరెస్ట్

-హుజురాబాద్ ఏసిపి మాధవి..

వీణవంక ప్రతినిధి, సెప్టెంబర్ 7 ( తెలంగాణ పత్రిక).





జల్సాలకు అలవాటు పడి, చైన్ స్నాకర్ గా మారిన వ్యక్తిని శనివారం పట్టుకున్న వీణవంక పోలీసులు. మీడియా సమావేశంలో హుజురాబాద్ ఏసీపీ మాధవి మాట్లాడుతూ.. వీణవంక మండలం చల్లూరు శివారులో జమ్మికుంట రూరల్ సిఐ, వీణవంక ఎస్సై అవుల తిరుపతి, సిబ్బంది వాహన తనిఖీ చేస్తుండగా, కొలిపాక రవి అనుమానస్పదంగా కనిపించగా,అతన్ని తనిఖి చేయగా అతను వివిధ దొంగ తనం నేరాలు ఒప్పుకున్నట్లు తెలిపారు. దొంగతనం చేసినట్లు ఒప్పుకున్నాడు. కోర్కెల్ గ్రామంలో నివసిస్తున్నటువంటి కొలిపాక రవి అనే వ్యక్తి జల్సాలకు, పేకాటకు బానిసై తన వద్ద ఉన్న డబ్బులన్నీ అయిపోవడంతో రోడ్డు పక్కనే నివసిస్తున్నటువంటి ఒంటరిగా జీవిస్తున్న ముసలివారిని గమనించివద్దనున్న బంగారు గొలుసులను రాత్రి వేళలో వచ్చి దొంగతనం చేసి వాటిని ముత్తూట్ ఫైనాన్స్ పెట్టి మహారాష్ట్ర లోని గడ్చందుర్ లో పేకాట ఆడుతూ వచ్చిన డబ్బును మరల పేకాట కోసం వెచ్చించి ఇలా జల్సాలు చేస్తూ తన జీవనాన్ని కొనసాగిస్తున్నాడు అతని వద్దనుండి దాదాపు 9 లక్షల విలువ గల బంగారం స్వాధీన పరుచుకోవడం జరిగింది.ఇట్టి కేసును చేదించడంలో చాకచక్యంగా వ్యవహరించిన జమ్మికుంట రూరల్ సిఐ లక్ష్మి నారాయణ, వీణవంక ఎస్సై అవుల తిరుపతి, పోలీస్ సిబ్బంది మోహన్, కోమల్, ప్రశాంత్, రమేష్, మహేష్ లను ఏసిపి అభినందించారు.

# కాలనీ పార్క్ కు ప్రహరీగోడ నిర్మాణం చేపట్టండి

-ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ కి వినతి...

తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 7:



జీడిమెట్ల డివిజన్ శ్రీనివాస్ నగర్ ఫేజ్ – 3 సంక్షేమ సంఘం సభ్యులు కుత్బుల్లాపూర్ లోని ఎమ్మెల్యే నివాస కార్యాలయం వద్ద బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ని మర్యాదపూర్వకంగా కలిసి కాలనీలోని పార్కుకు ప్రహరీ గోడ చేపట్టాలని కోరుతూ వినతి పత్రం అందజేశారు. అనంతరం బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ అభివృద్ధి నిరంతర ప్రక్రియ అని జిహెచ్ఎంసి పరిధిలోని అనేక కాలనీలలో పార్కులను అభివృద్ధి పరిచామని, రానున్న రోజుల్లో మరిన్ని పార్కులను అభివృద్ధి పరిచి ప్రజలకు అందుబాటులోకి తీసుకొస్తామన్నారు. ప్రజల సంక్షేమం, నియోజకవర్గ అభివృద్దే లక్ష్యంగా పనిచేస్తున్నామని అన్నారు.ఈ కార్యక్రమంలో శ్రీనివాస్ నగర్ ఫేజ్ – 3 వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు రవీందర్, కోశాధికారి సురేందర్, ఆర్గనైజింగ్ సెక్రెటరీలు సుధాకర్, మాలాద్రీ తదితరులు పాల్గొన్నారు.

# లక్ష్మీదేవి పల్లి మండల సిపిఐ కార్యవర్గ సమావేశంలో పాల్గొన్న



-సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్కే సాబీర్ పాషా

కొత్తగూడెం ఆర్ సి సెప్టెంబర్ 7 (తెలంగాణ పత్రిక )



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా. కొత్తగూడెం నియోజకవర్గ పరిధిలోని,శేషగిరి భవన్ లో ఆదివారం నాడు లక్ష్మీదేవి పల్లి మండల సీపీఐ కార్యవర్గం నిర్వహించడం జరిగింది ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా కార్యదర్శి ఎస్కే సాబీర్ పాషా ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండల లో పార్టీ నీ మరింత బలపితం చేయాలి అని మన,తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి,కొత్తగూడెం శాసనసభ్యులు,కునంనేని సాంబశివరావు,చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలు ప్రజల్లో కి తీసుకొనివెళ్ళాలి అని కోరారు రానున్న స్థానిక ఎన్నికల్లో కార్యకర్తలు సిద్ధంగా ఉండాలి అని మండలంలోని అన్ని స్థానాల్లో పోటీ చేసి సాధ్యమేనాన్ని ఎక్కువ స్థానాలు గెలుచుకోవాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి డిటి లక్ష్మీపతి మండల సహాయ కార్యదర్శి నువ్వు నావత్ గోవింద్ సిపిఐ నాయకులుకంతం శ్రీనివాసరావు, కరిసే రత్నకుమారి, ఉపేందర్,జలీల్ పాషా,రాము, సత్యనారాయణ,పారిపర్తి రాజు, బైక్ కృష్ణ,వెంకట్,నరసయ్య, తదితరులు పాల్గొన్నారు.

# రాయిగూడెంలో బీఆర్ఎస్ గల్లంతు

– పదిరోజుల్లో మూడోసారి కాంగ్రెస్ గూటికి చేరికలు

– తుంబూరు దయాకర్ రెడ్డి సమక్షంలో 50 కుటుంబాలకు కండువా

(తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 7 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో)





ఖమ్మం : నేలకొండపల్లి మండలంలోని రాయిగూడెం గ్రామంలో బీఆర్ఎస్ పార్టీకి గట్టి దెబ్బ తగిలింది. పదిరోజుల వ్యవధిలో మూడోసారి వరుసగా పెద్ద ఎత్తున చేరికలు జరగడంతో గ్రామంలో బీఆర్ఎస్ ప్రభావం గల్లంతైపోయింది. ఆదివారం మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి క్యాంపు కార్యాలయ ఇన్‌చార్జి తుంబూరు దయాకర్ రెడ్డి సమక్షంలో మాజీ ఎంపీపీ కొర్లకుంట నాగేశ్వరరావు ఆధ్వర్యంలో సుమారు 50 కుటుంబాలు బీఆర్ఎస్‌కు రాజీనామా చేసి కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు. ఈ సందర్భంగా దయాకర్ రెడ్డి చేరుతున్న వారికి కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. మహిళలు కూడా పెద్ద సంఖ్యలో పార్టీలో చేరటం విశేషం. దీంతో ఆ గ్రామంలో బీఆర్ఎస్‌కి జాడ మిగల్లేదని నేతలు వ్యాఖ్యానించారు. అభివృద్ధి, సంక్షేమమే ప్రజలు కాంగ్రెస్ వైపు ఆకర్షితులవ్వడానికి ప్రధాన కారణమని, పార్టీలో చేరిన ప్రతి ఒక్కరికీ తగిన గౌరవం, ప్రాధాన్యత కల్పిస్తామని దయాకర్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నుపూసల సీతారాములు, నాయకులు కొడాలి గోవిందరావు, కోసూరి పానకాలు, కుక్కల హనుమంతరావు, ఎనికే జానకిరామయ్య, కోసూరి రాజాబాబు, లక్క రాముడు, వెన్నబోయిన కమలాకర్, ఇరగదిండ్ల నాగరాజు, కోసూరి రమేష్, యడవల్లి సైదులు, వెన్నబోయిన ప్రసాద్, కోసూరి రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# “అధికారుల మౌనం – అక్రమ షెడ్లకు పర్మిషన్”

–“కాగితాలపై కఠిన చర్యలు, పెరుగుతున్న కొత్త షెడ్లు!”

–“సాధారణ ప్రజలకి నోటీసులు అక్రమ షెడ్లకి గారంటీలు”

–“అక్రమం నిర్మాణమా? లేక నిర్మాణమే అక్రమమా?”

తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 7:



అక్రమ నిర్మాణాలు కొందరికి కాసులు కురిపిస్తుంటే, ప్రభుత్వ ఆదాయానికి మాత్రం భారీగా గండి పడుతుంది. చర్యలు చేపట్టాల్సిన అధికారులు, అడ్డుకోవాల్సిన ప్రజా ప్రతినిధులు పట్టించుకోవడం లేదు. భారీ వ్యాపార సముదాయాలకు కావాల్సిన షెడ్ల నిర్మాణాలు వెలుస్తున్నాయి. దుండిగల్ మున్సిపల్ పరిధిలోని సింహపురి కాలనీ, గండిమైసమ్మ చౌరస్తాలో నిబంధనలకు తూట్లు పొడిచి ఇష్టానుసారంగా షెటర్లు, అక్రమ షెడ్ల నిర్మాణాలు కొనసాగిస్తున్నారు. ఫిర్యాదులు వస్తే మాత్రం మా దృష్టికి రాలేదు పరిశీలిస్తాం అంటూ బుకాయిస్తారు. భవిష్యత్తులో తమకు ఎలాంటి ఇబ్బంది రావద్దు అనే దూరదృష్టితో అక్రమ నిర్మాణాలకు నోటీసులు జారీ చేసి మమా అనిపిస్తారు. అక్రమ షెడ్ల పై చర్యలు ఏవి..? అని ప్రశ్నిస్తే మాత్రం నోటీసులు ఇచ్చాం, టాస్క్ ఫోర్స్ కు తెలియజేశాం, ఇక మా చేతులో ఏమీ లేదు అంటూ తప్పించుకుంటారు. ఇక్కడ చట్టాలు, వాటి అమలు కేవలం పేద, మధ్య తరగతి వారికే ధనికులకు రాజకీయ పలుకుబడి ఉన్న వారికి వర్తించవు. అనే అనుమానాలు సామాన్యులకు వ్యక్త మవుతున్నాయి. ధనబలం, ప్రజా ప్రతినిధుల అండదండలతో దర్జాగా చట్టాలను కూని చేస్తూ ఉంటే అధికార యంత్రాంగం మాత్రం వీరికి దాసోహం అంటున్నారు. అక్రమాలపై చర్యలు తీసుకునే సాహసం కూడా చేయలేకపోతున్నారు. అనుమతి లేకుండా నిర్మిస్తే మున్సిపల్ చట్టం ప్రకారం పెనాల్టీ విధిస్తారు. అవసరమైతే డెమోలిషన్ నోటీసులు జారీ చేసి కఠిన చర్యలు తీసుకుంటారు. కానీ ఇక్కడ పరిస్థితి ఇంకోలా ఉంది. అధికారుల నిర్లక్ష్యం: చట్టం స్పష్టంగా ఉన్నా, మున్సిపల్ పరిధిలోని పరిస్థితి వేరేలా కనిపిస్తోంది. మున్సిపల్ అధికారుల మౌనానికి తోడు, లంచాల బారిన పడి అనేక అక్రమ షెడ్లు పెరిగిపోతున్నాయి. దీనిపై కఠిన చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

## గణేశుడి లడ్డూలకు వేలం పాటలో విశేష ఆదరణ



కూకట్‌పల్లి సెప్టెంబర్ 7 (తెలంగాణ పత్రిక)

శ్రీ వివేకానందనగర్ సేవా సమితి ఆధ్వర్యంలో కమ్యూనిటీ హాల్ లో పూజలందుకున్న శ్రీ వరసిద్ధి వినాయకస్వామి వారి లడ్డు వేలం పాటలో మొదటి లడ్డును అన్నెం మాల్యాద్రిరెడ్డి దంపతులు, అన్నెం కొండరెడ్డి దంపతులు, సురేష్ 3,52, 116 రూపాయలకు సొంతం చేసుకున్నారు. అలాగే రెండవ లడ్డు వెంకటేశ్వరస్వామి వారి లడ్డును రేణుక దంపతులు 1,61, 116 రూపాయలకు దక్కించుకున్నారు. వేలం పాటలో లడ్డూలు సొంతం చేసుకున్న వారిని కాలనీవాసులు, గణేష్ ఉత్సవ నిర్వాహకులు అభినందించారు. ఈ కార్యక్రమంలో సేవ సమితి చైర్మన్ పులిగొల్ల శ్రీనివాస్ యాదవ్, అధ్యక్షుడు గంగుమల్ల వరప్రసాద్, కాయితీ యాదవరెడ్డి, కలవల ఏడుకొండలు, బొంత హరికృష్ణ, కొండూరు మురళి, పిల్లి తిరుపతి, శశి భూషణ్రావు, గణేషుల నాగేశ్వరరావు, సిరికి శ్రీనివాస్, ముచ్చర్ల శ్రీనివాస్, పోలిశెట్టి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## భిక్యా తండా మాజీ సర్పంచ్ తల్లి దశదిన కర్మలో చిత్రపటానికి పూలమాలవేసి శ్రద్ధాంజలి

-కోదాడ మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు ఇర్ల సీతారామిరెడ్డి -



కోదాడ : సెప్టెంబర్ 07 (తెలంగాణ పత్రిక )

కోదాడ మండలం భిక్యా తండా గ్రామ మాజీ సర్పంచ్ అంబేద్కర్ తల్లీ బానోతు మాన్ర దశ దిన కర్మ కార్యక్రమంలో పాల్గొని చిత్రపటానికి పూలమాలవేసి శ్రద్ధాంజలి ఘటించిన కోదాడ మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు ఇర్ల సీతా రామిరెడ్డి, భీక్యతండా గ్రామ శాఖా అధ్యక్షులు బానోత్ నాగరాజు, జాబిశెట్టి నాగప్రసాద్, బండి చిన కోటయ్య, బండి సత్యం, బలూగురి దుర్గయ్య, తదితరులు పెద్దలు పాల్గొన్నారు.

## వెళ్లి రావయ్యా బొజ్జ గణపయ్య

నార్సింగి సెప్టెంబర్ 07 తెలంగాణ పత్రిక



మెదక్ జిల్లా నార్సింగి మండల వ్యాప్తంగా శనివారం గణేష్ నిమజ్జన ఉత్సవాన్ని భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. మంగళ వాయిద్యాలు,మహిళల కోలాటం,యువతీ యువకుల నృత్యాల నడుమ శోభాయాత్రను కన్నుల పండగగా నిర్వహించారు.11 రోజులపాటు వినాయక విగ్రహాలను మండపాల్లో,కుల సంఘాల భవనాల్లో, ఇండ్లలో ప్రతిష్ఠించి ప్రత్యేక పూజలు చేసి,అన్న ప్రసాద వితరణ కార్యక్రమాలు నిర్వహించి నిమజ్జనం చేసేందుకు తరలివెళ్లాయి.మండల కేంద్రంలో చత్రపతి యూత్ అసోసియేషన్ ఏర్పాటుచేసిన గణేశుడి శోభాయాత్ర ను ప్రారంభించిన మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ యెన్నం రాజేందర్ రెడ్డి,బక్కన్న గారి సంపత్ రెడ్డి,అనంతరం యూత్ సభ్యులు వారిని శాలువాలతో సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సకల విఘ్నాలు తొలగించే గణనాథుని ఆశీస్సులు ప్రజలపై ఎల్లప్పుడూ ఉండాలని, ప్రశాంత వాతావరణంలో నిమజ్జనం జరుపుకోవాలని వారు సూచించారు.నిమజ్జోత్సవం జరిపించే చెరువుల్లో ఎలాంటి ప్రమాదాలు సంభవించకుండా గ్రామపంచాయతీ, రెవెన్యూ ,పోలీసు అధికారులు ముందస్తుగా చెరువుల వద్ద కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేశారు. నిమజ్జన కార్యక్రమంలో ఎస్సై సృజన, వివిధ శాఖల అధికారులు,చత్రపతి యూత్ అసోసియేషన్ అధ్యక్షుడు సుదీప్ గౌడ్,వివిధ యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టర్ చేతుల మీదుగా ఉత్తమ ఉపాధ్యాయులు గా అవార్డు అందుకున్న కేరళ స్కూల్ టీచర్స్

-అభినందనలు తెలిసిన స్కూల్ టీచర్స్...



వీణవంక ప్రతినిధి, సెప్టెంబర్ 7 ( తెలంగాణ పత్రిక).

ఉపాధ్యాయుల దినోత్సవము పురస్కరించుకొని కరీంనగర్ జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ఉత్తమ ఉపాధ్యాయులుగా గా అవార్డు ను గట్టు నాగరాజు, మంజు బిన్నీ లు అందుకున్నారు. వీరు వీణవంక మండల కేంద్రంలోనీ ప్రైవేట్ పాఠశాల కేరళ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ లో ఉపాధ్యాయులు గా పనిచేస్తున్నారు.వీరికి అవార్డు రావడం పట్ల పాఠశాల ప్రిన్సిపల్ మనోజ్ కుమార్, పాఠశాల సిబ్బంది, పలువురు అభినందించారు.

PDF created with pdfFactory Pro trial version pdffactory.com

# వరంగల్ జిల్లా సంపూర్ణ చంద్రగ్రహణం



తెలంగాణ పత్రిక హనుమకొండ రిపోర్టర్ సెప్టెంబర్ 7

సంపూర్ణ చంద్రగ్రహణం సందర్భంగా ఓరుగల్లు వాసుల ఇలవేల్పు దైవం శ్రీ భద్రకాళి అమ్మవారి ఆలయంను మూసివేసిన అర్చకులు సంప్రోక్షణ అనంతరం రేపు ఉదయం తిరిగి తెచ్చుకోనున్న భద్రకాళి ఆలయం రేపు ఉదయం 7 గంటల నుండి భక్తులకు దర్శనం ఇవ్వనున్న భద్రకాళి అమ్మవారు

# జననీ రెసిడెన్సీ అపార్ట్మెంట్ గణేశుడి లడ్డూ సొంతం చేసుకున్న నమిత్ రెడ్డి

కూకట్‌పల్లి సెప్టెంబర్ 7 (తెలంగాణ పత్రిక)



ఆల్విన్ కాలనీ 124 డివిజన్ ఫేజ్ 2 పరిధి ఆదిత్యనగర్ లోని జననీ రెసిడెన్సి అపార్ట్మెంట్లో గణేశుడి లడ్డూను వేలం పాటలో నమిత్ రెడ్డి 76 వేల ఒక వంద రూపాయలకు పాడి దక్కించుకున్నారు. వేలం పాటలో లడ్డూను సొంతం చేసుకున్న నమిత్ రెడ్డిని బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు, ఆదిత్యనగర్ వెల్ఫేర్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు సురభి రమేష్ రావు అభినందించి ఆయన తల్లిదండ్రులు సూర్యప్రకాశ్ రెడ్డి, మమతారెడ్డిలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సురభి రమేష్ రావు మాట్లాడుతూ, సాంప్రదాయబద్ధంగా భక్తిశ్రద్ధలతో ఘనంగా వినాయక చవితి నవరాత్రి ఉత్సవాలను కాలనీవాసులు కలిసిమెలిసి జరుపుకోవడం ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో జననీ రెసిడెన్సీ అపార్ట్మెంట్ వాసులు, గణేశుడి భక్తులు పాల్గొన్నారు.

# ప్రశాంతంగా నిమర్జనం జంపన ప్రతాప్



సికింద్రాబాద్/కంటోన్మెంట్ సెప్టెంబర్07 తెలంగాణ పత్రిక :

గణేష్ నవరాత్రుల్లో భాగంగా భక్తులచే పూజాలందుకున్న గణనాదులు నిమజ్జనానికి తరలి వెళ్ళయి. శనివారం రాత్రి భోళా శంకర్ ఆలయం, బాపూజీనగర్ లోని పలు విగ్నేశ్వర మండపాలలో కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షులు జంపన ప్రతాప్ ముఖ్య అతిధిగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు..అనంతరం నిమజ్జనం ఉరేగింపు ప్రారంభించారు.ఈ సందర్భంగా జంపన ప్రతాప్ మాట్లాడుతూ పోలీసుల సూచన మేరకు ప్రశాంతంగా నిమజ్జనం చేసుకోవాలనికోరారు. ఈకార్యక్రమంలోకిషన్ , శ్రీకాంత్ , దుర్గయ్య తదితరులు పాల్గొన్నారు..

# కొత్త చేతి పంపు ఏర్పాటు చేయాలి

జన్నారం మండల ప్రతినిధి సెప్టెంబర్ 7(తెలంగాణ పత్రిక )



జన్నారం మండలం కవ్వాల్ గ్రామంలోని ముత్యాల పోచమ్మ దేవాలయం వద్ద ఉన్న చేతి పంపు పని చేయకపోవడంతో కాలనీవాసులు, భక్తులు తాగునీటి ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఆదివారం, గురువారం దేవాలయానికి వచ్చే భక్తులకు కూడా ఈ సమస్య తప్పడం లేదు. గతంలో మరమ్మత్తులు చేయించిన ప్రయోజనం లేదని, కొత్త చేతి పంపు ఏర్పాటు చేయాలని మెకానిక్ సూచించారు. ప్రభుత్వం స్పందించి వెంటనే కొత్త చేతి పంపు ఏర్పాటు చేయాలని కాలనీవాసులు,భక్తులు కోరుతున్నారు.

## కె సి గుప్తా జయంతి సందర్భంగా వాసవి క్లబ్ సేవలు.

హుజురాబాద్ సెప్టెంబర్ 07 (తెలంగాణ పత్రిక)



వాసవి క్లబ్ ఇంటర్నే షనల్ వ్యవస్థాపక అధ్యక్షుడు కె సి గుప్తా జయంతి సందర్భంగా సెప్టెంబర్ మొదటి వారంలో వివిధ సేవా కార్యక్రమాలను చేయడం జరుగుతుంది.అందులో భాగంగా నిరుపేదలకు నిత్యావసర సరుకులు అందించడం జరిగిందని తెలిపారు.అదేవిధంగా ఆదివారం రోజు సత్యసాయి మానసిక వికలాంగుల సదన్ జమ్మికుంట లో పండ్లు బ్రెడ్ వితరణ చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి అధ్యక్షులు విఎన్ అయితు రమేష్,ప్రధాన కార్యదర్శి విఎన్ గుడివాడ వెంకట సతీష్, కోశాధికారి విఎన్ రేణికుంట రాజు, జిల్లా ఆఫీసర్స్ విఎన్ ఆకినపల్లి శ్రీనివాస్,విఎన్ రావికంటి నీలకంఠం వాసవి క్లబ్ సభ్యులు,విఎన్ చిదురాల శ్రీనివాస్,విఎన్ అయితు శ్రీనివాస్, విఎన్ కొండ్లి నగేష్, విఎన్ గౌరిశెట్టి సతీష్,విఎన్ రాజగోపాల్, విఎన్ దేవనూరు దయాకర్, విఎన్ అల్లాడి వీరన్న తదితరులు పాల్గొనడం జరిగింది.

# ముఖ్య నాయకులు,కార్యకర్తలతో సమీక్షా సమావేశం నిర్వహించిన... ఎమ్మెల్యే..



పెద్దపల్లి జిల్లా,ఆర్.సి.సెప్టెంబర్ 07 (తెలంగాణ పత్రిక)

ఎలిగేడు మండలం,శివపల్లి గ్రామంలో తన నివాసంలో సుల్తానాబాద్ మండలంలోని పలు గ్రామాలకు సంబందించిన ముఖ్యనాయకులు,కార్యకర్తలతో కలిసి సమీక్షా సమావేశం ఏర్పాటు చేసి గ్రామాల్లో మిగిలి ఉన్న సీసీ రోడ్లు,డ్రైనేజీలు,పాఠశాల కాంపౌండ్ వాల్స్,సంఘాల భవన నిర్మాణాలు పలు అభివృద్ధి పనులపై త్వరగా పూర్తి చేయాలని నాయకులు కార్యకర్తలకు తెలిపి రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బలంగా పని చేయాలని సూచించిన పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణారావు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# బాక్సింగ్ లో జాతీయ స్థాయి పథకం సాధించిన గాయత్రి కళాశాల విద్యార్థి

పెద్దపల్లి జిల్లా,ఆర్సి సెప్టెంబర్ 07 (తెలంగాణ పత్రిక)



పెద్దపల్లి పట్టణ కేంద్రంలోని గాయత్రి డిగ్రీ,పీజీ కళాశాలకు చెందిన పీజీ సెకండియర్ చదువుతున్న పెద్దపల్లి మండలం అప్పన్నపేట గ్రామానికి చెందిన పిడుగు శ్రీకాంత్ పంజాబ్ లో ఇండియా ఇంటర్ యూనివర్సిటీ బటిన్న గురుకాశీ యూనివర్సిటీలో జరిగిన బాక్సింగ్ 80-86కేజీల విభాగంలో శాతవాహన యూనివర్సిటీ తరపున ప్రాతినిధ్యం వహించి జాతీయ స్థాయిలో పతకం సాధించాడు.ఈ ఘనత సాధించడానికి కళాశాల అన్ని రకాలుగా సహకరిస్తుందని తెలిపారు.క్రీడారంగంలో గాయత్రి కళాశాల విద్యార్థులు దక్కించుకుంటున్న ఈ గుర్తింపు విద్యా,క్రీడా రంగాలలో స్ఫూర్తి దాయకంగా నిలిచేలా చేస్తుందన్నారు.ఈ విజయాన్ని సాధించినందుకు డిగ్రీ కళాశాల అధినేత అల్లంకి శ్రీనివాస్ జాతీయ స్థాయి పథకము అందించారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ జే.రవీందర్ అధ్యాపకులు,విద్యార్థులు పాల్గొన్నారు.

## వేలం పాటలో లడ్డును దక్కించుకున్న
# బిఎస్పీ పార్టీ జిల్లా ఇంచార్జి మోహన్

(తెలంగాణ )పత్రిక సెప్టెంబర్07



సంగారెడ్డి జిల్లా న్యూస్ ప్రతినిధి మండల కేంద్రమైన రాయికోడ్ లోని ప్రాముఖ పురాతన ఆలయమైన భద్రకాళి సమేత వీరభద్రేశ్వర దేవాలయం ఆవరణలో ప్రతిష్టించిన వినాయకుడి నిమజ్జనం సందర్బంగా లడ్డూ వేలం పాట నిర్వహించారు. భక్తులు వేలం లో అడ్డూను దక్కించుకోవడానికి పోటా పోటీగా వేలం పాడారు. చివరకు రూ. 55,000/- లకు బహుజన సమాజ్ పార్టీ (బిఎస్పీ) జిల్లా ఇంచార్జి పీపడ్ పల్లి మోహన్ దక్కించుకున్నారు.గణేష్ మండప నిర్వాహకులు మోహన్ ను శాలువా, పూలమాలతో సన్మానించారు. అర్చకులు ప్రత్యేక పూజలతో ఆశీర్వచనం చేశారు. ఈ సందర్బంగా మోహన్ మాట్లాడుతూ ప్రజలు సుఖసంతోషాలతో ఉండి పాడి, పంటలతో రైతులు ఆనందంగా ఉండాలని భద్రకాళి సమేత వీరభద్రశ్వరున్నీ మరియు విగ్నేశ్వరున్ని కోరుకున్నట్లు తెలిపారు. విగ్నేశ్వరుని లడ్డూ ను దక్కించుకోవడం ఆనందంగా ఉందన్నారు. ఆయన వెంట యూసుఫ్ పూర్ గ్రామానికి చెందిన బోయిని గోపాల్, మ్యాథరి ప్రవీణ్, రాయికోడ్ గ్రామానికి చెందిన అంజన్న ఉన్నారు.. కార్యక్రమం లో ఆలయ కమిటీ ఛైర్మెన్ సతీష్ కుమార్ (ప్రభాకర్ రావు) నాయకులు గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు స్థానిక భక్తులు, నిర్వాహకులు ఉన్నారు.

# రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

మునగాల - ప్రతినిధి, సెప్టెంబర్ 7, (తెలంగాణ పత్రిక)



మునగాల మండలం ముకుందాపురం వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి చెందిన సంఘటన ఆదివారం ఉదయం చోటు చేసుకుంది. మునగాల ఎస్ఐ ప్రవీణ్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం నడిగూడెం మండలం ఏక్లాస్ గాని పేట తండాకి చెందిన బానోతు సేవ్య (60) కూరగాయలు అమ్మడం కోసం మోటార్ సైకిల్ పై మునగాల మండలం ముకుందాపురం గ్రామానికి వచ్చి కూరగాయలు అమ్ముకొని తిరిగి వెళ్తుండగా హైదరాబాద్, విజయవాడ హైవే ముకుందాపురం వద్ద రోడ్డు దాటుతుండగా హైదరాబాద్ నుంచి వస్తున్న కారు అజాగ్రత్తగా అతివేగంగా వచ్చి ఢీ కొట్టడంతో అక్కడికక్కడే మృతిచెందాడు. మృతుని మనవడు బానోతు సాయి భరత్ పిర్యాదు మేరకు కారు డ్రైవర్ కున్సోత్ రాజ్ కుమార్ పై కేసు నమోదు చేసి మృతదేహాన్ని పోస్టుమార్టం నిర్వహించి కుటుంబసభ్యులకు అప్పగించినట్లు పోలీసులు తెలిపారు.

# భాద్రపద పౌర్ణమి సందర్భంగా మహిళల సామూహిక అన్నదానం

వాంకిడి ,సెప్టెంబర్ 7 (తెలంగాణ పత్రిక):-

వాంకిడి మండల కేంద్రంలోని జేత్వాన్ బుద్ధ విహార్ లో, ఖమాన గ్రామంలోని నాగసేన్ బుద్ధ విహార్ లో ఆదివారం భాద్రపద పౌర్ణమి వేడుకలను మహిళలు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా బౌద్ధ బిక్షువు భరద్వాజ్ ద్వారా వాంకిడి , ఖమాన గ్రామాలకు చెందిన రమబాయి మహిళా మండలికి చెందిన 30 మంది సభ్యులు ఉపోసథ బౌద్ధ దీక్షను తీసుకొన్నారు. వారికి ఈ బౌద్ధ దీక్షతో పాటు అష్టశీల దీక్షా ను కూడా ఇచ్చినన్నట్లు బౌద్ధ భిక్షువు బంతే భరద్వాజ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో భారతీయ బౌద్ధ మహాసభ జిల్లా అధ్యక్షులు అశోక్



మహుల్కర్, మండల అధ్యక్షులు దుర్గం దుర్గాజి, గౌరవ అధ్యక్షులు జయరాం ఉప్రే, బౌద్ధ సమాజ్ అధ్యక్షులు శ్యామ్ రావు లహుజి దుర్గే,బౌద్ధ ఉపాసకులు పాండుజి జాడే, కమన అధ్యక్షులు ఖొబ్రగడే కిషన్,మారుతి, శంకర్, రమబాయి



మహిళా మండలి సభ్యులు గంగు బాయి, రుక్మ బాయి ,కృపావేణి ధర్మ బాయి, మరియు సిద్దార్థ యువజన సంఘం నాయకులు అరణ్ మహుల్కర్ అరుణ్, రమేష్, వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

# యూరియా కొరతను నివారించి తక్షణమే పంటలకు సరిపడా యూరియాను అందించాలి

- సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కల్లూరి మల్లేశం.

గుండాల, తెలంగాణ పత్రిక ప్రతినిధి :

యూరియా కొరతను నివారించి తక్షణమే పంటలకు సరిపడయూరియాను అందించాలని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కల్లూరి మల్లేశం కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు.ఆదివారం సిపిఎం ఆధ్వర్యంలో పిఎసిఎస్ ముందు ధర్నా నిర్వహించి సిఈవో నాగయ్యకు వినతిపత్రం అందజేశారు.ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వాలు పంటలకు అవసరమయ్యే వివిధ రకాల ఎరువులను అవసరాన్ని బట్టి ముందే తెప్పించి ఎందుకు నిల్వ చేసుకోలేదని ప్రశ్నించారు.గుండాల మండలంలో అధికారిక లెక్కల ప్రకారం వరి 13000,పత్తి



9020,పెసర 24,కంది 313 ఎకరాల తోపాటు ఇతర పంటలను రైతులు సాగు చేశారని,రెండు వేల మెట్రిక్ టన్నుల యూరియా అవసరముండగా ఇప్పటికీ కేవలం 1440 మెట్రిక్ టన్నులు మాత్రమే వచ్చిందని మిగతా యూరియా ఎప్పుడొస్తదో తెలియక రైతులు బాధపడుతున్నారని అన్నారు. కేంద్ర ప్రభుత్వం నుండి యూరియా రాష్ట్రానికి తీసుకురావడంలో బిజెపి మంత్రులు,ఎంపీలు పూర్తిగా విఫలమయ్యారని విమర్శించారు.షాపుల ముందు గంటల తరబడి రైతులు యూరియా కోసం క్యూలో నిలబడి అనేక అవస్థలు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ఎరువులు,పురుగు మందులను అధిక ధరలకు విక్రయిస్తున్న డీలర్లపై చర్యలు తీసుకోని,వారి లైసెన్సులు రద్దు చేయాలని,రైతులకు సరిపడు యూరియాను వెంటనే అందించాలని డిమాండ్ చేశారు.లేకపోతే పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని ప్రభుత్వాన్ని హెచ్చరించినారు.ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు మద్దెపురం రాజు,మండల కమిటీ సభ్యులు ఎం డి.ఖలీల్,లింగయ్య,సోమయ్య రైతులు తదితరులు పాల్గొన్నారు.

# మెడికల్ క్యాంపు నిర్వహించిన రామకృష్ణ మఠం

కామారెడ్డి టౌన్, సెప్టెంబర్ 07 ( తెలంగాణ పత్రిక )

కామారెడ్డి పట్టణ కేంద్రంలో వరద ముంపు కాలనీలో రామకృష్ణ మఠం హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో మెడికల్ క్యాంపు నిర్వహించడం జరిగింది ఇట్టి మెడికల్ క్యాంపులో హైదరాబాదు నుండి డాక్టర్ ఆన్ చల్ శ్రీవత్సవ, డాక్టర్ అచిన్త్యోయల్ వారి ఆధ్వర్యంలో బాధితులకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులు సరఫరా చేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో ఆర్గనైజేషన్ వాలాంటిర్లు వసంత్ జాదవ్, నాగేశ్వరావు, రాజేంద్ర ప్రసాద్ పాల్గొనడం జరిగింది. దాదాపు 80 మంది భాదితులకు మందులు అందజేయడం జరిగింది. ఇంత మంచి కార్యక్రమం నిర్వహించిన రామకృష్ణ మఠం వారికి కాలనీ వాసులు హర్షం వ్యక్తం చేసారు.



PDF created with pdfFactory Pro trial version pdffactory.com

# ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అందుకున్న నీలం సంపత్

-పాశిగామ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు సంపత్

వెల్గటూర్ సెప్టెంబర్ 07(తెలంగాణ పత్రిక)

జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం పురస్కరించుకొని జిల్లా సమీకృత కార్యాలయం కలెక్టరేట్ జగిత్యాలలో ఏర్పాటు చేసిన జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుడు అవార్డు 2025 లో భాగంగా వెల్గటూర్ మండలం పాశిగామా ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు నీలం సంపత్ సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అంజిరెడ్డి, జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ చేతుల మీదుగా అవార్డును అందుకున్నారు. ఈ సందర్భంగా వారిని మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మరిన్ని విజయాలు సాధించాలని అభినందించారు.ఈ కార్యక్రమంలో జిల్లా అడిషనల్ కలెక్టర్ బిఎస్ లత గారు జిల్లా విద్యాధికారి రాము గారు, సెక్టోరియల్ అధికారులు సత్యనారాయణ, రాజేష్, మహేష్ డిటిఎఫ్ జిల్లా నాయకులు రామ్ రెడ్డి, నరేందర్, గంగరాజు0, సంతోష్,సాగర్ , హరికృష్ణ పాల్గొన్నారు.





# అంగరంగ వైభవంగా గణనాధుని శోభయాత్ర

తెలంగాణ పత్రిక. బోధన్ సెప్టెంబర్ 7.

బోధన్ పట్టణంలోని సర్వజనిక్ గణేష్ మండలి ఆధ్వర్యంలో గణనాథుని శోభాయాత్ర అంగరంగ వైభవంగా నిర్వహించారు. శ్రీ ఏక చక్రేశ్వర శివ మందిరం నుండి శనివారం రోజున సాయంత్రం సర్వజన్ గణేశునికి ఆలయ ప్రధాన అర్చకులు గణేష్ శర్మ వేదమంత్రాలు చదివి గణేశునికి పూజలు చేశారు ఇట్టిపూజా కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బోధన్ సభ కలెక్టర్ వికాస్ మా హ పూజలో పాల్గొన్నారు మరియు బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి ప్రత్యేక పూజలో పాల్గొన్నారు అనంతరం శోభాయాత్రను సుదర్శన్ రెడ్డి గారి చేతుల మీదుగా ప్రారంభించారు ఈ శోభాయాత్రలో బోధన్ అలాయ. చైర్మన్ హరి కాంత చారి ఎసిపి శ్రీనివాస్ బోధన్ టౌన్ సిఐ వెంకటనారాయణ మరియు బోధన్ ఎమ్మార్వో విట్టల్ మునిసిపల్ కమిషనర్ కృష్ణ జాదవ్. కాంగ్రెస్ పార్టీ నాయకులు మునిసిపల్ మాజీ చైర్మన్ పద్మజ శరత్ రెడ్డి రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్బీన్ హుందాన్ మరియు ఇతర కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు ఈ యొక్క గణనాధుని బోధన్ పట్టణంలోని ప్రతి ఒక్క వీధిలో గణనాధుని తింపుతూ శోభ యాత్ర నిర్వహించారు ఇట్టి శోభయాత్ర లో ఏ టువంటి అంచనీయ సంఘటన జరగకుండా బోధన్ టౌన్. సీఐ పకడ్బందీగా పోలీసు బందోబస్తు ఏర్పాట్లు చేశారు ఈ శోభ యాత్రలో మహిళలు కోలాటం వేయడం చిన్న పెద్ద తేడా లేకుండా అందరూ కలిసి వినాయకుని నిమజ్జనం ఆదివారం ఉదయం మూడు గంటలకు నిమజ్జనం చేయడం జరిగింది.



# ప్రాథమిక పాఠశాలలో విద్యా వాలంటీర్లను నియమించాలి

-మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కు ఎస్ టి యు విన్నపం

జగిత్యాల పట్టణం (తెలంగాణ పత్రిక) సెప్టెంబర్ 7

ఇటీవల స్కూల్ అసిస్టెంట్ పదోన్నతులతో ప్రాథమిక పాఠశాలలో చాలా ఎస్జీటీ పోస్టులు ఖాళీ అయ్యాయని,వాటిని తాత్కాలికంగా వెంటనే స్థానిక అర్హత గల విద్యావంతులను విద్యావాలంటీర్ లుగా నియమించి భర్తీ చేసే విధంగా ప్రభుత్వం తగు చర్యలు తీసుకోవాలని స్టేట్ టీచర్స్ యూనియన్ జగిత్యాల జిల్లా శాఖ అధ్యక్ష కార్యదర్శులు మచ్చ శంకర్, బైరం హరికిరణ్ ప్రభుత్వాన్ని కోరారు.ఈ మేరకు ఆదివారం రాష్ట్ర మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కు వినతిపత్రం సమర్పించారు.మచ్చ శంకర్ ,బైరం హరికిరణ్ మాట్లాడుతూ ఉన్నత విద్యారంగానికి ప్రాథమిక పాఠశాలలు మూలం కాబట్టి ఉపాధ్యాయ,విద్యార్థి నిష్పత్తి పరిగణన లోకి తీసుకోకుండా 50 మంది విద్యార్థులు దాటిన ప్రతి ప్రాథమిక పాఠశాలకు ఒక హెడ్మాస్టర్,ఐదుగురు సబ్జెక్టు టీచర్లను నియమించాలని, వీలుకాని పక్షంలో అన్ని ప్రాథమిక పాఠశాలల్లో అన్ని సబ్జెక్టు టీచర్లు ఉండే విధంగా స్థానిక విద్యా వాలంటీర్లతో నైనా భర్తీ చేయాలని వారు కోరారు.ఇటీవల జరిగిన పదోన్నతులలో జాయిన్ కాకుండా మిగిలిపోయిన లెఫ్ట్ ఓవర్ పోస్టులను తర్వాతి అర్హత గల వారికి వెంటనే పదోన్నతి ప్రక్రియ చేపట్టి భర్తీ చేయాలన్నారు. జీవో 317 బాధిత ఉపాధ్యాయ సమస్య పరిష్కారానికి రాష్ట్రపతి ఉత్తర్వులు పిఓ 2018 కంటే ముందు పాత ఉమ్మడి జిల్లా ప్రాతిపదికన నియామకమైన వారిని బదిలీ ప్రక్రియ ద్వారా రానున్న నాలుగైదు సంవత్సరాలలో ఉపాధ్యాయులను వారి స్వంత జిల్లాలకు పంపేలా శాశ్వత పరిష్కారం చూపాలని మంత్రికి విజ్ఞప్తి చేశారు.వారితో రాష్ట్ర కార్యదర్శి పాలేపు శివరామకృష్ణ ఉన్నారు.



# మందమర్రి పట్టణంలో మరో సైబర్ మోసం

మందమర్రి టౌన్ సెప్టెంబర్ 7 (తెలంగాణ పత్రిక)

నేటి ఆధునిక సాంకేతిక ప్రపంచంలో సైబర్ నేరాలు రోజురోజుకు పెరిగిపోతున్నాయి. తక్కువ సమయంలో ఎక్కువ డబ్బు సంపాదించవచ్చని, లేదా సులభంగా లోన్ లు ఇప్పిస్తామని నమ్మించి కొంతమంది గుర్తు తెలియని వ్యక్తులు చాలావరకు అమాయకులను మోసం చేస్తున్నారు.ఇలాంటి సంఘటనే తాజాగా మన మందమర్రి పట్టణంలో చోటుచేసుకుంది. మందమర్రి పట్టణానికి చెందిన యువకుడు ఆన్ లైన్ లోన్ పేరుతో డబ్బు కోల్పోయిన సంఘటన తాజాగా వెలుగులోకి వచ్చింది.

పూర్తి వివరాల్లోకి వెళితే. మందమర్రి పట్టణంలోని 3rd జోన్ లో నివాసం ఉంటున్న ఓ యువకుడు తన చదువు కోసం 50,000/-రూపాయలు విద్యార్థి లోన్ కోసం ఆన్ లైన్ లో ఒక వెబ్ సైట్ లో దరఖాస్తు చేసుకున్నాడు. ఈ ప్రక్రియలో భాగంగా సైబర్ మోసగాళ్లు అతని ఆధార్, పాన్ కార్డు మరియు ఇతర వ్యక్తిగత వివరాలను సేకరించారు. లోన్ ఆమోదం పొందిందని నమ్మించి వివిధ రకాల చార్జీల పేరుతో విడతల వారీగా అతని వద్ద నుంచి మొత్తం 37,500/-రూపాయలను చెల్లించమని కోరారు.ఆ యువకుడు ఆ డబ్బంతా వారికి చెల్లించాడు,ఆ డబ్బు మొత్తం చెల్లించిన తర్వాత కూడా లోన్ రాకపోవడంతో తాను మోసపోయినట్లుగా ఆ యువకుడికి అర్థమైంది. వెంటనే అప్రమత్తమైన యువకుడు సైబర్ క్రైమ్ హెల్ప్ లైన్ నెంబర్ 1930 కు ఫోన్ చేసి ఫిర్యాదులి చేశాడు.ఈ సంఘటనపై మందమర్రి ఎస్ ఐ రాజశేఖర్ కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. సైబర్ నేరాల నుండి రక్షణ కోసం కొన్ని ముఖ్యమైన సూచనలు మీకు వ్యక్తిగత వివరాలు జాగ్రత్త:మీ వ్యక్తిగత వివరాలైన ఆధార్, పాన్, బ్యాంక్ అకౌంట్ నెంబర్, ఓటీపీ వంటి.వాటిని ఎట్టి పరిస్థితుల్లోనూ గుర్తుతెలియని వ్యక్తులతో పంచుకోవద్దు.ఏ బ్యాంకు లేదా ఆర్థిక సంస్థ కూడా ఫోన్ లేదా వాట్సప్ ద్వారా మీయొక్క వ్యక్తిగత వివరాలను అడగదు. అనుమానాస్పంద లింకులు, మెయిల్స్: మీకు వచ్చే అనుమానస్పంద.ఎస్ఎంఎస్ లేదా ఈమెయిల్ లింకులను అస్సలు క్లిక్ చేయవద్దు. అవి మోసపూరిత వెబ్ సైట్ లకు దారి తీయవచ్చు. ముందస్తు చెల్లింపులు: లోన్, ఉద్యోగం, బహుమతి వంటి వాటికోసం ఎవరైనా ముందస్తుగా మిమ్మల్ని డబ్బులు చెల్లించమని కోరితే, అది మోసమని అనుమానించండి. నిజమైన సంస్థలు ఎప్పుడూ ఇలాంటి వాటికి డబ్బులు అస్సలు అడగవు. ఆన్ లైన్ వెబ్ సైట్లు : ఏదైనా లోన్ లేదా ఇతర ఆర్థిక లావాదేవీల కోసం అధికారిక, ప్రభుత్వ గుర్తింపు పొందిన వెబ్ సైట్ లను మాత్రమే ఉపయోగించండి. లివెబ్ సైట్ అడ్రస్ ను జాగ్రత్తగా పరిశీలించండి. హెచ్ టి టి పి ఎస్ తో మొదలయ్యే వెబ్ సైట్లు సురక్షితమైనవిగా భావించవచ్చును.తక్షణ చర్య: ఒకవేళ మీరు మోసపోయారని తెలిస్తే, వెంటనే అస్సలు ఆలస్యం చేయకుండా సైబర్ క్రైమ్ హెల్ప్ లైన్ నెంబర్ 1930 కు ఫోన్ చేయండి లేదా నేరుగా మీ దగ్గరలోని పోలీస్ స్టేషన్ కు వెళ్లి ఫిర్యాదు చేయండి.ఈ సందర్భంగా మందమర్రి ప్రజలు మరియు పరిసర ప్రాంతాల వారందరూ సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని ఏదైనా అనుమానం వస్తే వెంటనే స్థానిక పోలీస్ స్టేషన్ ను సంప్రదించాలని ఈ సందర్భంగా విజ్ఞప్తి




## పిండిప్రోలు లో ఘనంగా ఓం శ్రీ సాయి వినాయకుడి నిమజ్జన ఉత్సవ సంబరాలు

(తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 7 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో)

తొమ్మిది రోజులు పాటు శ్రీ విఘ్నేశ్వరునికి విశిష్ట పూజలు అందించడం స్వామి వారికి వివిధ రకాల ద్రవ్యాలతో వివిధ రకాల పూజలను వేద బ్రాహ్మణుల సమక్షంలో ఏర్పాటు చేయడం పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నామని స్వామివారి పూజలు ఎన్నో లాభాలు కల్పిస్తాయని పిండిప్రోలు ఓం శ్రీ సాయి గణేష్ నిర్వాహకులు అన్నారు పిండిప్రోలు బీసీ కాలనీలో ఏర్పాటుచేసిన మండపం వద్ద వారు మాట్లాడుతూ విఘ్నే లకు అధిపతి అయిన ఆ గణనాధుని కొలచడం ద్వారా మన జీవితంలో ఎదురైనటువంటి సమస్యలతో పాటు విజయానికి చాలా సులభంగా తొలగించవచ్చని వారు చెప్పారు నిమజ్జనం సందర్భంగా యువతీ యువకులు విద్యార్థులు చేసిన గణేష్ మహరాజ్ కి జై గణపతి బప్పా మోరియా జై జై గణేశా బై బై గణేశా నృత్యాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి ఈ కార్యక్రమంలో కట్టొజు బ్రహ్మచారి వడ్లమూడి వినయ్ కొత్త శ్రీనివాస్ కాంపాటి రవీందర్ చామకూరి వెంకట్ కట్టోజు మోహనా చారి పగిడి పాల రాధాకృష్ణ కట్టొజు వెంకటాచారి తదితరులు పాల్గొన్నారు



# జియావుద్దీన్ ఆకస్మిక మృతి పట్ల మంత్రి పొంగులేటి సంతాపం

(తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 7 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో)



ఖమ్మం: తిరుమలాయపాలెం మండలం సుబ్లేడు గ్రామానికి చెందిన యూటీఎఫ్ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కోశాధికారి, సీపీఎం రాష్ట్ర నాయకులు ఎస్.డీ. జియావుద్దీన్ ఆకస్మిక మృతి పట్ల రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచారశాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి సంతాపం తెలిపారు. ఆదివారం ఒక ప్రకటనలో ఆయన స్పందిస్తూ ఆశ్రమ పాఠశాలలో హెడ్మాస్టర్‌గా, వార్డెన్‌గా పనిచేసి అనేక మంది ఆదివాసీ విద్యార్థులకు మంచి విద్యాబోధన అందించారని గుర్తుచేశారు.ఉపాధ్యాయ ఉద్యమ నాయకుడిగా, ప్రజా ఉద్యమకారుడిగా తనదైన ముద్ర వేశారని మంత్రి పేర్కొన్నారు. జియావుద్దీన్ కుమారుడు, నవతెలంగాణ బ్రాంచ్ మేనేజర్ ఎస్.డీ. జావీద్ సహా కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలుపుతూ భగవంతుడు వారికి ఈ విషాద సమయంలో ధైర్యాన్ని ప్రసాదించాలని ప్రార్థించారు.

## ఉమ్మడి అదిలాబాద్ జిల్లా ముఖ్య కార్యకర్తల సమావేశానికి బయలుదేరిన

-బహుజన్ సమాజ్ పార్టీ మంచిర్యాల జిల్లా నాయకులు



మందమర్రి టౌన్ సెప్టెంబర్ 7 (తెలంగాణ పత్రిక)

బహుజన్ సమాజ్ పార్టీ ఉమ్మడి అదిలాబాద్ సమావేశానికి జిల్లా కేంద్రమైన అదిలాబాద్ బయలుదేరి, మార్గమధ్యంలో లక్షట్ పేట్ పట్టణంలో గల భారత భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ కి పూలమాల వేసిన మంచిర్యాల జిల్లా బహుజన్ సమాజ్ పార్టీ నాయకులు. ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో జరుగు బహుజన్ సమాజ్ పార్టీ ఉమ్మడి అదిలాబాద్ జిల్లా ముఖ్య కార్యకర్తల సమావేశం కి బయలుదేరిన మంచిర్యాల జిల్లా నాయకులు కాదాసి రవీందర్, ముల్కల్ల రాజేంద్రప్రసాద్, నాగుల కిరణ్ బాబు, దాగం శ్రీనివాస్, గాజుల శంకర్, MD మాతిన్ ఖాన్, కుమ్మరి కృష్ణ చైతన్య, అంబేద్కర్ వారసులు రామిల్ల మురళి తదితరులు.

## రాష్ట్ర మంత్రులతో కలిసి భారీ భహిరంగ సభకు అలా ఉంది పరిశీలించిన షబ్బీర్ అలీం




కామారెడ్డి ,సెప్టెంబర్ 7,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

ఈనేల 15న కామారెడ్డి జిల్లా కేంద్రంలో జరగనున్న భారీ భహిరంగ సభ జరిగే స్థలాన్ని మంత్రులు సీతక్క, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, పొన్నం ప్రభాకర్, కొండా సురేఖ, వాకిటి శ్రీహరి - ఎంపీ సురేష్ షెట్కార్ - జుక్కల్ ఎమ్మెల్యే లక్ష్మి కాంత రావుతో కలిసి స్థల పరిశీలన చేసిన స్థానిక ఎమ్మెల్యే మదన్ మోహన్ ఈ కార్యక్రమంలో మదన్ మోహన్ మాట్లాడుతూ ఈనేల 15న కామారెడ్డి జిల్లా కేంద్రంలో జరగనున్న భారీ భహిరంగ సభను విజయవంతం చేయాలనీ కాంగ్రెస్ పార్టీ నాయకులకు పిలుపునిచ్చారు.

## రామ్ నగర్ రామ్ నగర్ హనుమాన్ మందిర్లో ప్రతిష్టించిన గణేష్ ఉత్సవాలలో మహారాష్ట్ర శైలిలో ఆడవాళ్లు

సంగారెడ్డి సెప్టెంబర్ 07 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి



సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ రామ్ నగర్ రామ్ నగర్ హనుమాన్ మందిర్లో ప్రతిష్టించిన గణేష్ ఉత్సవాలలో మహారాష్ట్ర శైలిలో ఆడవాళ్లు డ్రెస్సులు వేసుకోవడం గొప్ప విశేషంగా భావిస్తున్నారు గణేష్ నిమర్జనం 11 రోజులు పూజలు చేసి అంగరంగ వైభవంగా నిమజ్జనం చేయడం చాలా గొప్ప విషయమని కాలనీవాసులు చెప్తున్నారు.

PDF created with pdfFactory Pro trial version pdffactory.com

## వసతి గృహ పరిసరాలను పరి శుభ్రంగా ఉంచాలి

**- వాంకిడి ఎంపీడీఓ**

వాంకిడి , సెప్టెంబర్ 7 (తెలంగాణ పత్రిక):-

వాంకిడి మండలంలోని బంబార గ్రామ ప్రభుత్వ బాలుర ఆశ్రమ పాఠశాలను శనివారం వాంకిడి ఎంపీడీఓ ఖాజా అజీజుద్దీన్ సందర్శించారు. వసతి గృహం లో సిబ్బంది అందిస్తున్నా సౌకర్యాలను విద్యార్థులతో అడిగి తెలుసుకున్నారు.వ్యక్తిగత శుభ్రత ను పాటించి శ్రద్ధగా చదువుకోవాలని సూచించారు.వసతి గృహంలో ఏమైనా ఇబ్బంది ఉంటే తెలియజేయాలని కోరారు.అనంతరం విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు. వసతి గృహ పరిసరాలను , విద్యార్థుల ఆరోగ్యాన్ని ఎప్పటికప్పుడు గమనిస్తూ ఉండాలని, ఎ.ఎన్.ఎం ద్వారా సత్వర చికిత్స అందేలా చర్యలు తీసుకోవాలని వసతి గృహ వార్డెన్ మరియు పాఠశాల ప్రధానోపాధ్యాయునికి ఎంపీడీఓ ఆదేశించారు.

## సమాజ సేవలో సిసిఆర్ సభ్యులు



కామారెడ్డి టౌన్, సెప్టెంబర్ 07 ( తెలంగాణ పత్రిక )

కామారెడ్డి పట్టణ కేంద్రంలో వరద ప్రభావిత ప్రాంతాల్లో రామకృష్ణ మఠం హైదరాబాద్ వారిచే మెడికల్ క్యాంపు నిర్వహించడం జరిగింది . ఇట్టి మెడికల్ క్యాంపుకు కౌన్సిల్ ఫర్ సిటిజన్ రైట్స్ కామారెడ్డి డివిజన్ సంస్థ తమకు తోచిన విధంగా సహాయ సహకారాలు అందించడం జరిగింది. కౌన్సిల్ ఫర్ సిటిజన్ రైట్స్ పౌర హక్కుల మరియు సమాచార హక్కు చట్ట పరిరక్షణకై నిరంతరం పోరాటం చేస్తూ సమాజ సేవలో కూడా ముందుంటుంది అని సౌత్ జోనల్ ఇంచార్జ్ కరీముద్దీన్ తెలియజేశారు. వరద ప్రభావిత ప్రాంతాలలో మెడికల్ క్యాంపు నిర్వహించడం అలాగే దాదాపు 80మంది బాధితులకు ఆరోగ్య పరీక్షలు చేసి అలాగే మందులు ఇవ్వడం చాలా మంచి విషయం అని ఇట్టి విషయంలో రామకృష్ణ మఠం వారికి కౌన్సిల్ ఫర్ సిటిజన్ రైట్స్ సంస్థ నుంచి ధన్యవాదాలు తెలియజేశారు. ఇట్టి కార్యక్రమంలో కౌన్సిల్ ఫర్ సిటిజం రైట్స్ సంస్థ నుండి డిస్టిక్ ఇన్చార్జ్ శ్రావణ్ కుమార్ వసంత్ జాదవ్ మీడియా ఇన్చార్జ్ రాజు , రామకృష్ణ పాలుపంచుకోవడం జరిగింది ..

## వడ్డేపల్లి ఉన్నత పాఠశాల విద్యార్థులకు క్రీడా సామాగ్రి దుస్తులు పంపిణీ.




తెలంగాణ పత్రిక. సెప్టెంబర్ 7

వర్ని మండలం .వడ్డేపల్లి ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు క్రీడాదాత విద్యాదాత అయినటువంటి దాన హృదయము కలిగిన ప్రముఖ పరిశ్రమికవేత శ్రీ ఏనుగు దయానంద్ రెడ్డి గారు పాఠశాల చదువుతున్న విద్యార్థులకు సంబంధించిన క్రీడా సామాగ్రీ , మరియు క్రీడా దుస్తులు 50వేల రూపాయల విలువ గల వస్తువులను వడ్డేపల్లి ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు అందజేయడం జరిగింది వడ్డేపల్లి ఉన్నత పాఠశాల విద్యార్థులకు సంబంధించిన ఈ వస్తువులను క్రీడా సామాగ్రి మరియు దుస్తులు, బాల్కొండ ఎమ్మెల్యే శ్రీ వేముల ప్రశాంత్ రెడ్డి గారి చేతుల మీద పాఠశాల విద్యార్థులకు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బాల్కొండ ఎమ్మెల్యే శ్రీ వేముల ప్రశాంత్ రెడ్డి, పాఠశాల, ప్రధాన ఉపాధ్యాయులు. ఉపాధ్యాయ బృందం,విద్యార్థిని విద్యార్థులు, పాల్గొన్నారు.

## నేడు రాజకీయ పార్టీల నాయకులతో సమావేశం

కామారెడ్డి, సెప్టెంబర్ 7,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి )

కామారెడ్డి జిల్లా దోమకొండ మండలంలోని ఎంపీటీసీ జడ్పిటిసి ఎన్నికల ప్రక్రియలో భాగంగా సోమవారం ఉదయం 11.30 గంటలకు మండల పరిషత్ కార్యాలయంలో సమావేశాన్ని నిర్వహిస్తున్నట్టు ఎంపీడీవో ప్రవీణ్ కుమార్ తెలిపారు. ఇట్టి సమావేశానికి మండలంలోని అన్నీ రాజకీయ పార్టీల నాయకులు హాజరు కావాలని కోరారు.

# హైదరాబాదులో ప్రశాంతంగా గణేష్ నిమజ్జనం

**-కమిషనర్ సి.వి.ఆనంద్...**

సికింద్రాబాద్/కంటోన్మెంట్ సెప్టెంబర్07 తెలంగాణ పత్రిక :





హైదరాబాద్ నగరంలో గణేశ్ విగ్రహాల ప్రధాన నిమజ్జనం రెండవ రోజు ముగింపు సరళిని నగర పోలీసులు పరిశీలించారు.ఈ సందర్భం గా హైదరాబాద్ పోలీస్ కమిషనర్ సి.వి.ఆనంద్ గణేశ్ విగ్రహాల నిమజ్జనం పై మీడియాతో మాట్లాడుతూ మూడవ రోజు నుండి 11వ రోజు వరకు మొత్తం1,40,000 గణేశ్ విగ్రహాలను నిమజ్జనం చేసినట్లు జీహెచ్ఎంసీ అధికారులు తెలిపారు.ఇందులో 1,20,000 విగ్రహాలు బేబీ పాండ్స్,ఇతర చిన్నచెరువుల్లో నిమజ్జనమయ్యాయని వారు పేర్కొన్నారు. అయితే మా ఆన్ లైన్ ప్రక్రియ ద్వారా హైదరాబాదు సిటో లో 12,030 విగ్రహాలు నమోదైనాయి.వీటిలో ప్రదాన నిమజ్జనానికి ముందురోజుల్లో 7,330 విగ్రహాలు నిమజ్జనము చేసినారు,మిగతావి 4,700 విగ్రహాలు ప్రధాన నిమజ్జన కార్యక్రమంలో నిమర్జనం కావాలి,కాని దీనిలో నుండి ఇప్పటికీ 900 విగ్రహాలు నెక్లెస్ రోడ్డులో నిమజ్జనం కోసం ఉన్నాయని తెలిపారు.గణేశ్ నిమజ్జన శోభాయాత్ర దాదాపు 40 గంటల పాటు కొనసాగింది. ఈసారి కొన్ని విగ్రహాల ఎత్తు 40 అడుగుల కంటే ఎక్కువగా ఉండడం వల్ల శోభాయాత్ర కొంత ఆలస్యమైంది. నిమజ్జనం ప్రశాంతంగా పూర్తి చేయడానికి పోలీసులు రెండు రోజులు నిద్ర లేకుండా పనిచేశారు.9 డ్రోన్లు,35 హై-రైజ్ భవనాలపై కెమెరాలను ఉపయోగించి నిఘా పెట్టామని కమిషనర్ తెలిపారు.ఖైరతాబాద్ గణేశ్ ఉత్సవ సమితి సభ్యుల సహకారంతో నిమజ్జనం ముందుగానే పూర్తయింది. మా సెంట్రల్ జోన్ పోలీసులు,జీహెచ్ఎంసీ, రెవెన్యూ,విద్యుత్,ఆర్‌టిఏ, హెచ్ఎండిఏ వంటి వివిధ ప్రభుత్వ శాఖల అధికారుల మధ్య సమన్వయం వల్ల నిమజ్జనం విజయవంతమైంది.ఈనిమజ్జన ఊరేగింపులో చిన్నపాటి గొడవలకు సంబంధించి 5 కేసులు నమోదయ్యాయి. అలాగే మహిళల పట్ల అసభ్యంగా ప్రవర్తించిన 170 మందిని, పిక్ పాకెటింగ్ కేసుల్లో మరికొందరిని పోలీసులు పట్టుకున్నారు.గత ఏడాదితో పోలిస్తే ఈసారి నేరాల సంఖ్య తగ్గిందని కమిషనర్ పేర్కొన్నారు.గణేశ్ విగ్రహాల నిమజ్జన కార్యక్రమం ఇంకా కొనసాగుతోంది. ట్రాఫిక్ మళ్లింపులను పూర్తిగా తొలగించినప్పుడే నిమజ్జనం పూర్తయినట్లుగా భావిస్తామని సి.వి.ఆనంద్, ఐపీఎస్, డిజి మరియు కమిషనర్ ఆఫ్ పోలీసు, హైదరాబాదు తెలిపారు. మండప నిర్వాహకులు ఆలస్యంగా నిమజ్జనానికి బయలుదేరినా అన్ని విగ్రహాలను హుస్సేన్ సాగర్‌కు పంపించ గలిగామని ఆయన చెప్పారు.ఇప్పుడు సాధారణ ప్రజలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా నిమజ్జనాన్ని కొనసాగిస్తామని వివరించారు.హైదరాబాద్‌లో గణేశ్ నిమజ్జనం శాంతియుతవాతావరణంలోజరుగుతున్నందుకు ప్రజలకు,గణేశ్ ఉత్సవ సమితి వారికి,మండప నిర్వాహకులకు హైదరాబాద్ సిటీ పోలీస్ తరఫున ధన్యవాదాలు తెలిపారు.నిమజ్జన కార్యక్రమాన్ని పూర్తి చేయడంలో పోలీసులకు సమన్వయంతో సహకరించినందుకు మండపనిర్వాహకులను ఆయన అభినందించారు.దాదాపు 40 గంటల పాటు అవిశ్రాంతంగా కృషి చేసిన పోలీసు సిబ్బంది,అధికారులందరికీ ఆయన ప్రత్యేక ధన్యవాదాలుతెలిపారు.టి.జి.ఐసిసిసి మల్టీ ఏజెన్సీ వార్ రూమ్‌లో అన్ని శాఖల అధికారులు కలిసికట్టుగా పనిచేస్తూ,సమస్య లను పరిష్కరించి,నిమజ్జనానికి ఎలాంటి ఆటంకాలు లేకుండా పోలీసులకు సహకరించారని,అందుకు వారికి కూడా కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో అడిషినల్ సిపి లా అండ్ ఆర్డర్ విక్రం సింగ్ మాన్,అడిషినల్ సిపి క్రైం పి.విశ్వప్రసాద్, ట్రాఫిక్ జాయింట్ సిపి డి.జోయల్ డెవిస్,డిడి డిసిపి ఎన్.స్వేతా,సెంట్రల్ జోన్ డిసిపి కె.శిల్పావల్లి, కార్ హెడ్ కోటర్స్ డిసిపి రక్షిత కృష్ణ మూర్తి ఇతర ఉన్నత అధికారులు పాల్గొన్నారు..

## హ్యూమన్ రైట్స్ ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా 8వ వార్షికోత్సవ మహోత్సవం

(తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 7 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో)





ఖమ్మం జిల్లా న్యూస్: మానవ హక్కుల పరిరక్షణ సంస్థ జాతీయ అధ్యక్షులు శ్రీ సింగమల వెంకటరమణయ్య ఆదేశానుసారం, తెలంగాణ రాష్ట్ర చైర్మన్ దబ్బేటి శ్రీనివాస్ ప్రోత్సాహంతో శనివారం ఖమ్మం జిల్లా కార్యాలయంలో మానవ హక్కుల పరిరక్షణ సంస్థ 8వ వార్షికోత్సవంలో భాగంగా ఖమ్మం జిల్లా చైర్మన్ సంకా గణేష్ కుమార్ , ఆర్గనైజింగ్ సెక్రటరీ చింతల రవి , అధ్యక్షతన వార్షికోత్సవ మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించడం జరిగింది, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర కమిటీ సభ్యులు బెస్త సంజీవరావు ,మోటపోతుల బాబురావు , మరియు స్థానిక 4,5 డివిజన్ల కార్పొరేటర్లు, దండా జ్యోతి రెడ్డి , పల్లెబోయిన చంద్రయ్య , హాజరై సంస్థ అభివృద్ధికి తోడ్పాటును అందిస్తామని విధివిధానాలను చర్చించి ప్రసంగించారు, అనంతరం ముఖ్య సలహాదారులు చిలకమర్తి కనకయ్య , మరియు కమిటీ సభ్యులు ఒకరు ఒకరుగా మాట్లాడుతూ హ్యూమన్ రైట్స్ లో వ్యక్తి హక్కులను ధృవీకరించే 30 అధికరణాలు ఉన్నాయని, అంతర్జాతీయ ఒప్పందాలు, ఆర్థిక బదిలీలు, ప్రాంతీయ మానవ హక్కుల సాధనాలు, జాతీయ రాజ్యాంగాలు తదితర చట్టాలలో మానవ హక్కులకు చోటుకల్పించారని అంతర్జాతీయ మానవ హక్కుల బిల్లును రూపొందించే ప్రక్రియలో ఈ ప్రకటన మొదటి దశ తగిన సంఖ్యలో దేశాలు వాటిని ఆమోదించిన తరువాత 1976లో ఈ బిల్లు అమల్లోకి వచ్చిందన్నారు, అప్పటినుండి, మానవ సేవ చేయదలిచినవారు అనేక పేర్లతో కమిటి లను ఏర్పరచుకొని ప్రభుత్వ అధికారులకు ప్రజలకు మధ్య వారధిగా పనిచేస్తూ మానవ హక్కులను వారికి తెలిపి వారికి రావలసిన హక్కుల కొరకు ఎంతటి వారితోనైనా సంప్రదించే హక్కు కల్పించిందని గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా కమిటీ సభ్యులు, కొప్పుల రామకృష్ణ , సయ్యద్ ఇమ్రాన్ , నీరుడు రాంబాబు, మహిళా చైర్మన్ సుజాత , కరాటే వేణు , మాజీ చైర్మన్ రొడ్డ శివయ్య , అనితా , పద్మ ,

## స్థానిక సమరమే లక్ష్యం - కామారెడ్డిలో కాంగ్రెస్ బీసీ విజయోత్సవ సభ

**-బీసీలకు 42% రిజర్వేషన్లపై విజయోత్సవ సభ**

**-సెప్టెంబర్ 15న కామారెడ్డిలో భారీ బహిరంగ సభ**

**-రాహుల్ గాంధీ, ఖర్గే, సీఎం సిద్ధరామయ్య హాజరు..!**

**-లక్ష మందికి పైగా జనసమీకరణకు కాంగ్రెస్ లక్ష్యం**

**-గతంలో బీసీ డిక్లరేషన్ ప్రకటించిన వేదికపైనే సభ**

హైదరాబాద్/కామారెడ్డి, సెప్టెంబర్ 7 :

స్థానిక సంస్థల ఎన్నికల దృష్ట్యా బీసీ వర్గాలను ఆకట్టుకోవాలని కాంగ్రెస్ పార్టీ పన్నాగం వేసింది. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలనే ప్రభుత్వ నిర్ణయాన్ని ప్రజల్లో బలంగా చాటిచెప్పేందుకు ఈ నెల 15న కామారెడ్డిలో బీసీ డిక్లరేషన్ విజయోత్సవ సభ నిర్వహించనుంది. ఈ సభకు కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ, పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, కర్ణాటక సీఎం సిద్ధరామయ్య, ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ ప్రధాన అతిథులుగా రానున్నారు. రాష్ట్ర నాయకత్వం లక్ష మందికి పైగా ప్రజలను సమీకరించి, ఈ సభ ద్వారానే స్థానిక ఎన్నికల ప్రచార శంఖారావం మోగించాలని సంకల్పించింది. సభా ఏర్పాట్లపై శుక్రవారం రాత్రి హైదరాబాద్‌లో ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ నివాసంలో కీలక నేతలు సమావేశమయ్యారు. పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్, మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, సీతక్క చర్చల్లో పాల్గొన్నారు. ఆదివారం కామారెడ్డిలో జరగనున్న మరొక సమన్వయ భేటీలో ఉమ్మడి నిజామాబాద్, కరీంనగర్, మెదక్, సిద్దిపేట జిల్లాల నేతలు కూడా హాజరుకానున్నారు. అనంతరం సభ వేదికను ఖరారు చేయనున్నారు. కామారెడ్డి వేదికకే ప్రాధాన్యం ఇవ్వడం వెనుక కారణం ప్రత్యేకం. గత అసెంబ్లీ ఎన్నికల్లో ఇక్కడే రేవంత్ రెడ్డి కేసీఆర్‌కు సవాల్ విసిరారు. అదే వేదిక పై బీసీలకు 42 శాతం ఇచ్చే అంశాన్ని ప్రకటిస్తారు

# 15న కామారెడ్డిలో బిసి డిక్లరేషన్ విజయోత్సవ సభ





కామారెడ్డి ,సెప్టెంబర్ 7,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

ఆదివారం రోజు కామారెడ్డిలోని శుభం ఫంక్షన్ హాలులో ఈ నెల 15వ తేదీన జరిగే బీసీ డిక్లరేషన్ విజయోత్సవ సభ సన్నాహక సమావేశంలో రాష్ట్ర మంత్రులు సీతక్క, కొండా సురేఖ, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, పొన్నం ప్రభాకర్, వాకిటి శ్రీహరి, ఎంపీ సురేష్ శెట్కార్, ఎమ్మెల్యే లు, డీసీసీ అధ్యక్షులు, ఇతర ముఖ్య నేతలతో కలిసి పాల్గొన రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు శ్రీ షబ్బీర్ అలీ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు బిసి డిక్లరేషన్ విజయోత్సవ విజయవంతం చేయాలని షబ్బీర్ అలీ పిలుపునిచ్చారు.

PDF created with pdfFactory Pro trial version pdffactory.com

# వెలుగుమట్ల పార్కులో విరబూసిన స్నేహబంధం



(తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 7 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో)

ఖమ్మం: ఏడేళ్ల ఎడబాటు కానీ హృదయాల్లో మాత్రం నిన్నటి తరగతి గదుల జ్ఞాపకాలే! కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయం (కేజీబీవీ)లో చదివిన స్నేహితులు ఒకరినొకరు మరచిపోలేకపోయారు. ఇంకా జీవితంలో పూర్తిగా స్థిరపడకపోయినా, కొందరు చదువులు కొనసాగిస్తూనే ఉన్నా, మరికొందరు కొత్త ఉద్యోగాల్లో తలమునకలవుతున్నా "మన కేజీబీవీ రోజులు మళ్లీ గుర్తు చేసుకుందాం" అన్న ఆలోచనే వారిని మళ్లీ ఒకే వేదికపైకి తీసుకొచ్చింది. వాట్సాప్ నుంచి వెలుగుమట్ల వరకూ... కొన్ని చిన్ని చిన్ని సందేశాలు ఫోన్‌లో పలకరింపులు ఓ వాట్సాప్ గ్రూప్. అదే వారందరినీ ఒకే తీగలా మళ్లీ కట్టిపడేసింది. ఆ పిలుపుతో శనివారం



వెలుగుమట్ల పార్కులో కలుసుకున్న కేజీబీవీ విద్యార్థినులు మళ్లీ చిన్నారుల్లా గడిపారు. జ్ఞాపకాలలో మునిగి పంచుకున్న చిన్న చిన్న సంఘటనలు, ఆటపాటలు, ఒకరిపై ఒకరు వేసుకున్న సరదా జోకులతో అందరి కళ్లల్లోనూ ఆనందం వెల్లివిరిసింది. గురువులకు కృతజ్ఞత తమ జీవితానికి మార్గదర్శకులైన గురువులను కలిసి సత్కరించడం ఆ స్నేహభావ సమ్మేళనానికి మరింత ప్రత్యేకతను తెచ్చింది. శాలువాలు కప్పి "మా ఎదుగుదల వెనుక మీ ఆశీస్సులే ప్రధాన కారణం. మీ ఋణం ఎప్పటికీ తీర్చలేం" అంటూ కృతజ్ఞతాభావాన్ని వ్యక్తం చేశారు.



గురువుల ఆశీస్సులు ఎల్లవేళలా తమతో ఉండాలని కోరుకున్నారు. అరుదైన కలయిక.. సాధారణంగా స్నేహితుల కలయికలు చాలా కాలం తరువాతే జరుగుతుంటాయి. కానీ జీవిత ప్రయాణం మొదలైన ఏడేళ్లకే తిరిగి కలుసుకోవడం, బాల్య జ్ఞాపకాలను పంచుకోవడం, గురువులకు కృతజ్ఞత తెలపడం ఖమ్మం కేజీబీవీ విద్యార్థినుల ఈ కలయిక నిజంగా ఒక అరుదైన, హృదయాన్ని తాకే ఘటనగా నిలిచింది.

# వికలాంగుల, చేయూత పెన్షన్ దారుల ఆధ్వర్యంలో

**-పెన్షన్ పెంపుకై మహా గర్జన సన్నాహక సదస్సు**

పటాన్చెరు నియోజకవర్గం సెప్టెంబర్ 7 తెలంగాణ పత్రిక

మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి ఆధ్వర్యంలో తెల్లాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని కొల్లూరు గ్రామం బీఆర్‌జీ ఫంక్షన్ హాల్‌లో వికలాంగులు, వృద్ధులు, వితంతువుల మహా గర్జన సన్నాహక సదస్సు ఘనంగా జరిగింది. సభలో ప్రసంగించిన నేతలు, ఎలక్షన్ మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ ప్రకారం వికలాంగులకు ?6,000, చేయూత పెన్షన్ దారులకు ?4,000 పెన్షన్ వెంటనే అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సదస్సుకు ముఖ్య



అతిథిగా గుండె జబ్బు పిల్లల ప్రాణదాత, వికలాంగుల ఆత్మబంధువు, వృద్ధులు, వితంతువుల పెద్దకొడుకు, పద్మశ్రీ మందకృష్ణ మాదిగ విచ్చేసి హాజరైన వారిని ఉద్దేశించి ప్రసంగించారు. కార్యక్రమంలో వై. ప్రమోద్ మాదిగ (అధ్యక్షుడు, మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి, కొల్లూరు గ్రామం), వివేస్ రాజు మాదిగ (ఇంచార్జి, మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి %ఽ% ఎం ఎస్ పి, సంగారెడ్డి) తదితరులు పాల్గొన్నారు. పటాన్ చెరువు నియోజకవర్గం అంతటా ఉన్న వికలాంగులు, చేయూత పెన్షన్ దారులు, ఒంటరి మహిళలు వేలాదిగా తరలి వచ్చి పెన్షన్ పెంపు కోసం నినాదాలు చేశారు.

# ఉపాధ్యాయ దినోత్సవ సందర్భంగా ఘనంగా సన్మానించబడిన గన్నోజు గోవిందమ్మ

తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 7 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో

ఉపాధ్యాయా దినోత్సవం,గురుపూజోత్సవం సందర్భంగా ఖమ్మం నగరంలోని వర్తక సంఘ భవనంలో తెలంగాణ విశ్వబ్రాహ్మణ/విశ్వకర్మ (మాతృ) సంఘం ఖమ్మం నగర కమిటీ ఆధ్వర్యంలో ఖమ్మం నగరంలో నివసిస్తున్న విశ్వబ్రాహ్మణ ఉపాధ్యాయుల సన్మాన సభ సభాధ్యక్షులుగా బ్రహ్మశ్రీ గౌరోజు వసంత్ బాబు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ముందుగా సంఘ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బ్రహ్మశ్రీ చొల్లేటి కృష్ణమా చార్యులు,జిల్లా అధ్యక్షులు బ్రహ్మశ్రీ అద్దంకి నాగేశ్వర రావు,పురోహిత సంఘం రాష్ట్ర అధ్యక్షులు బ్రహ్మశ్రీ రామడుగు నర్సింహా చారి గారలు జ్యోతి ప్రజ్వలన గావించగా పురోహిత సంఘం జిల్లా అధ్యక్షులు బ్రహ్మశ్రీ దోనోజు పరిపూర్ణాచార్యుల బృందం పూజాదికాలు నిర్వహించారు.బ్రహ్మశ్రీ విశ్వనాధుల పాపా చారి గారు ప్రాంభోపన్యాసం చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా బ్రహ్మశ్రీ చొల్లేటి కృష్ణమా చార్యులు,అద్దంకి నాగేశ్వర రావు,బ్రహ్మశ్రీ ఇనుగుర్తి శ్రీనివాసా చారి,బ్రహ్మశ్రీ ఇనుగుర్తి వెంకటేశ్వర్లు తదితరులు హాజరైన ఈ కార్యక్రమంలో సంఘ రాష్ట్ర కార్యదర్శి మాట్లాడుతూ సంఘం ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా,జిల్లా వ్యాప్తంగా సంఘీయుల అభివృద్ధి కోసం అనేక కార్యక్రమాలు చేపడుతున్నాం అని సనాతన ధర్మం కాపాడటం కోసం రాష్ట్రంలో పనిచేస్తున్న విశ్వకర్మ ధర్మపీఠంను జిల్లాల వ్యాప్తంగా ఏర్పాటు చేస్తూ విశ్వబ్రాహ్మణ జాతి సత్



సంప్రదాయాన్ని కాపాడుతున్నామని,ఆ కోవలోనే ఈ రోజు జిల్లా నాయకులు విశ్వనాథుల పాపా చారి,బ్రహ్మశ్రీ విజయగిరి సదానందాచారి ఆలోచన మేరకు జిల్లాకమిటీ సూచన మేరకు నాగరకమిటి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం ఏర్పాటు చేయటం జరిగిందని అందులో తాను పాల్గొనటం చాలా ఆనందంగా ఉందన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న మరో అతిథి అద్దంకి నాగేశ్వర రావు మాట్లాడుతూ జిల్లాలో,నగరంలో ఈ కార్యక్రమతో పాటు సంవత్సరంలో అనేక కార్యక్రమాలు చేపడుతూ సంఘ అభివృద్ధికి పాటుపడుతూ,సంఘీయుల మన్ననలను పొందుతున్నామని తెలిపారు.భవిష్యత్తులో జిల్లాలో,నగరంలో ఉన్న విశ్వబ్రాహ్మణ జాతీయులు సంఘ నిర్మాణంలో పాల్గొని సంఘం అభివృద్ధికి తమవంతు సహాయ సహకారాలను అందించాలని కోరుతూ ఈ కార్యక్రమాన్ని నిర్వహించి దిగ్విజయం గావించిన సంఘం నగర కమిటీ అధ్యక్షుడు గౌరోజు వసంత్ బాబు,జిల్లా ఉపాధ్యక్షులు విజయగిరి



సదానందా చారి,విశ్వనాదులపాపచారి మరియు వారితో పాటు శ్రమించిన నాయకులకు కృతజ్ఞతలు,ధన్యవాదాలు తెలియజేశారు. అనంతరం విశ్వబ్రాహ్మణ ఉపాధ్యాయ,ఉపాద్యాయునిలను దుశ్శాలువలతో,సన్మానించి,జ్ఞాపికలతో సత్కరించారుఈ కార్యక్రమంలో సంఘ నాయకులు వెగ్గలం వెంకటేశ్వర్లు,కొనపర్తి రాజేశ్వర రావు,వేవ అధ్యక్షులు సురోజు సత్యనారాయణ,కన్నోజు సువర్ణప్రసాద్ ఖమ్మం నగర కార్పెంటర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు బాణాల వీరబ్రహ్మం చారి స్వర్ణకార సంఘం జిల్లా,నగర అధ్యక్షులు వెంకటేశ్వర్లు,కడలి పరబ్రహ్మం,సంఘం నగరనాయకులు గురుబ్రహ్మం,పమ్మి వెంకటేశ్వర్లు,సంఘం నగర ప్రధాన కార్యదర్శి దేశరాజు వెంకటేశ్వర్లు,కోశాధికారి నందిగామ వీరబ్రహ్మం చారి,నాగార్జునపు బ్రహ్మం,నేలకొండ వీరాచారి, మహిళా సంఘం జిల్లా అధ్యక్షురాలు శ్రీమతి గన్నోజు గోవిందమ్మ తది తరులు పాల్గొన్నారు.

# కొల్లూరు-1 - 2 డబుల్ బెడ్ రూమ్‌లలో పీడీ సందర్శన

**-లబ్ధిదారులకు 19 ప్రాథమిక సౌకర్యాల భరోసా**

పటాన్చెరు నియోజకవర్గం సెప్టెంబర్ 7 తెలంగాణ పత్రిక

జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు హౌసింగ్ కార్పొరేషన్ ప్రాజెక్ట్ డైరెక్టర్ (PD) కొల్లూరు-1 - 2 డబుల్ బెడ్ రూమ్‌లను సందర్శించి లబ్ధిదారులతో సమావేశమయ్యారు. వారి అవసరాలు, సమస్యలు తెలుసుకుని త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా లబ్ధిదారులకు 19 ప్రాథమిక సౌకర్యాలను కల్పించనున్నట్లు PD తెలిపారు. వీటిలో 108 అంబులెన్స్ సేవలు, 24-7 బస్తీదౌఖానా, అంకితభావంతో కూడిన సిబ్బందితో అర్బన్ PHC, రేషన్ షాపు, బస్సు సౌకర్యం, ప్రధాన రహదారిపై



వీధిదీపాలు, నివాసితుల సంక్షేమ సంఘం ఏర్పాటు, పోలీస్ అవుట్‌పోస్ట్, స్మశానవాటిక స్థల కేటాయింపు, మందిరం-మసీదు-చర్చి నిర్మాణం, గృహజ్యోతి 200 యూనిట్ల పథకం ప్రయోజనం, మొబైల్ టవర్లు, బ్యాంక్/ATM, అంగన్‌వాడీ, ఫైర్ స్టేషన్ వంటి సౌకర్యాలు ఉన్నాయి. "లబ్ధిదారులు



ఒంటరిగా లేరు, మేము వారితో ఉన్నాం" అని PD హామీ ఇచ్చారు. జిల్లా కలెక్టర్ మేడమ్ మరియు TSHCL MD గౌతమ్ సర్ ప్రతి 15 రోజులకు ఒకసారి ఈ సౌకర్యాల అమలు పురోగతిని సమీక్షిస్తున్నారని కూడా ఆయన తెలిపారు.

## వన్యప్రాణి సంరక్షణపై ఉన్నతాధికారుల పర్యటన



మణుగూరు సెప్టెంబర్ 7, తెలంగాణ పత్రిక:

మణుగూరులో వన్యప్రాణి సంరక్షణ, అటవీ అభివృద్ధి కార్యక్రమాలను పరిశీలించేందుకు తెలంగాణ రాష్ట్ర అటవీశాఖ ప్రిన్సిపల్ చీఫ్ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్స్ (పి సి సి ఎఫ్ ) సువర్ణ, చీఫ్ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్స్ (సి సి ఎఫ్) డా.బీమా నాయిక్, జిల్లా అటవీ అధికారి ఓ. కృష్ణగౌడ్ సహా మణుగూరు ఎఫ్ డి వో మక్సూద్ సహా అధికారులు పర్యటించారు. ఈ సందర్భంగా మణుగూరు వద్ద ఉన్న రథం గుట్ట అర్బన్ పార్క్ అభివృద్ధి పనులు, పగిడేరు వేదిక వద్ద వేడి నీటి బోర్, సెకండ్ ఫారెస్ట్ బ్లాక్‌లో చేసిన ప్లాంటేషన్స్ ను అధికారులు పరిశీలించారు. తరువాత మణుగూరు సింగరేణి గెస్ట్ హౌస్‌లో జరిగిన సమావేశంలో పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు, సింగరేణి మణుగూరు ఏరియా జీఎం దుర్గం రాంచందర్ , స్థానిక ప్రజా ప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో వన్యప్రాణి సంరక్షణ, సింగరేణి ప్రాంతంలో జరుగుతున్న అటవీ అభివృద్ధి కార్యక్రమాలపై చర్చించారు. తరువాత మనబోతులపాడు అధికారులు ఎఫ్ ఎస్ ఓ , ఎఫ్ బి ఓ రెసిడెన్షియల్ క్యాంపస్ ను సందర్శించి పరిశీలించి ప్రారంభించారు . ఈ కార్యక్రమంలో ఎఫ్ ఆర్ ఓ పి. ఉపేంద్ర , డి వై .ఆర్ ఓ లు, ఎఫ్ ఎస్ ఓ పి.నాగరాజు, ధరావత్ ప్రసాద్ ఎఫ్ బి ఓ, మణుగూరు డివిజన్ సిబ్బంది పాల్గొన్నారు.

## రైతులు సబ్సిడీ యంత్ర పరికరాలను సద్వినియోగం చేసుకోగలరు ఇన్చార్జి ఎంపవో. మల్లారెడ్డి

నూతనకల్ సెప్టెంబర్ 7 (తెలంగాణ పత్రిక )

నూతనకల్ మండలంలోని రైతులు 2025-26 సంవత్సరమునకు గాను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా ఎస్సీ ఎస్టీ బీసీ మరియు అన్ని కులాల మహిళలకు 50 శాతం సబ్సిడీపై మరియు జనరల్ కేటగిరీకి చెందిన పురుష రైతులకు 40 శాతం సబ్సిడీపై ఇచ్చే వ్యవసాయ పరికరాలకు రేపటి నుండి అనగా 08-09-2025 వ తారీకు నుండి నూతనకల్ మండలం లోని 4 క్లస్టర్ల రైతు వేదికల పరిధిలోని ఆయా గ్రామాల రైతులు అందరూ దరఖాస్తు చేసుకోగలరని ఇన్చార్జి వ్యవసాయ విస్తరణ అధికారి మల్లారెడ్డి. తెలియ చేయడం జరిగింది నూతనకల్ మండలానికి ఈ క్రింద చూపిన వ్యవసాయ పరికరాలు సబ్సిడీపై వారి వారి కులాల ప్రాతిపదికన తెలంగాణ ప్రభుత్వం వారు కేటాయించడం జరిగింది 1. చేతితో లేదా బ్యాటరీతో నడిచే స్ప్రేయర్లు మొత్తం182 కలవు అందులో (SC 29, ST 17, Gen 136)2. తైవాన్ పవర్ స్ప్రేయర్లు మొత్తం 28 కలవు(Gen 20, SC 5, ST 3) 3. ట్రాక్టర్ తో నడిచే రోటవేటర్లు 8 కలవు అందులో ( Gen 6, SC 1, ST 1) 4. ట్రాక్టర్ తో విత్తనాలు మరియు ఎరువులు విత్తు పరికరాలు మొత్తం 2(Gen 2)5. ట్రాక్టర్ తో నడిచే డిస్క్ హేరో, MB ప్లవ్, కల్టివేటర్లు, కేజ్ వీల్స్, మరియు రోటో పడ్లర్ లు మొత్తం 12 కలవు (GEN 9, SC2, ST1), 6.బండు ఫార్మ్ ఇంప్లిమెంట్స్ మొత్తం 1 కలవు (Gen 1), పవర్ విడర్లు మొత్తం 1 కలవు, (Gen 1), 7.బ్రష్ కట్టర్లు మొత్తం 02 కలవు (Gen 2), 8.పవర్ టిల్లర్లు మొత్తం 01 కలవు (Gen 01 ), 9.మొక్కజొన్న కంకులు వలుచు యంత్రములు మొత్తము 01 కలవు

# మద్యం మత్తులో పోలీసులపై యువకుల దురుసు ప్రవర్తన

జగిత్యాల జిల్లా(తెలంగాణ పత్రిక) సెప్టెంబర్ 7

జగిత్యాల పట్టణంలోని టి ఆర్ నగర్ లో వినాయక నిమజ్జన శోభాయాత్ర డ్యూటీలో ఉన్న పోలీసులతో కొంతమంది యువకుల వాగ్వాదం జరిగింది. డ్యూటీలో ఉన్న పోలీసులతో కొంతమంది యువకులు కావాలని రెచ్చగొట్టగా పోలీసులు వారి విధుల్లో భాగంగా ప్రవర్తించాల్సి వచ్చింది.ఈ సందర్భంలో టి ఆర్ నగర్ కు చెందిన యువకుల సమూహంలోని కొంతమంది పోలీసులపై దాడి చేయడానికి ముందుకు రాగా పోలీసులు వారి విధుల్లో భాగంగా అడ్డుకోవడం జరిగింది.ఈ క్రమంలో పోలీసులపై దాడి చేస్తున్న యువకులను కొంతమంది కాలనీవాసులు అడ్డుకోబోగా కాలనీ వాసుల మీద కూడా ఆ యువకులు దురుసుగా ప్రవర్తించారని కాలనీ వాసులు తెలిపారు. పోలీసుల మీద దురుసుగా ప్రవర్తించిన ఆ యువకుల మీద ఇప్పటికే పోలీస్ స్టేషన్లో కేసులు నమోదై ఉన్నాయని వారిని తగిన విధంగా శిక్షించాలని టి ఆర్ నగర్ కు చెందిన కాలనీవాసులు కోరుతున్నారు.

## డ్యూటీలో ఉన్న కానిస్టేబుల్ పై దాడి అమానుషం.

**- కానిస్టేబుల్ పై దాడి చేసిన వారిని శిక్షించాలి -**

కోదాడ : సెప్టెంబర్ 07 (తెలంగాణ పత్రిక )



కోదాడ టౌన్ పోలీస్ స్టేషన్ లో కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్న ఓరుగంటి నరేష్ గౌడ్ పై కొందరు దుండగులు దాడి చేసి తీవ్రంగా గాయపరచరడాన్ని కోదాడ డివిజన్ గౌడ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు మండవ ఉపేందర్ ప్రధాన కార్యదర్శి కొండా శ్రీనివాసరావు తీవ్రంగా ఖండించారు. ఆదివారం స్థానిక ప్రైవేట్ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న నరేష్ ని పరామర్శించి దాడి ఏ విధంగా జరిగిందో అడిగి తెలుసుకున్నారు.ఇట్టి చర్య హేయమైనదని బాధితునకు వెంటనే న్యాయం చేయాలని సంబంధిత అధికారులను కోరారు. దాడికి పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.

PDF created with pdfFactory Pro trial version pdffactory.com

## రాజారెడ్డిని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే



ముధోల్,07సెప్టెంబర్(తెలంగాణ పత్రిక)

మండలంలోని ఎడ్ బిడ్ గ్రామానికి చెందిన రాజారెడ్డిని ముధోల్ మాజీ ఎమ్మెల్యే గడ్డిగారి విట్టల్ రెడ్డి ఆదివారం పరామర్శించారు. రాజారెడ్డి ఇటీవల అనారోగ్యానికి గురికావడంతో విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే వారి నివాసానికి వెళ్లి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఆరోగ్యం పట్ల శ్రద్ధ తీసుకోవాలని తెలియజేశారు. మాజీ ఎమ్మెల్యే వెంట మాజీ ఎంపీపీ అఫ్రోజ్ ఖాన్, పీఏసిఎస్ మాజీ చైర్మన్ సురేందర్ రెడ్డి,మాజీ వైస్ ఎంపీపీ రవీందర్ రెడ్డి, కో అప్షన్ సభ్యులు మగ్దూమ్, మాజీ ఎంపీటీసీ శ్రీనివాస్ గౌడ్,విఠల్ రెడ్డి, కార్యకర్తలు పొలాస సుధాకర్, పోశెట్టి తోపాటు తదితరులున్నారు.

## ఎక్కడి చెత్త అక్కడే ఆరుట్లలో పడకేసిన పారిశుధ్యం



మంచాల సెప్టెంబర్ 07 (తెలంగాణ పత్రిక):-

మంచాల మండలం మేజర్ గ్రామపంచాయతీ ఆరుట్లలో ఎక్కడ చూసినా డంపింగ్ యార్డ్ ని తలపిస్తుంది.వర్షాకాలం విష జ్వరాలు ప్రబలే అవకాశం ఉంది.చెత్త ఎరి వేతలో గ్రామపంచాయతీ అధికారులు విఫలమయ్యారని గ్రామస్తులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.ఎప్పటికప్పుడు చెత్తను ఏరివేసి గ్రామంలోని రోడ్లను శుభ్రపరచాలని స్థానికులు కోరుతున్నారు.ఆరుట్ల గ్రామంలో రెండు సంవత్సరాల నుంచి దోమల నివారణ చర్యలు లేవని గ్రామస్తులు చెబుతున్నారు.మేజర్ గ్రామపంచాయతీ అయిన ఆరుట్లలోనే ఇలా ఉంటే మండలంలోని కొన్ని తండాల పరిస్థితి ఏంటని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

## యునైటెడ్ ముస్లిమ్స్ కోదాడ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం

-యునైటెడ్ ముస్లిమ్స్ కోదాడ సేవలు అభినందనీయం -



కోదాడ : సెప్టెంబర్ 07 (తెలంగాణ పత్రిక).

మీలాద్ ఉన్ నబి సందర్భంగా ఆదివారం కోదాడ పట్టణంలోని చిన్న పీర్ల కొట్టం ముస్లిం బజార్ చోట ఆషర్ ఖాన నందు తల సేమియా పిల్లలకు యునైటెడ్ ముస్లిమ్స్ కోదాడ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ రక్తదానం శిబిరంలో స్వచ్ఛందంగా 100 మంది రక్తదానం చేయడం జరిగింది. ఈ రక్తదానాన్ని ఖమ్మంలోని నోవా కేర్ బ్లడ్ బ్యాంక్ వారికి అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో యునైటెడ్ ముస్లిమ్స్ కోదాడ సభ్యులు మరియు పెద్దలు యువకులు పాల్గొన్నారు.

## డాక్టర్ మట్టా దయానంద్ పరామర్శలు

(సత్తుపల్లి, సెప్టెంబర్ 07 తెలంగాణ పత్రిక)



తిరువూరు నియోజకవర్గం, కోర్లమండ గ్రామంలో మంత్రి సీతక్క ముఖ్య అనుచరులు జాలిపర్తి గోపి బంధువులు మావయ్య కీ " శే " లు జువ్వా శేషగిరి పార్దివదేహానికి రాష్ట్ర కాంగ్రెస్ సీనియర్ నాయకులు టైగర్ డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ పూలమాల వేసి నివాళులు అర్పించి, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమం లో సీనియర్ నాయకులు ఇమ్మనేని ప్రసాద్ రావు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, యూత్ నాయకులు,గ్రామస్తులు పాల్గొన్నారు.

# మహాత్మ జ్యోతిరావు పూలే గురుకుల పాఠశాలలో ఆకస్మిక తనిఖీ చేసిన

## మంత్రుల పొన్నం ప్రభాకర్ ,వాకిటి శ్రీహరి







-విద్యార్థినులతో ముచ్చటించి వారి సమస్యలు అడిగి తెలుసుకున్న మంత్రులు

కామారెడ్డి ,సెప్టెంబర్ 7,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి జిల్లా బిక్కనూరు మండలం జంగంపల్లి పరిధిలోగల జ్యోతిరావు పూలే గురుకుల మహిళా పాఠశాలను రాష్ట్ర మంత్రులు ఆదివారం ఆకస్మికంగా పర్యటించారు ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందించాలని,విధిగా మెనూ పాటించాలని సూచించిన మంత్రులు. పాఠశాలలో బుష్ క్లియర్ చేయాలని సూచించారు. విద్యార్థులకు పాఠ్యప్రణాళిక ఎక్కడి వరకు పూర్తయింది అడిగి తెలుసుకున్నారు. ప్రతి ఒక్కరు లక్ష్యాన్ని నిర్దేశించుకోనీ విజయం దిశగా సాగాలని సూచించారు. విద్యార్థినులు మారుతున్న కాలానికి అనుగుణంగా అన్ని రంగాల్లో నైపుణ్యాలు నేర్చుకోవాలని ,క్రీడల్లో రాణించాలని సూచించారు. విద్యార్థులకు విధిగా వైద్య పరీక్షలు నిర్వహించాలని ఆదేశించారు.

# 9న వరంగల్ లో జరిగే లంబాడీల శాంతి ర్యాలీని జయప్రదం చేయండి

-లంబాడీల జాయింట్ యాక్షన్ కమిటీ పిలుపు

దేవరుప్పుల, సెప్టెంబర్ 7 (తెలంగాణ పత్రిక):

ఈనెల తొమ్మిదిన ఉమ్మడి వరంగల్ జిల్లా కేంద్రంలో పదివేల మందితో లంబాడీల శాంతి ర్యాలీ నిర్వహించనున్నట్టు లంబాడి జేఏసీ రాష్ట్ర నాయకులు బానోత్ మహేందర్ నాయక్, భూక్య శ్రీను నాయక్ వెల్లడించారు. ఆదివారం దేవరుప్పులలో లంబాడీల జాయింట్ యాక్షన్ కమిటీ నాయకులు ధరావత్ రామ్ సింగ్ నాయక్ ఆధ్వర్యంలో జరిగిన సమావేశానికి వారు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు, మాజీ ఎంపీ సోయం బాబురావు ఇంకా కొంతమంది ఆదివాసి నాయకులు, లంబాడీలను ఎస్టి జాబితా నుండి తొలగించాలని సుప్రీంకోర్టులో పిటిషన్ వేశారని, దానిని వారు తప్పుపట్టారు. భారత రాజ్యాంగం ఎస్టిల



రిజర్వేషన్ ను ఆర్టికల్ 342 ప్రకారమే లంబాడి జాతిని ఎస్టీ జాబితాలో చేర్పించడం జరిగిందన్నారు.తెలివిలేని తెల్లం వెంకట్రావు, సోయి లేని సోయం బాబురావు ఆరోపణలు నిజం కాదని, లంబాడి జాతి మనోభావాలను దెబ్బతీసే విధంగా ఉన్నదని ఆగ్రహం వ్యక్తం చేశారు. లంబాడి, కోయ జాతుల మధ్య విభేదాలు సృష్టిస్తున్నారని వారు వెల్లడించారు. ఈనెల 9న ఉమ్మడి వరంగల్ జిల్లా కేంద్రంలో లంబాడీల శాంతి ర్యాలీ 10 వేల మంది లంబాడీలతో నిర్వహించ నున్న భారీ ర్యాలీకి పాలకుర్తి నియోజకవర్గం నుండి లంబాడీలు భారీ సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో లంబాడిల జాయింట్ యాక్షన్ కమిటీ ఉమ్మడి జిల్లా ఉద్యోగస్తుల కో కన్వీనర్ ధరావత్ కిషన్ నాయక్, పాలకుర్తి నియోజవర్గ కన్వీనర్ ధరావత్ జై సింగ్ నాయక్, ఎల్ హెచ్ పి ఎస్ జిల్లా అధ్యక్షులు గుగులోతు వీరేష్ నాయక్, లాకావత్ నాగరాజు నాయక్, బానోతు రాజన్న నాయక్, ధరావత్ గణేష్ నాయక్, ధరవాత్ మహేష్ నాయక్, మాలోత్ కాల్ రామ్ నాయక్, బానోత్ నవీన్ నాయక్, లకావత్ లాలు నాయక్, బానోత్ జహీందర్ నాయక్, జాటోత్ ఆనంద్ నాయక్, బానోత్ రవి, భూక్యా మంగ్య నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన గ్రామాలలో రహదారుల నిర్మాణం

-అటవీశాఖ అధికారులు అనుమతులు ఇవ్వాలి.

-పిసిసిఫ్ సువర్ణ కి వినతిపత్రం అందజేసిన ఎమ్మెల్యే పాయం .

మణుగూరు సెప్టెంబర్ 7, తెలంగాణ పత్రిక.

మణుగూరులో పర్యటించిన ప్రిన్సిపల్ చీఫ్ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్స్ (పీ సి సి ఎఫ్ )సువర్ణ ని మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం అందజేయడం జరిగిందని ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు తెలిపారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆదివారం ఏర్పాటుచేసిన విలేఖరుల సమావేశంలో ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు హాజరై ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పినపాక నియోజకవర్గంలోని అన్ని మండలలలో పలు గ్రామాలు, పంచాయతీలు, ముఖ్యంగా గిరిజన ప్రాంతాలు రహదారులు లేక రవాణా సౌకర్యాల విషయంలో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. విద్య, వైద్యం, మార్కెట్ వంటి సదుపాయాలను చేరుకోవడం చాలా కష్టంగా మారింది. ఈ క్రమంలో క్రింది రహదారుల నిర్మాణానికి ప్రభుత్వం నిధులు కేటాయించినప్పటికీ ఫారెస్ట్ అనుమతులు రాక గిరిజన ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు.ఏజెన్సీ ప్రాంతమైన పినపాక నియోజకవర్గం లో చాలా గిరిజన గ్రామాలు రహదారులు లేక అభివృద్ధికి నోచుకోవడం లేదని, రహదారుల నిర్మాణానికి ఫారెస్ట్ అనుమతులు మంజూరు చేయాలని పి సి సి ఎఫ్ సువర్ణ ని



కోరడం జరిగిందని తెలిపారు.

ప్రతిపాదించిన రహదారుల జాబితా:

ఆళ్లపల్లి మండలంలో

1. ఆళ్లపల్లి నుండి వెంకటాపురం వరకు బీటీ రోడ్
2. కిచ్చనపల్లి నుండి రాఘవాపురం వరకు బీటీ రోడ్. 3.ఆర్ అండ్ బి రోడ్డు ముత్తాపురం నుండి పెద్ద తొగు వరకు బీ టీ రోడ్డు. కరకగూడెం మండలం
4. బట్టుపల్లి నుండి మామ కన్ను వరకు బీ టీ రోడ్డు.
5.వీరాపురం నుండి గుండాల వరకు బీ టీ రోడ్డు,
6.సాయన్నపల్లి నుండి అడవిరామారం వరకు బీ టీ రోడ్. 7.బుద్ధారం నుండి లక్ష్మీనరసింహస్వామి టెంపుల్ వరకు బీ టీ రోడ్. 8. మర్కోడ్ నుండి అడవిరామారం వరకు బీ టీ రోడ్.మణుగూరు మండలంలో, 9.మణుగూరు మండలంలోని పివి కాలనీ నుండి లింగమంతుల జాతర ప్రదేశానికి బీ టీ రోడ్డు, 10.పగిడేరు నుండి సమ్మక్క సారలమ్మ టెంపుల్ విప్పలగుంపు వరకు బీ టీ రోడ్11.యుపిఎస్ కూనవరం నుండి ఏనీక సర్వయ్య గుంపు వరకు బీటీ రోడ్. 12.రైల్వే స్టేషన్



మణుగూరు నుండి రాయన్నపేట వరకు బీ టీ రోడ్అశ్వాపురం మండలం 13.ఎలకలగూడెం నుండి మణుబోతులపాడు వరకు బీ టీ రోడ్14. గొందిగూడెం నుండి మణుబోతులపాడు వరకు బీ టీ రోడ్. 15.వెంకటాపురం నుండి మామిళ్ల వాయి వరకు బీ టీ రోడ్.బూర్గంపాడు మండలం లో16.బూర్గంపాడు మండలంలోని నకిరేపేట నుండి ఉప్పుసాక వరకు బీ టీ రోడ్ 17.ఆర్ అండ్ బి రోడ్ నుండి చెరువు సింగారం వరకు బీ టీ రోడ్.పినపాక మండలం లో 18.రెడ్డిగూడెం నుండి ఆర్ అండ్ బి రోడ్ వరకు బీ టీ రోడ్,19.అమరారం నుండి తిర్లాపురం బీ టీ రోడ్. 20.ఆర్ అండ్ బి రోడ్ గొట్టెల్లా నుండి ఎచ్చిరెడ్డిపల్లి వరకు బీ టీ రోడ్డు నిర్మాణాల కొరకు ఫారెస్ట్ అధికారుల అనుమతులు మంజూరు కోసం పి సి సి ఎఫ్ సువర్ణ కి ఈ సందర్భంగా వినతి పత్రం అందచేయడం జరిగిందని తెలిపారు.

# అన్నదానం ఎంతో పవిత్రమైనది వినాయకునికి ఎంతో ఇష్టమైనది

-రాష్ట్ర మార్కెఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల

కొత్తగూడెం ఆర్ సి సెప్టెంబర్ 7 (తెలంగాణ పత్రిక )

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా. అన్నదానం ఎంతో పవిత్రమైనదని, ఆదిదేవుడు వినాయకునికి ఎంతో ఇష్టమైనదని,రాష్ట్ర మార్కెఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంస్,మాజీ చైర్మన్, పాల్వంచ సొసైటీ అధ్యక్షులు కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. గణపతి నవరాత్రి మహోత్సవాలలో భాగంగా గణేష్ నిమర్జనం అనంతరం పాల్వంచ పట్టణ పరిధిలోని,రాహుల్ గాంధీ నగర్ లో అన్నసంతర్పణ,చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న కొత్వాల,మాట్లాడుతూ సమాజంలోని ప్రతి ఒక్కరు ఎదో విధంగా ప్రక్క మనిషికి సాయం చేయాలనీ అన్నారు.



ఈ సందర్భంగా కాలనీ వాసులు కొత్వాల, ను శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమాల్లో ఉత్సవాల నిర్వాహకులు పొందూరి నర్సింహారావు, కర్నాటి వేణు, కట్టా రాంబాబు, పొందూరి వెంకట్, రఘుపతి రాజు, పల్నాటి



సాయిబాబు, బూచి శ్రీనివాసరావు, మన్నెం వెంకన్న, గజ్జి శ్రీను, కొల్లి బాలకృష్ణ రెడ్డి, బొల్లం మధుసూదన్ రావు, పోతనసెట్టి వీరబ్రహ్మ, కాపా రమేష్, పాల్వంచ సొసైటీ డైరెక్టర్ ఎర్రంశెట్టి మధు, లక్ష్మణ్, కొప్పరపు రాము, తిరుమల రమేష్, తదితరులు పాల్గొన్నారు.

PDF created with pdfFactory Pro trial version pdffactory.com

# కొండగట్టులో 32. వ గిరి ప్రదక్షణమహోత్సవం






-శ్రీ రామదాసి శ్రేయాన్స్ ఆత్మారాం మహారాజ్

కొడిమ్యాల సెప్టెంబర్ 07.. తెలంగాణ పత్రిక:

మల్యాల మండలం ముత్యంపేట గ్రామం తెలంగాణలోని ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీ కొండగట్టు గిరి ప్రదక్షణ దిగ్విజయంగా ఆదివారం పౌర్ణమి రోజున ఉదయం 6–30గంటలకు శ్రీ సురేష్ ఆత్మరామ్ మహారాజ్ కుమారుడు శ్రీ రామదాసి శ్రేయాన్స్ ఆత్మరామ్ మహారాజ్ చిలుకూరు బాలాజీ దేవాలయం శివాలయ ప్రధాన అర్చకులు అధ్వర్యంలో కొండగట్టు గిరిప్రదక్షిణ 32.వ సారి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని శ్రీసీతారామ, లక్ష్మణసహిత హనుమంతుని పరిపూర్ణనుగ్రహంతో. సకలదేవతల ఆశీర్వాదాలతో కొండగట్టు ఆంజనేయస్వామి గిరి ప్రదక్షిణలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. 32.వ గిరి ప్రదక్షిణలో పాల్గొన్న భక్తులకు వచ్చే గిరి ప్రదక్షిణలో భక్తుల సంఖ్య పెంచాలని సురేష్ ఆత్మరామ్ ఆధ్వర్యంలో తెలియజేశారు. వారు మాట్లాడుతూ గిరిప్రదక్షిణ చేసినవారికి భూప్రదక్షణ చేసిన పుణ్యము లభిస్తుంది. సకల కార్యాలు సిద్ధిస్తాయి. భగవంతుని కృపకు పాత్రులౌతారు. మన ఆత్మలోనే పరమాత్మను స్మరిస్తూ మన చుట్టు మనం తిరుగుతూ చేసేదే ఆత్మ ప్రదక్షిణ. మూలవిరాట్ చుట్టు తిరుగుతే అది ప్రాకార ప్రదక్షణ అవుతుంది. ఇందులోనే పాద ప్రదక్షణ కూడా ఉంటుంది. అంటే పాదానికి పాదాన్ని ఆనిస్తూ అడుగులో అడుగు వేస్తూ చేస్తారు. శిఖరం చుట్టూ తిరగడాన్ని గిరిప్రదక్షిణ అంటారు ఒక్కసారి గిరిప్రదక్షిణ చేస్తే కోటి సార్లు ఆత్మప్రదక్షిణ, కోటిసార్లు మూలవిరాట్ చుట్టు ప్రదక్షణ, కోటిసార్లు అంగప్రదక్షిణ చేసిన ఫలితం లభిస్తుంది ఈ పౌర్ణమి ఆదివారం 32 వ గిరిప్రదక్షిణ కార్యక్రమం స్వామివారి కృపతో పూర్తి చేసిన్నట్లు చిలుకూరు బాలాజీ శివాలయం అర్చకులు సురేష్ ఆత్మారాం మహారాజ్ కుమారుడు శ్రీ రామదాసి శ్రేయాన్స్ తెలిపారు. దిగువ కొండగట్టు ఆంజనేయ = స్వామి ఆశీస్సులతో ఎంతో భక్తి శ్రద్దలతో దేవతామూర్తులని స్మరించుకొని స్వామివారి పారాయణం భజనలు కీర్తనలు చేసుకుంటూ ప్రారంభించి దిగ్విజయంగా గిరి ప్రదక్షణను పూర్తి చేశారు.గిరి ప్రదక్షణ చెస్తే స్వామివారు ఏదో ఇస్తారని ఆశిస్తూ అని కాకుండా ధర్మం కోసం దేవాలయాల పరిరక్షణ కోసం దేశం కోసం చేస్తున్నట్లు తెలిపారు. వివిధ ప్రాంతాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొంటున్నారని తెలిపారు.

# అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కి వినతి పత్రం అందజేసిన మాజీ మంత్రి జీవన్ రెడ్డి

జగిత్యాల పట్టణం (తెలంగాణ పత్రిక) సెప్టెంబర్ 7

జగిత్యాల జిల్లా కేంద్రంలో ఇందిరా భవన్ కి విచ్చేసిన ఎస్సి,ఎస్టీ , మైనార్టీ,వికలాంగుల శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కి స్వాగతం పలికారు.మాజీ మంత్రి వర్యులు తాటిపర్తి జీవన్ రెడ్డి కాంగ్రెస్ నాయకులు.పట్టణ కాంగ్రెస్ పార్టీ పక్షాన వినతిపత్రం అందజేశారు.జగిత్యాల పట్టణానికి చెందిన ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వం 2008 లో ఇళ్లులేని నిరుపేదలను గుర్తించి నూకపల్లి రెవెన్యూ పరిధిలో దాదాపు 100 చదరపు గజాలలో కేటాయింపు చేసిన ఇందిరమ్మ గృహ నిర్మాణం ఆర్థిక ఇబ్బందితో మధ్యంతరం గా నిలిచిపోయాయి 2014 లో ఏర్పడిన టీఆర్ఎస్ ప్రభుత్వం మంజూరు అయినటువంటి దాదాపు 2000 వరకు ఉన్నటువంటి ఓపెన్ ప్లాట్స్ తోపాటు ఇతర యధాస్థితిలో ఉన్న ఇండ్ల నిర్మాణాలను తొలగించి డబల్ బెడ్రూమ్ ఇళ్ల నిర్మాణాలు చేపట్టడం జరిగింది.ఆగస్టు 4 వ తేది రోజున ప్రజావాణిలో స్వయంగా కలెక్టర్ మా దృష్టికి వచ్చినవి లిస్ట్ ఇచ్చి



వెరిఫికేషన్ చేయాలని కోరడం జరిగింది.ఇంత వరకు మున్సిపల్ ఆఫీస్ కానీ రెవెన్యూ ఆఫీస్ కి కానీ వెరిఫికేషన్ కోసం పంపడం జరగలేదు.తక్షణమే కలెక్టర్ తో మాట్లాడి వెరిఫికేషన్ చేసి అర్హులకు ఇండ్లను కేటాయించేలా చర్యలు తీసుకోవాలి అని అన్నారు.పట్టణ కాంగ్రెస్ పార్టీ తరుపున కోరేది ఒక్కటే వెరిఫికేషన్ చేసి అర్హులకు ఇండ్లను కేటాయించాలి. గతంలో కేటాయించిన డబల్ బెడ్రూమ్ ఇండ్లలో కూడా సుమారు 1000 కి పైగా కాలిగా ఉన్నాయి. గత ప్రభుత్వం డబల్ బెడ్రూమ్ ఇండ్లను పంపిణీ చేసిన వాటికి మౌలిక సదుపాయాలు కల్పించలేక పోయింది.కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తదుపరి ముఖ్యమంత్రితో మాట్లాడి మౌలిక సదుపాయాల కోసం నిధులు మంజూరు చేయించడం జరిగింది.2 సంవత్సరాలు అవుతున్న డబల్ బెడ్రూమ్ లో నివసించని వారి అనర్హులుగా గుర్తించి అర్హులకు డబల్ బెడ్రూమ్ కేటాయించాలి.అంతేకాకుండా గతంలో కాంగ్రెస్ పార్టీ కేటాయించిన ఇందిరమ్మ ఇండ్లు వివిధ స్థాయిలో నిలిచిపోయిన వాటికి ముఖ్యమంత్రిని నిధులు కోరగానే 52 కోట్ల రూపాయలు మంజూరు చేశారు.వివిధ స్థాయిలో నిలిచిపోయిన 1611 ఇందిరమ్మ ఇంటి గృహాల ప్రక్రియను వేగవంతం చేసి లబ్ధిదారులకు ఇంటివారిని చేయాలని కోరారు.మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ వెంటనే కలెక్టర్ గారికి అర్హులైన వారికి ప్రాధాన్యత ఇవ్వాలని వెరిఫికేషన్ చేయాలని సూచించారు.సానుకూలంగా స్పందించిన కలెక్టర్ త్వరలోనే వెరిఫికేషన్ చేస్తాం అని తెలిపారు.1611 ఇంటి నిర్మాణ ప్రక్రియ వేగవంతం చేస్తామని తెలిపారు

# 15న కామారెడ్డి బిసి డిక్లరేషన్ విజయోత్సవ సభ

-పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్

కామారెడ్డి , సెప్టెంబర్ 7,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

ఈనెల 15వ తేదీన కామారెడ్డి సభతో బీజేపీ భరతం పడతామని పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ అన్నారు కామారెడ్డి జిల్లా కేంద్రంలోని ఆదివారం శుభం ఫంక్షన్ హాల్ లో కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ హాజరయ్యారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కింది స్థాయి కార్యకర్తలు కష్టపడితేనే ఈరోజు మేము కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి కారణం అన్నారు. బీసీలకు న్యాయం చేయాలని ఉద్దేశంతో విద్యా ఉపాధి, స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం వాటా ఇవ్వాలని నిర్ణయించామన్నారు. అసెంబ్లీలో బీసీ



బిల్లును ఆమోదం పంపి గవర్నర్ కి పంపించామని వివరించారు. కేంద్ర ప్రభుత్వం అడ్డంకుల వల్లనే బీసీ బిల్లు ఆమోదం చేయకుండా ఆపుతున్నారని అన్నారు. బీసీ బిల్లు కోసం బిజెపి ప్రభుత్వంపై పోరాటం చేయడానికి సిద్ధంగా ఉన్నామని తెలిపారు మాటల్లో కాదు.. చేతల్లో చూపించు బండి సంజయ్ కి మహేశ్ గౌడ్ సంచలన సవాల్ రెండు లక్షల మందితో భారీ బహిరంగ సభ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూరెండు లక్షల మందితో భారీ బహిరంగ సభ ఏర్పాటు చేసి సభ ద్వారా బిజెపి పై పోరాటం చేస్తామని, ఆనాడు రాష్ట్ర అధ్యక్షులుగా కామారెడ్డి నియోజకవర్గం నుండి పోటీచేసిన రేవంత్ రెడ్డి బీసీ డిక్లరేషన్ సభ కామారెడ్డి లోని ఏర్పాటు చేశారన్నారు. ఇప్పుడు అదే కామారెడ్డి లో బీసీ డిక్లరేషన్ బీసీలకు స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్ అమలుకై బిజెపి పార్టీపై పోరాటం చేయడానికి సిద్ధంగా ఉన్నామని తెలిపారు. మంత్రి సీతక్క మాట్లాడుతూ కామారెడ్డి లో ఈనెల 15వ తేదీన బీసీ బిల్లు అమలుకై బహిరంగ సభ ఏర్పాటు చేసి బిజెపి ప్రభుత్వం పై ఒత్తిడి తీసుకురావాలని ఆయన సూచించారు.

# శ్రీలంక కాలనీలో రాష్ట్ర స్థాయి ఉత్తమ ఉపాధ్యాయుడికి ఘన సన్మానం

జన్నారం బోజనపు సురేందర్ సెప్టెంబర్ 7 (తెలంగాణ పత్రిక)

జన్నారం మండలంలోని కిష్టాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన ఆంగ్ల ఉపాధ్యాయుడు దాముక కమలాకర్ రాష్ట్ర స్థాయి ఉత్తమ ఉపాధ్యాయుడు అవార్డును జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా హైదరాబాదులో ఆయన విద్యాశాఖ ఉన్నతాధికారుల నుంచి అవార్డును స్వీకరించిన విషయం తెలిసిందే.ఆదివారం మండలంలోని శ్రీలంక కాలనీ వాసులు దాముక కమలాకర్ ను ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా కాలనీవాసులు మాట్లాడుతూ పేద విద్యార్థులకు నాణ్యమైన విద్యనందించి, వారిని ఉన్నతమైన స్థానాలకు చేర్చడంలో ఆయన కృషిని, విద్యా రంగానికి ఆయన చేసిన సేవలను, కిష్టాపూర్ జడ్పీ ఉన్నత పాఠశాలకు



రాష్ట్రస్థాయి గుర్తింపు తీసుకురావడంలో ఆయన పాత్రను కాలనీవాసులు ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు, తదితరులు పాల్గొన్నారు.

## పలు కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే



సత్తుపల్లి, సెప్టెంబర్ 07 (తెలంగాణ పత్రిక)

సత్తుపల్లి పట్టణం, బైపాస్ రోడ్ లో ఇటీవల మరణించిన కీ" శే " లు బెజవాడ గాంధీ కుటుంబ సభ్యులను ఆదివారం ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ కలుసుకొని, వారి మృతి పట్ల ప్రగాఢ సానుభూతి తెలిపారు. అలాగే బైపాస్ రోడ్ లోఇటీవల మరణించిన అల్తాఫ్ కుటుంబ సభ్యులను కలుసుకొని, వారిని పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమం లో సత్తుపల్లి ఎఎంసి చైర్మన్ దోమ ఆనంద్ బాబు, సత్తుపల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాదె చెన్నారావు, మాజీ కౌన్సిలర్స్, సీనియర్ నాయకులు కమల్ పాషా, సుధీర్,సుజాత,హరిక, సత్తుపల్లి పట్టణ,మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, యూత్ నాయకులు పాల్గొన్నారు.

# కన్నుల పండుగగా చండీశ్వర్ యూత్ గణేష్ నిమజ్జనం

-ఆరుట్లలో ఒగ్గు కళాకారుల విన్యాసాలతో నిమజ్జన ఉత్సవాలు

-లడ్డు వేలంలో రూ.82 వేలు మొదటి లడ్డు,రూ.41 వేలు రెండవ లడ్డు

మంచాల సెప్టెంబర్ 07 (తెలంగాణ పత్రిక):-

మంచాల మండల పరిధిలోని ఆరుట్ల గ్రామానికి చెందిన చండీశ్వర్ యూత్ వినాయక నిమజ్జన ఉత్సవాలు ఘనంగా జరిగాయి.తెలంగాణ సంప్రదాయ ఒగ్గు కళాకారులు సంప్రదాయ వేషాధారణతో విన్యాసాలతో కళాకారుల ఆట పాటలతో జనాలను అలరించారు.లడ్డు వేలంపాటలో మొదటి లడ్డును రూ 82 వేలు రావుల బీరప్ప తీసుకోగా రెండవ లడ్డు 41 వేలు చింతం బుచ్చయ్య తీసుకున్నారు.ఉత్సవాలను తిలకించడానికి ప్రజలు వేలాదిగా తరలి రావడంతో ప్రధాన రోడ్లు స్థంభించాయి.



## నూతన పామాయిల్ ఫ్యాక్టరీ నిర్మాణ పనులు పరిశీలించిన మట్టా దయానంద్



వేంసూరు, సెప్టెంబర్ 07 (తెలంగాణ పత్రిక)

వేంసూరు మండలం – కల్లూరుగూడెం గ్రామం లో నూతన పామాయిల్ ఫ్యాక్టరీ నిర్మాణ పనులను రాష్ట్ర కాంగ్రెస్ సీనియర్ నాయకులు అభివృద్ధి ప్రదాత టైగర్ డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ ఆదివారం పరిశీలించారు. అనంతరం ఫ్యాక్టరీ కాంట్రాక్టర్ తో మరియు ఇంజనీర్ తో మరియు సంబంధిత అధికారులతో నిర్మాణం పనులు వివరాలు తెలుసుకున్నారు. కాంట్రాక్టర్ తో కల్లూరుగూడెం మరియు చుట్టూ ప్రక్కల గ్రామాల వారికే రోజు వారి పని ఉపాధి కల్పించాలి అని సూచించారు మట్టా దయానంద్ విజయ్ కుమార్. ఈ కార్యక్రమం లో వేంసూరు మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చంద్రశేఖర్ రెడ్డి, సీనియర్ నాయకులు ఇమ్మనేని ప్రసాద్ రావు, వెంకటేశ్వరరావు, వేంసూరు మండలం కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, యూత్ నాయకులు పాల్గొన్నారు.

# దుళ్ల కొత్తూరు లో దశ దిన కర్మలో పాల్గొన్న తుమ్మల, మట్టా

వేంసూరు, సెప్టెంబర్ 07 (తెలంగాణ పత్రిక)

వేంసూరు మండలం, దుళ్ల కొత్తూరు గ్రామం లో పర్వతనేని అంజిబాబు అత్తగారు కీ " శే " లు కలపాల సీతమ్మ దశ దిన కర్మ కార్యక్రమం లో రాష్ట్ర మంత్రివర్యులు తుమ్మల



నాగేశ్వరరావు,రాష్ట్ర కాంగ్రెస్ సీనియర్ నాయకులు అభివృద్ధి ప్రదాత, టైగర్ డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ పాల్గొని, వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించి, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఈ కార్యక్రమం లో సత్తుపల్లి ఎఎంసి చైర్మన్ దోమ ఆనంద్ బాబు, వేంసూరు మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చంద్రశేఖర్ రెడ్డి, సీనియర్ నాయకులు ఇమ్మనేని ప్రసాద్ రావు, జెల్లి జగన్మోహన్ రావు, వేంసూరు మండలం మరియు దుళ్ల కొత్తూరు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, యూత్ నాయకులు,గ్రామస్తులు పాల్గొన్నారు.

PDF created with pdfFactory Pro trial version pdffactory.com

# సంగారెడ్డి పట్టణంలో రూ. 6.51 లక్షలు పలికిన వినాయకుని లడ్డు



సంగారెడ్డి సెప్టెంబర్ 07 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి...

సంగారెడ్డి పట్టణంలోని శివాజీ నగర్ లో వినాయక మండపం వద్ద నవరాత్రులు వెలసినటువంటి లడ్డును వేలం పాటలో లక్ష్మణ్ గౌడ్. రూ.6.51 లక్షలకు లడ్డును సొంతం చేసుకున్నారు. యువజన సంఘం సమితి రాష్ట్ర అధ్యక్షుడు వేణుగోపాలకృష్ణ, లక్ష్మణ్ గౌడ్ కు లడ్డును అందించారు. నవరాత్రులు పూజలు అందుకున్నటువంటి వినాయకుల అడ్డును శివాజీ నగర్ లో వెలిసినటువంటి వినాయక లడ్డు ప్రసాదం అనేది సంగారెడ్డిలో ప్రత్యేకమైనదని తెలుపవచ్చు. అత్యధిక ధరకు లడ్డు పలకడం ప్రజలంతా ఆశ్చర్యానికి గురయ్యారు. ఇన్ని రోజులు ఉన్నటువంటి నిర్వాహకులు లక్ష్మణ్ గౌడ్ కు శివాజీ నగర్ వాసులందరూ ఘన నివాళులు తెలిపారు. లడ్డును అందుకున్న తర్వాత వినాయకుడిని నిమజ్జనానికి పంపడం జరిగినది కాబట్టి వినాయకుని ముందు ఆటపాటలతో ,భాజా , భజన్త్రీలతో, చిన్నపిల్లల విన్యాసాలతో, ముందుకు సాగినటువంటి వినాయకుని. మహబూబ్ సాగర్ చెరువులో నిమగ్నం చేయడం జరిగినది. ఆ యొక్క వినాయకుడి దీవెనలు ప్రజలపై అందరికీ దీవించి ఉంటాడని అలాంటప్పుడు వినాయకుని వేడుకొని ప్రజలందరూ బుక్కులు తీర్చుకున్నారు.

## పోచారం ప్రాజెక్టు వద్ద పర్యటకుల సందడి..



-మొదటి పేజీ **తరువాయి:** నాగిరెడ్డి పేట మండలంలోని పోచారం ప్రాజెక్టు వద్ద ఆదివారం పర్యాటకులు సందడి చేశారు. ప్రాజెక్టు పొంగిపొర్లిన తర్వాత ప్రాజెక్టులోకి ఇన్ఫ్లో తగ్గుముఖం పట్టడంతో ప్రాజెక్టు కు పర్యటకులు భారీగా తరలివచ్చారు. ఆదివారం సెలవు దినం కావడంతో చుట్టుపక్కల ప్రాంతాల వాళ్ళు ప్రాజెక్టు వద్దకు చేరుకొని సందడి చేశారు. ఫ్లో తక్కువగా ఉండటంతో ప్రాజెక్టు పై నుండి జలపాతం కిందికి జరుగుతా ఉంటే ఆ జారే జలపాతాన్ని పర్యటకులు స్నానం చేస్తూ సందడి చేశారు. వందల సంఖ్యలో ప్రాజెక్టులో పర్యాటకులు సందడి చేశారు. ప్రాజెక్టును పర్యాటక కేంద్రంగా మారుస్తే వేల సంఖ్యలో పర్యటకులు వచ్చే అవకాశం ఉంది.

# మద్యం మత్తులో పోలీసులపై యువకుల దురుసు ప్రవర్తన





జగిత్యాల జిల్లా (తెలంగాణ పత్రిక) సెప్టెంబర్ 7

జగిత్యాల పట్టణంలోని టి ఆర్ నగర్ లో వినాయక నిమజ్జన శోభాయాత్ర డ్యూటీలో ఉన్న పోలీసులతో కొంతమంది యువకుల వాగ్వాదం జరిగింది. డ్యూటీలో ఉన్న పోలీసులతో కొంతమంది యువకులు కావాలని రెచ్చగొట్టగా పోలీసులు వారి విధుల్లో భాగంగా ప్రవర్తించాల్సి వచ్చింది.ఈ సందర్భంలో టి ఆర్ నగర్ కు చెందిన యువకుల సమూహంలోని కొంతమంది పోలీసులపై దాడి చేయడానికి ముందుకు రాగా పోలీసులు వారి విధుల్లో భాగంగా అడ్డుకోవడం జరిగింది.ఈ క్రమంలో పోలీసులపై దాడి చేస్తున్న యువకులను కొంతమంది కాలనీవాసులు అడ్డుకోబోగా కాలనీ వాసుల మీద కూడా ఆ యువకులు దురుసుగా ప్రవర్తించారని కాలనీ వాసులు తెలిపారు. పోలీసుల మీద దురుసుగా ప్రవర్తించిన ఆ యువకుల మీద ఇప్పటికే పోలీస్ స్టేషన్లో కేసులు నమోదై ఉన్నాయని వారిని తగిన విధంగా శిక్షించాలని టి ఆర్ నగర్ కు చెందిన కాలనీవాసులు కోరుతున్నారు.

# ఐదు నెలలుగా అందని ఉపాధి హామీ వేతనాలు ఇబ్బందులు పడుతున్న కూలీలు సిబ్బంది

-వేత్తనాలు రాకపోవడంతో పనులకు రాలేకపోతున్నామంటున్న కూలీలు

-రాబోయే పెద్ద పండుగలకు పస్తులు ఉండవలసిన పరిస్థితి అంటూ కూలీల ఆవేదన

వెల్దుర్తిమండలప్రతిని సెప్టెంబర్, 07(తెలంగాణ పత్రిక):

మెదక్ జిల్లా వెల్దుర్తి మండలం కేంద్ర ప్రభుత్వం కూలీలకు ఉపాధి కల్పించేందుకు ప్రవేశపెట్టిన ఎన్ఆర్ఈజీఎస్ పనులు వెల్దుర్తి మండలం లో జరుగుతున్నాయి ఆదివారం తూప్రాన్ నుండి వెల్దుర్తి వరకు గల రెండు వరుసల రహదారులను ఇరువైపుల కూలీలు ఎవెన్యూ రిప్లై సిమెంటు పనులను చేపట్టి మొక్కలు నాటారు తాము చేస్తున్న ఈ పనులకు



తమకు వేతనాలు రాక 5 నెలలు గడుస్తుందని కూలీలు తెలిపారు డబ్బులు రాకపోవడంతోనే కొందరు కూలీలు పనులను చేసేందుకు ఆసక్తి చూపక పనులకు రావడంలేదని తెలిపారు ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న సిబ్బంది కూడా తమకు వేతనాలు అందకపోవడంతో ఇబ్బందులు పడుతున్నామని వెల్దుర్తి ఫీల్డ్ అసిస్టెంట్ రాములు తెలిపారు. పక్క రాష్ట్రాలలో పెండింగ్లు ఉన్న ఉపాధి హామీ పనుల బిల్లులను కేంద్ర ప్రభుత్వం రూ.605 కోట్లను విడుదల చేసిందని తెలిపారు. దీంతో చేసిన పనులకు నెలల తరబడి డబ్బులు రాకపోవడంతో రానున్న పెద్ద పండుగలకు తాము పస్తులు ఉండాల్సిన పరిస్థితి ఏర్పడిందని కూలీలు సిబ్బంది ఆవేదన వ్యక్తం చేశారు ఇప్పటికైనా తమకు రావాల్సిన డబ్బులు తమకు ఇప్పించి తమ సమస్యలను పరిష్కరించాలని కూలీలు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు విజ్ఞప్తి చేశారు.

# నేడు ప్రపంచ అక్షరాస్యత దినోత్సవం.అక్షరమే అభివృ ద్ధికి మూలం

-లెక్చరర్ ఉమాశేషారావు వైద్య

కామారెడ్డి, సెప్టెంబర్ 7,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి )

ప్రపంచ అక్షరాస్యత దినోత్సవం సెప్టెంబర్ 8 న జరుపుట ఈ దినోత్సవాన్ని యునెస్కో 1961 లో ప్రారంభించింది ప్రపంచ వ్యాప్తంగా అక్షరాస్యత తెలియజేయడం చదువు లేని వారు చదువులు ప్రోత్సహించడం సమాజంలో జ్ఞానాన్ని విస్తరించడం చదువు దేశాభివృద్ధి వ్యక్తిగత స్వాతంత్రం ఉపాధి అవకాశాలు పెంపొందించడంలో అక్షరాస్యత ప్రాధాన్యతను తెలియజేయడం విద్య ద్వారా పేదరిక నిర్మూలన సామాజిక సమానత్వ సాధన 2025 యొక్క ముఖ్య సారాంశము ఎద్యుకేషన్ ఫర్ ఆల్ దిశగా అవగాహన కల్పిస్తున్నారు. 2023 అంచనాల ప్రకారం ఆంధ్రప్రదేశ్లో సుమారు 67-70% ఉండగా తెలంగాణలో 72-73% సుమారు సుమారుగా అక్షరాస్యత నమోదయింది చదువు హక్కును అందరికీ చేరవేయడం చాలామంది టీవీలు వీడియోలు ఎఫ్ఎం రేడియోలు వాలిజ ప్రకటన పేరు మీద పనికిరాని అడ్వ ర్టైజ్మెంట్లు సిగరెట్లు, బీడీలు ఆల్కహాల్ ,వీడియో గేమ్ సీరియల్ ఇచ్చే బదులు డిజిటల్ అక్షరాస్యత పెంచేందుకు టీవీ రేడియో నాటకాల ద్వారా వయోజనులకు నిరక్షరాస్య నిర్మూలించాలి అక్షరాస్యతే అభివృద్ధికి సోపానం.అక్షరాలు అనంతం అయినవి.నేటికీ కొన్ని తెగలు,గిరిజనులు అక్షర జ్ఞానానికి నోసుకోక పోవడం దురదృష్ట కారం.సాక్షారస్యత మిషన్, వయోజన విద్య అనియత విద్యాల ద్వారా జరుగుతున్న గణాంకాలు కోసంమాత్రమేఅనిపిస్తుంది2010 ఏప్రిల్ 1 నిబంధన ప్రకారం విద్యహక్కుఅమలులోకివచ్చింది ప్రభుత్వం అన్ని అందరి పిల్లలకుపాఠశాలఉపాధ్యాయులు పుస్తకాలుఇతర సౌకర్యాలు,ఉచితంగాఅక్షరాలు అనంతం అయినవి.నేటికీ కొన్ని తెగలు,గిరిజనులు అక్షర జ్ఞానానికి నోసుకోక పోవడం దురదృష్ట కారం.సాక్షారస్యత మిషన్, వయోజన విద్య అనియత విద్యాల ద్వారా జరుగుతున్న గణాంకాలు కోసం మాత్రమే అనిపిస్తుంది. 2010 ఏప్రిల్ 1 నిబంధన ప్రకారంవిద్యహక్కుఅమలులోకి వచ్చింది ప్రభుత్వం అన్ని అందరి పిల్లలకు పాఠశాల ఉపాధ్యాయులు పుస్తకాలు ఇతర సౌకర్యాలు ఉచితంగా అందించండి




6 నుండి 14 సంవత్సరాల వయసు ఉన్న ప్రతి పిల్లవాడు ఉచితంగా మరియు తప్పనిసరిగా విద్య పొందా రు అందించండి 6 నుండి 14 సంవత్సరాల వయసు ఉన్న ప్రతి పిల్లవాడు ఉచితంగా మరియు తప్పు నిసరిగా విద్య పొందాలి అక్షరా లు అనంతం అయినవి.నేటికీ కొన్ని తెగలు,గిరిజనులు అక్షర జ్ఞానానికి నోసుకోక పోవడం దురదృష్ట కారం.సాక్షారస్యత మిషన్, వయోజన విద్య అనియత విద్యాల ద్వారా జరుగుతున్న గణాంకాలు కోసంమాత్రమేఅనిపిస్తుంది2010 ఏప్రిల్ 1 నిబంధన ప్రకారం విద్య హక్కు అమలులోకి వచ్చింది ప్రభుత్వం అన్ని అందరి పిల్లలకు పాఠశాల ఉపాధ్యాయులు పుస్తకాలు ఇతర సౌకర్యాలు ఉచితంగా అందించే బాధ్యత ప్రభుత్వాల ది.అక్షరాలు అనంతం అయినవి.నేటికీకొన్నితెగలు,గిరిజనులు అక్షర జ్ఞానానికి నోసుకో కపోవడందురదృష్టకారం.సాక్షారస్యత మిషన్, వయోజన విద్యఅనియత విద్యాల ద్వారాజరుగుతున్నగణాంకాలు కోసం మాత్రమే అనిపిస్తుం ది2010 ఏప్రిల్ 1 నిబంధన ప్రకారంవిద్యహక్కుఅమలులోకి వచ్చింది ప్రభుత్వం అన్ని అందరి పిల్లలకు పాఠశాల ఉపాధ్యాయులు పుస్తకాలు ఇతర సౌకర్యాలు ఉచితంగా అందించండి 6 నుండి 14 సంవత్సరాల వయసు ఉన్న ప్రతి పిల్లవాడు ఉచితంగా మరియు తప్పనిసరిగా విద్య పొందా రు అందించండి 6 నుండి 14 సంవత్సరాల వయసు ఉన్న ప్రతి పిల్లవాడు ఉచితంగా తప్పని సరిగా విద్య పొందాలి.అయిన బడి బయట పిల్లలు ఇంకా ఉన్నారు. అదేశిక సూత్రాలు అమలు.కావుట లేదు2024 25 అకాడమిక్ నాటికి ఒకటి పాయింట్1.17 మిలియన్ లక్షల మంది అంటే 11.7 లక్షల మంది 6 నుంచి 14 ఏళ్ల వయసు ఉన్న పిల్లలు పాఠశా ల వెదపాలు ఉన్నట్లు గుర్తిం చబడ్డారు ఉత్తరప్రదేశ్లో 784 28 మంది ఉన్నారు యు డైస్ 2023 24 ప్రకారం 60 సం వ త్సరాలనుంచి17సంవత్సరాల వయసులో ఉన్న పిల్లలు సు మారు మిలియన్ల మంది పాఠ శాలలకు వెళ్లడం మానేశారు 6 నుంచి 17 ఏళ్ల వయసులో ఉన్న పిల్లల్లో అకాడమిక్ సమగ్రతతో చూసినప్పుడు సుమారు 47-48 మిలియన్ల మంది స్కూలు వెలుపల ఉన్నట్లు చూస్తున్నారు దీనికి కారణం కుటుంబానికి పరి స్థితులు వారితల్లిదండ్రులు అక్షరాస్యతలోపం చదువు పట్ల అవగాహన లేని మొద లైంది. అన్ని సమస్యలకు మూలం ద్రవ్యం ప్రతి వ్యక్తికి రాజ్యాంగం చెప్పినట్లు కనీస అవసరాలు కల్పించాలి. విద్య ఆరోగ్యం పూర్తిగా నాణ్యమైన ఉచితంగా అందించాలి. అప్పు డే అక్షరాస్యత శాతం మాటల్లో కాకుండాచేతల్లోపెరుగుతుంది.ఈ అక్షరాస్యతను సామాజిక బాధ్యతగా గుర్తించి బాధ్యతగా గుర్తించి వయోజన విద్య బోధకులుగా తన సొంత గ్రామంలో 200 మందిని అక్షరాసులుగా చేయడం జరిగింది నాటిక పోటీల్లో జిల్లా స్థాయిలో ఉత్తమ నాటిక రాసినందుకు అవార్డు పొందడం జరిగింది మరియు అక్షర కింద ఆధ్వర్యంలో అక్షరాస్యత ప్రాముఖ్యతకై కవితా పోటీల్లో ప్రథమ బహుమతి పొందడం జరిగింది ఇదే కాకుండా వయోజన విద్య ప్రాధాన్యతపై గ్రామీణ భాషలో జానపద గేయాలు రాసి ప్రాచుర్యం పొందడం జరిగింది. ఈ సందర్భంగా వయోజన విద్య డైరెక్టర్ చే సన్మానం జ్ఞాపకం పొందడం కూడా జరిగింది. స్త్రీ పురుషుల మధ్య అక్షరాస్యలలో తేడాలు పోవాలి పోవాలి ప్రపంచ దేశాలతో పోలిస్తే భారతదేశం వెనుకబయడానికి కారణం నిరక్షరాస్యత కూడా ఒక బలమైన కారణంగా అభివృద్ధి కార్యక్రమాలలో ఆటంకాలుగా నిలిచింది ప్రతి పౌరుడు తన చుట్టుపక్కల నిరక్షరాస్యులను గుర్తించి సంతకం పెట్టడం అక్షరాలను గుర్తించే విధంగా చేయాలి ఈచ్ వన్ టీచ్ 5 ల ఒకమహోద్యమంలజరగాలి.అప్పుడు సంపూర్ణ అక్షరాస్యత సాధ్యమవుతుంది.

# సైదేశ్వరరావు తీరుతో తెదేపాకు తీరని నష్టం

-అనధికారిక సమావేశాలపై రాష్ట్ర, కేంద్ర నాయకత్వానికి ఫిర్యాదు -

-స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎక్కువ స్థానాల్లో గెలిచేందుకు కార్యకర్తలు కృషి చేయాలి -

-తెదేపా కోదాడ నియోజకవర్గ మాజీ ఇంచార్జ్ ఒరుగంటి ప్రభాకర్ -

కోదాడ : సెప్టెంబర్ 07 (తెలంగాణ పత్రిక )

అనధికారికంగా సమావేశాలు నిర్వహిస్తున్న ముత్తినేని సైదేశ్వరరావు తీరుతో తెలుగుదేశం పార్టీకి తీరని నష్టం జరుగుతుందని ఆ పార్టీ కోదాడ నియోజకవర్గ మాజీ ఇంచార్జ్ ఒరుగంటి ప్రభాకర్ అన్నారు. ఆదివారం కోదాడ పట్టణంలోని తెలుగుదేశం పార్టీ



కార్యాలయంలో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో సైదేశ్వర రావు తీరును తీవ్రంగా ఖండించారు. రెండు సంవత్సరాల క్రితమే రాష్ట్ర, జిల్లా, మండల స్థాయి కమిటీలు అన్ని రద్దు చేయబడ్డాయని ప్రస్తుతం తెలుగుదేశం పార్టీకి మండల,జిల్లా, రాష్ట్ర కమిటీలు లేకపోయినా పార్టీ నియమా వాళికి విరుద్ధంగా కార్యకర్తలను తప్పుదోవ పట్టించి గందరగోళం సృష్టించడంతో పార్టీ ప్రతిష్ట దెబ్బతింటుందని హెచ్చరించారు. అనధికారిక సమావేశాలపై కేంద్ర, రాష్ట్ర నాయకత్వానికి ఇప్పటికే ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. త్వరలో జరగబోవు స్థానిక సంస్థల ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ పోటీ చేసిన ప్రతిచోట ఎక్కువ స్థానాలు గెలుచుకునేందుకు కార్యకర్తలు కృషి చేయాలని కోరారు. ఈ సమావేశంలో వేమూరి సత్యనారాయణ, జనపనేని కృష్ణ,వేమూరి సురేష్,గోపి, పిడతల శ్రీను, బండ్ల యాదయ్య, నెల్లూరి రవి, శ్రీనివాస్ గౌడ్ సైదా, వనపర్తి నాగేశ్వరరావు, వాత్సవ, లక్ష్మయ్య, వీరస్వామి, నాగరాజు, వీరబాబు, శ్రీమన్నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్య వైశ్య సంఘం ఆధ్వర్యంలో జర్నలిస్టులకు సన్మానం

నేరేడుచర్ల, సెప్టెంబర్ 7లితెలంగాణ పత్రిక

జర్నలిస్ట్ దినోత్సవ సందర్భంగా ఆదివారం పట్టణ జిల్లా ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో జర్నలిస్టులను శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా ఉంటూ ప్రజా సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకువచ్చి పరిష్కార మార్గానికి మార్గదర్శకు లైన జర్నలిస్టులను సన్మానించడం సంతోషంగా ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం నాయకులు కోల విశ్వనాథం, కొత్త లక్ష్మణ్, శ్రీనివాసరావు, రాచకొండ శ్రీనివాసరావు,ఊట్కూరు నటరాజు, జూలూరి అశోక్, గజ్జల కోటేశ్వరరావు, గెల్లి లక్ష్మీనరసింహారావు, మాశెట్టి సైదయ్య, తడక మల్ల పరమేష్, బోనగిరి అంజయ్య, నీలా రామ్మూర్తి, ఉప్పల పుల్లయ్య, తదితరులు పాల్గొన్నారు. .




Editor, Printer, publisher and owned by B. VENKATESHAM, printed at RAMANI WEB OFFSET PRINTERS, H. NO. 8-82/11/1,Auto Nagar, village Bommakal, Mdl and District :Karimnagar -500001. Telangana state, published at H. NO. 9-10/7A Krishna nagar, Bommakal village Mdl and district Karimnagar 505001,Telangana state, Editor :B. VENKATESHAM Cell :8341110143

PDF created with pdfFactory Pro trial version pdffactory.com

# స్థానిక సంస్థల ఎన్నికల్లో ముదిరాజుల ప్రాతినిధ్యం పెంచుతాం

**-జిల్లా ముదిరాజ్ మహాసభ అధ్యక్షులు గీకురు రవీందర్**

హుస్నాబాద్ తెలంగాణ పత్రిక.06



కరీంనగర్ సెప్టెంబర్ 07, 2025: రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ముదిరాజుల ప్రజా ప్రాతినిధ్యం పెంచాలని జిల్లా ముదిరాజ్ మహాసభ అధ్యక్షులు, మాజీ జడ్పీ ఫ్లోర్ లీడర్ గీకురు రవీందర్ పిలుపునిచ్చారు. జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన పత్రికా సమావేశంలో గీకురు రవీందర్ మాట్లాడుతూ తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పడ్డాక తెలంగాణ ముదిరాజ్ మహాసభ ఆవిర్భవించిన 11 సంవత్సరాలలో డాక్టర్ బండ ప్రకాష్ ఆధ్వర్యంలో ముదిరాజుల సంక్షేమం కోసం, మత్స్యకారుల ఆర్థికాభివృద్ధి కోసం అనేక రకాల సంక్షేమ పథకాల అమలు కోసం కృషి చేసిందన్నారు. కాంగ్రెస్ పార్టీ తెలంగాణలో కులగణనను చేపట్టి అసెంబ్లీలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించడము ఆహ్వానించదగ్గ విషయమని, కులగణనలో 57% బీసీలు ఉండగా అందులో 14% ముదిరాజులున్నరన్నారు. ఏ రాజకీయ పార్టీ కూడా చట్ట సభలైనా అసెంబ్లీ పార్లమెంటు స్థానాల్లో ముదిరాజులకు సముచితమైన సీట్లు కేటాయించలేదని, రాష్ట్రంలో కేవలం ఒక ఎమ్మెల్యే ఒక ఎంపీ మాత్రమే ఉండడం బాధాకరమన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ముదిరాజులందరు రాజకీయాలకు అతీతంగా ఏకమై సర్పంచ్, ఎంపీటీసీ, ఎంపీపీ, జడ్పీటీసీ అత్యధిక స్థానాలు గెలువాలన్నారు. స్థానిక సంస్థలే రాబోయే 2028 జరిగే ఎన్నికలకు కీలకమన్నారు. ముదిరాజు సంఘాలాన్ని సొంత ప్రయోజనాలు పక్కనపెట్టి సంఘ ప్రయోజనాల కోసం పాటుపడాలని, గ్రామాల్లో మండలాలలో ముదిరాజ్ జాతిలో విభేదాలు చేస్తూ వర్గాలుగా చీలికలు చేయవద్దని హితవు పలికారు. ప్రభుత్వం ఉచిత చేప పిల్లల పంపిణీకి కేటాయించిన 109 కోట్లు విడుదల చేస్తూ తక్షణమే టెండర్ ప్రక్రియ పూర్తిచేయాలన్నారు. గత 2 సంవత్సరాల నుండి పెండింగ్ లో ఉన్న బకాయిలను వెంటనే చెల్లించాలన్నారు. ముఖమంత్రి రేవంత్ రెడ్డి గతములో ఇచ్చిన హామీ మేరకు ముదిరాజులను BC. D నుండి A కు మార్చే ప్రక్రియను పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. త్వరలోనే జిల్లా పూర్తి కార్యావర్గాన్ని ఏర్పాటు చేసి, ముదిరాజుల రాజకీయ ప్రాతినిధ్యం కోసం ముదిరాజ్ మహాసభ తగు కార్యాచరణ చేపట్టుతుందన్నారు. ఈ పత్రికా సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి పండుగ నాగరాజ్, నగర జే ఏ సి అధ్యక్షులు కొలకాని నర్సయ్య, రాష్ట్ర ఉపాధ్యాక్షులు పిట్టల లింగయ్య, బండారి భూమేష్, రెడ్డి సురేష్, బండారి నరేందర్, చీకట్ల రాజశేఖర్, మాల చెంద్రయ్య, కుంభం మల్లయ్య, కంకటి రాజరామ్, కంకటి కనుకయ్య, గీకురు నారాయణ, వెలవేణి నరసయ్య,రావణబోయిన వెంకటయ్య, పిట్టల మహేందర్, గందె రమేష్, మ్యాకల తిరుపతి, గుంటుక శంకర్, రేగుల అశోక్, మద్ది పవన్ తదితరులు పాల్గొన్నారు.

# 24 గంటలు నడుస్తున్న దేవరుప్పుల ప్రభుత్వ ఆసుపత్రి

**-పీహెచ్ సీలో 13 ఏళ్ల తర్వాత మళ్లీ డెలివరీలు షురూ..**

దేవరుప్పుల, సెప్టెంబర్ 7 (తెలంగాణ పత్రిక):





మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఈ మధ్యకాలం నుంచి 24 గంటలు నడుస్తున్నది. గత కొన్ని ఏళ్ల నుంచి పేరుకే 24 గంటలు ఆసుపత్రి కాగితాల్లో కొనసాగుతున్నప్పటికీ సాయంత్రం కాగానే తాళం వేసి ఉండేది. ఆసుపత్రిలో డాక్టర్లు, సిబ్బంది కొరత ఉండడం వల్ల 24 గంటల ఆసుపత్రి కొనసాగ లేకపోయింది. గత ఏడాది డాక్టర్లను, సిబ్బందిని పూర్తిస్థాయిలో ప్రభుత్వం నియమించడంతో ఆసుపత్రితో పాటు ప్రైమరీ హెల్త్ సెంటర్లలో కూడా సిబ్బంది కొరత ఇబ్బంది తొలిగిపోయింది. గ్రామాలతో పాటు మండల ఆస్పత్రిలో కూడా వైద్యం ఊపు అందుకుంది. అంతేకాకుండా ఇటీవల ప్రభుత్వ ఆదేశాల మేరకు గత రెండు మూడు నెలలుగా మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో 24 గంటలు సేవలు అందుబాటులోకి వచ్చాయి. రాత్రి వేళల్లో కూడా సిబ్బంది అందుబాటులో ఉంటున్నారు. డాక్టర్లు కూడా మండల కేంద్రంలో నివాసం ఉంటూ అత్యవసర సేవలకు రాత్రి వేళల్లో అందుబాటులో ఉంటున్నారు. గ్రామాల్లోని ఏఎన్ఎంలు, ఆశా వర్కర్ల సహకారంతో డెలివరీ పేషెంట్లు కూడా ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వస్తున్నారు. 24 గంటలు అందుబాటులో వైద్యులు, సిబ్బంది అందుబాటులో ఉండడంతో నార్మల్, చిన్నచిన్న ఆపరేషన్లు చేసి డెలివరీలు చేస్తున్నారు. పేషెంట్ కు ఇబ్బందికర పరిస్థితులు ఉంటే జనగామలోని మాత శిశు కేంద్రానికి 108 వాహనం ద్వారా పంపిస్తున్నారు. దీంతో ప్రభుత్వ ఆసుపత్రిలో డెలివరీలు చేయడం పట్ల మండల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఆస్పత్రిలో మెరుగైన సేవలు అందిస్తున్నందున సంతోషం వ్యక్తం చేస్తున్నారు. తాజాగా ఆదివారం రోజున పెద్దమడూరు గ్రామానికి చెందిన గణిపాక కావ్య పురిటి నొప్పులతో ఆసుపత్రికి రాగా నార్మల్ డెలివరీ చేయగా ఆడబిడ్డకు జన్మనిచ్చింది. మండల వైద్యాధికారి డాక్టర్ రవితేజ నేతృత్వంలో డాక్టర్ వెంకటలక్ష్మి, ఏఎన్ఎం సుజాన, స్టాఫ్ నర్స్ హేమలత ఆశ వర్కర్ సరిత, 108 కళ్యాణి, అటెండర్ కవిత పాల్గొని డెలివరీని విజయవంతం చేశారు.

# తుమ్మలను కలిసిన మార్కెట్ కమిటీ చైర్మన్



తెలంగాణ పత్రిక దమ్మపేట సెప్టెంబర్ 7



దమ్మపేట మండలం, గండుగులపల్లి గ్రామంలో గల నివాసంలో వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ని కలిసి దమ్మపేట, ములకలపల్లి మండలంలో పలు అభివృద్ధి కార్యక్రమాలు వినతిపత్రం అందజేసి ప్రత్యేకంగా మాట్లాడిన దమ్మపేట మార్కెట్ కమిటీ చైర్మన్ వాసం రాణి శ్రీనివాస్.

# వినాయక పూజ కార్యక్రమాలలో పాల్గొన్న మాజీ కౌన్సిలర్ శ్రీనివాస్ గౌడ్



రాజేంద్రనగర్ ప్రతినిధి సెప్టెంబర్ 07,తెలంగాణ పత్రిక.

రాజేంద్ర నగర్ నియోజకవర్గం శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని పలు ప్రాంతాలలో వినాయక నిమర్జనాలను పురస్కరించుకొని ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శంషాబాద్ మున్సిపల్ మాజీ కౌన్సిలర్ శ్రీనివాస్ గౌడ్ పాల్గొని ప్రత్యేక పూజ నిర్వహించారు. సందర్భంగా శ్రీనివాస్ గౌడ్ ను ఘనంగా సన్మానించారు. ఏటేటా జరుపుకుంటున్న వినాయక పండుగ ఈ సంవత్సరం మరింత ఉత్సాహంగా జరిగిందని ఈ సందర్భంగా ఆయన అన్నారు. ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని ఆ భగవంతుని దయ అందరి పైన ఉండాలని అన్నారు.

# దేవరుప్పులలో ఇంటింటికి బిజెపి

దేవరుప్పుల, సెప్టెంబర్ 7 (తెలంగాణ పత్రిక):



బిజెపి దేవరుప్పుల మండల అధ్యక్షులు బస్వ భాస్కర్ ఆధ్వర్యంలో సంపర్క్ అభియాన్ యోజన ఇంటింటికి బిజెపి కార్యక్రమంలో భాగంగా ఆదివారం దేవరుప్పుల మండల కేంద్రంలోని మాదాపురం, పడమటి తండ, కోలుకొండ గ్రామాలలో ఇంటింటికి తిరిగి నరేంద్ర మోడీ గారి సంక్షేమ పథకాల గురించి వివరించారు. అనంతరం కార్యకర్తల సమావేశం జరగగా రాబోయే స్థానిక ఎన్నికల గురించి చర్చించడం జరిగింది. కార్యక్రమానికి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు లేగ రామ్మోహన్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. సంపర్క్ యోజన మండల కన్వీనర్ వాసు నాయక్, స్థానిక సంస్థల ఎన్నికల ప్రభారీ రంగు రాములు, జిల్లా ప్రధాన కార్యదర్శి నవీన్ రెడ్డి, జిల్లా సీనియర్ నాయకులు దుబ్బ రాజశేఖర్, ఎన్నికల ఇంచార్జ్ నరసింహ చారి, మాజీ మండల అధ్యక్షుడు పెదగోని రాజు, తిరుపతి నాయక్, అన్వేష్ నాయక్, రంజిత్ ,రాజు, సత్తి రెడ్డి, చిన్నయ్య, మాధవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సంగారెడ్డి మహబూబ్ సాగర్ చెరువు వద్ద నిమజ్జన ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా ఎస్పీ

సంగారెడ్డి సెప్టెంబర్ 07 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి....



సంగారెడ్డి పట్టణంలోని అతిపెద్ద చెరువు అయినటువంటి మహబూబ్ సాగర్ చెరువు వద్ద నిమజ్జన ఏర్పాట్లను. సంగారెడ్డి జిల్లా ఎస్పీ పరతూస్ పంకాజ్ గణనాథుల శోభయాత్రను సీసీటీవీ కెమెరాల ద్వారా పరివేక్షించారు. బందోబస్తుగా ఉన్నటువంటి అధికారులతో మాట్లాడుతూ చివరి వినాయక నిమజ్జనం వరకు అప్రమత్తంగా ఉండాలని విధి నిర్వహణలో అలసత్వం చూపరాదని అధికారులకు సిబ్బందికి సూచించారు. అధికారులందరూ కట్టుదిట్టమైన ఏర్పాట్లలో ఉండి ప్రతి గల్లీ ప్రతివాడ నుంచి వస్తున్నటువంటి వినాయకులను ఏర్పాటులను చూసి గణనాథులను చెరువు వద్ద పంపాలని సూచించారు.

# నేడు గండిపేట్ లో ముఖ్యమంత్రి సభ

**-సభను విజయవంతం చేయండి ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్.**

రాజేంద్రనగర్ ప్రతినిధి సెప్టెంబర్ 07 తెలంగాణ పత్రిక..



రాజేంద్రనగర్ నియోజకవర్గం లోని గండిపేటలో నేడు ముఖ్యమంత్రి సభను నిర్వహించనున్నారు. సభకు భారీ ఎత్తున నియోజకవర్గ ప్రజలు తరలిరావాలని రాజేంద్రనగర్ నియోజకవర్గం శాసనసభ సభ్యుడు ప్రకాష్ గౌడ్ పిలుపునిచ్చారు. మధ్యాహ్నం 3 గంటలకు సభ నిర్వహించనున్న నేపథ్యంలో నియోజకవర్గ ప్రజలందరూ రెండు గంటల వరకు సభా ప్రాంగణంలోనికి తరలిరావాలని పిలుపునిచ్చారు.?

## ఛత్రపతి శంభాజీ మహారాజ్ యూత్ కమిటీ ఏకగ్రీవ ఎన్నిక

పెద్దపల్లి జిల్లా ఆర్సి సెప్టెంబర్ 07 (తెలంగాణ పత్రిక)

పెద్దపల్లి పట్టణంలోని లక్ష్మీనగర్ ఛత్రపతి శంభాజీ మహారాజ్ యూత్ కమిటీని ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ముందుగా గణపతి నవరాత్రి ఉత్సవాలను ప్రశాంతంగా కొనసాగించేందుకు సహకరించిన కాలనీవాసులకు ధన్యవాదాలు తెలిపారు. అనంతరం కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.కమిటీ గౌరవాధ్యక్షులుగా పోరండ్ల పరమేశ్వర్,అధ్యక్షులుగా నేదునూరి ప్రభాకర్ రావు,ప్రధాన కార్యదర్శిగా మహేష్ ప్రసాద్ రావు,ఉపాధ్యక్షులుగా మంద మహేష్, పోరండ్ల బాలాజీ, దోమకొండ శ్రీకాంత్,మంద అభినయ్,కొమిరిశెట్టి ప్రేమ్ కుమార్,చంద్రగిరి మురళి,కొమరవెల్లి కార్తీక్,కోశాధికారిగా పొరండ్ల వివేకానంద్ ప్రచార కార్యదర్యులు గా ఆసంపల్లి రఘు మోహన్, సలహాదారులుగా మంద సంపత్, గాదెల చొక్కయ్య కమిట్ మెంబర్స్ గా మంద రాజయ్య,నిడదవోలు రాంబాబు,పల్లెర్ల సురేష్,పులి ఓంకార్,రాంనేని రాజేష్ ,ఐరెడ్డి వెంకటరెడ్డి,గుర్రాల రాజు,అప్పాల సత్యనారాయణ, ఫల్లాల వెంకన్న,రౌతు రాజయ్య, కొరవేణి శ్రీనివాస్,కూరాజ్ భూమయ్య,కొమిరిశెట్టి మల్లేష్, కేతిరెడ్డి ప్రవీణ్ రెడ్డి లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఏకగ్రీవంగా ఎన్నికైన కమిటీ సభ్యులకు కాలనీవాసుల తో పాటు పలువురు శుభాకాంక్షలు తెలియజేశారు.

## జిగిని శ్రీనివాస్ కు ఆర్యవైశ్య ఆధ్వర్యంలో ఆర్థిక సాయం

నేరేడుచర్ల: సెప్టెంబర్ 7 తెలంగాణ పత్రిక



నేరేడుచర్ల పట్టణంలోని ఆర్యవైశ్య అయినటువంటి జగిని శ్రీనివాస్ కి కాలు ప్యాచరై కాలుకు రెండు రాడ్లు వేసినారు అతని యొక్క కుటుంబానికి అండగా జిల్లా ఆర్యవైశ్య సంఘం పట్టణ ఆర్యవైశ్య సంఘం అండగా ఉంటూ అతనికి హాస్పిటల్ నిమిత్తం సుమారు రూపాయలు 43000 కిరాణం సామాను పండ్లు అతనికి ఈ క్రింది ఆర్యవైశ్యుల సమక్షంలో ఆదివారం ఇవ్వనైనది కావున మీకు తెలియజేయునది ఎవరికైనా ఇబ్బందులు ఉన్నచో ఆర్యవైశ్య సంఘానికి తెలియజేసినచో మా చేతనేంత సహాయం చేయగలము.

## రైతులకు ఇబ్బంది లేకుండా యూరియా సరఫరా

ఏన్కూర్ తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 07:



రైతులకు ఇబ్బంది లేకుండా యూరియా సరఫరా చేస్తున్నామని వైరా ఏడిఏ తుమ్మలపల్లి కరుణశ్రీ అన్నారు. ఆదివారం ఏన్కూరు సొసైటీ కార్యాలయంలో యూరియా పంపిణీని ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ డిమాండ్ కు సరిపడా యూరియా లేకపోవడంతో రైతులకు కూపన్లు ఇవ్వడం జరిగిందని తెలిపారు. ఆదివారం సెలవు రోజు అయినప్పటికీ, కూపన్లు ఇచ్చిన రైతులకు యూరియా పంపిణీ చేయడం కోసం ఏఈఓ లను అందుబాటులో ఉంచామన్నారు. ఏనుకూరు సొసైటీకి 20 టన్నులు యూరియా మంజూరి కావడంతో ఉన్న స్టాకు మొత్తం రైతులకు అందజేయడం జరుగుతుందన్నారు. ఆమె వెంట సొసైటీ సీఈఓ మిరియాల నాగలక్ష్మి, ఏ ఈ ఓ లు, భాగ్యలహరి, అశోక్, నవ్య, మాజీ ఎంపీటీసీ మేడా ధర్మారావు, తదితర రైతులు సొసైటీ సిబ్బంది ఉన్నారు.

## పోతంశెట్టిపల్లి బీసీ కాలనీలో వినాయకుడి లడ్డు దక్కించుకున్న దాది వెంకటేశం

తెలంగాణ పత్రిక/కొల్చారం



పోతంశెట్టిపల్లి బీసీ కాలనీలో వినాయకుడి లడ్డు దక్కించుకున్న దాది వెంకటేశం బీసీ కాలనీలో నవరాత్రులలో ప్రత్యేక పూజలు అందుకున్న గణనాథుడి లడ్డును 10.500 కు గురువారం రోజు రాత్రి బిసి కాలనీకి చెందినటువంటి దాది వెంకటేశం సొంతం చేసుకున్నారు వారి కుటుంబ సభ్యులు మాట్లాడుతూ గణనాథుడి లడ్డు మాకు దక్కడం చాలా అదృష్టం అంటూ వాళ్ల కుటుంబ సభ్యులు తెలిపారు అలాగే కుటుంబ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు వారి కుటుంబ సభ్యులు మాట్లాడుతూ గణనాథుడి ఆశీస్సులు ఎప్పుడూ ప్రజలందరిపై ఉండాలని వారి కుటుంబ సభ్యులు తెలిపారు ఈ కార్యక్రమంలో బీసీ కాలనీకి చెందినటువంటి ప్రజలందరూ తదితరులు పాల్గొన్నారు.

PDF created with pdfFactory Pro trial version pdffactory.com

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక



## అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ABVP హుస్నాబాద్ శాఖ ఆధ్వర్యంలో స్థానిక ఎస్సీ గర్ల్స్ (ప్రీమెట్రిక్) హాస్టల్ ఇంజనీరింగ్ కళాశాల




హుస్నాబాద్ తెలంగాణ పత్రిక.06

విద్యార్థులకు కేటాయించుటకై తీసుకున్న నిర్ణయాన్ని వెనక్కి రాసుకోవాలని ప్రెస్ మీట్ నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా ఏబీవీపీ నగర కార్యదర్శి భీమగోని చరణ్ మాట్లాడుతూ హుస్నాబాద్ ఎస్సీ గర్ల్స్ హాస్టల్ అనేక సంవత్సరాలుగా పేద మధ్యతరగతి మహిళా విద్యార్థులకు ఆసరా నిలిచి ఈ హాస్టల్ నుంచి అనేక మంది విద్యార్థులు చదువుకున్నారు, అభివృద్ధి చేయడమంటే ఉన్నటువంటి హాస్టలను, పాఠశాలలను, కళాశాలలను సర్దుబాటు చేయడమే కాదు వాటిని అభివృద్ధి చేస్తూనే నూతన హాస్టలను, పాఠశాలలను, కళాశాలలను కేటాయించడం ద్వారానే విద్యా వ్యవస్థ పూర్తిగా పటిష్టంగా మారుతుంది కావున ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులకు స్థానిక ప్రభుత్వ ఎస్సీ గర్ల్స్ హాస్టల్ కేటాయించడం సరికాదు అని ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులకు ప్రత్యేక హాస్టల్ నిర్మించాలని ప్రత్యేక హాస్టల్ నిర్మించేంతవరకు అద్దె హాస్టల్ కేటాయించి అందులో కొనసాగించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు నగర ఉపాధ్యక్షులు రాజు,నగర సంయుక్త కార్యదర్శి అంజి, మరియు తదితరులు పాల్గొన్నారు.

## పాత్రికేయులకు సన్మానించిన వాసవి క్లబ్

కరీంనగర్ తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 7 :



వాసవి వారోత్సవాలలో భాగంగా వాసవీ క్లబ్ కాపుల్స్ కరీంనగర్ అధ్యక్షుడు జిల్లా జగదీష్,ప్రధాన కార్యదర్శి సుద్దాల వెంకటేష్, జెడ్ సి బొడ్ల శ్రవణ్ కుమార్,ట్రెజరర్ బండ అజయ్ రామ్ , వాసవి క్లబ్ సభ్యుడు కిషన్ ఆధ్వర్యంలో ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియాకు చెందినపాత్రికేయుల కు వారి నివాసంలోసన్మానం చేశారు. వాసవీ క్లబ్ కాపుల్స్ కరీంనగర్ క్లబ్ అధ్యక్షులు జిల్లా జగదీష్ వాసవి క్లబ్ లక్ష్యాలను వారు చేసినటువంటి సేవా కార్యక్రమాల గురించి పాత్రికేయులు అడిగిన చాలా ప్రశ్నలకు జవాబులు తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు జిల్లా జగదీష్,సుద్దాల వెంకటేష్, బండ అజయ్ రామ్. బొడ్ల శ్రీరాములు పాల్గొన్నారు.

## దీపిక ఆసుపత్రిని సీజ్ చేయాలి

-ఏఐవైఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి బావండ్లపల్లి యుగేందర్

కరీంనగర్ తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 7:



అనారోగ్యంతో ఉన్న యువతిచికిత్స కోసం ఆసుపత్రికి వస్తే యువతి పై ఆసుపత్రి యాజమాన్యం, టేక్నిషియన్ దక్షిణ్ అత్యాచారయత్నానికి ఒడిగట్టడం అత్యంత బాధాకరమైన సంఘటని... జగిత్యాల జిల్లా కేంద్రానికి చెందిన ఓ యువతి అనారోగ్యంతో నగరంలోని దీపిక ఆసుపత్రిలో చికిత్స కోసం చేరింది చికిత్సను అందిస్తున్న వైద్యులు ఆమెను ఆసుపత్రిలో అడ్మిట్ చేసుకుని అదే అర్ధరాత్రి ఆసుపత్రిలో పనిచేసే దక్షిణ్ అనే టేక్నీషియన్ సదరు యువతికి మత్తుమందు ఇచ్చి అదే అదునుగా భావించి అత్యాచారానికి ఒడిగట్టరాని అఘాయిత్యానికి పాల్పడిన టేక్నిషియన్ దక్షిణ్ పై సంబంధిత ఆసుపత్రి యాజమాన్యం అయిన డాక్టర్ వేంకటేశ్వర్లు పైన క్రిమినేల్ కేసులు నమోదు చేసి ఆసుపత్రిని సీజ్ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. లేని యెడల ఆసుపత్రి ముందు ఆందోళన కార్యక్రమాలు చేస్తామని యుగంధర్ హేచ్చారించారు.

## వినాయక నిమజ్జన వేడుకలకు తప్పని విద్యుత్ కష్టాలు..

-ప్రభుత్వం, విద్యుత్ శాఖ అధికారులపై ప్రజల మండిపాటు

మల్లాపూర్ సెప్టెంబర్ 7 (తెలంగాణ పత్రిక)



ఓ వైపు ప్రభుత్వం నాణ్యమైన కరెంట్ సరఫరా చేస్తున్నామని చెబుతున్నప్పటికీ, క్షేత్రస్థాయిలో అది ఏ మాత్రమూ అమలు కావడం లేదు. గ్రామాల్లోని అతి ప్రాముఖ్యమైన వినాయక నిమజ్జన వేడుకలకు సైతం విద్యుత్ కోతల కష్టాలు తప్పలేదు. శనివారం రాత్రి మల్లాపూర్ మండల కేంద్రంలో వినాయక నిమజ్జన వేడుకల్లో భాగంగా చేపట్టిన శోభాయాత్ర సమయంలో సుమారు రెండు గంటలకు పైగా కరెంట్ లేక చిమ్మ చీకట్లోనే వాహనాల లైట్ల సాయంతో వేడుకలను నిర్వహించారు.

## నిజాం పరిపాలన అంతం కోసం రైతాంగ పోరాటానికి పిలుపునిచ్చిన గొప్ప కమ్యూనిస్టు యోధుడు రావి నారాయణ రెడ్డి

-సిపిఐ జిల్లా కార్యదర్శి పంజాల శ్రీనివాస్.

కరీంనగర్ తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 7:



హైదరాబాద్ సంస్థానాన్ని పరిపాలిస్తున్న నిజాం నవాబుల పరిపాలన అంతం కోసం తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటానికి పిలుపునిచ్చిన మహోన్నతమైన కమ్యూనిస్టు యోధుడు రావి నారాయణరెడ్డి అని సిపిఐ జిల్లా కార్యదర్శి పంజాల శ్రీనివాస్ కొనియాడారు. ఆదివారం కరీంనగర్ లోని బద్దం ఎల్లారెడ్డి భవన్ లో సిపిఐ జిల్లా సమితి ఆధ్వర్యంలో రావి నారాయణరెడ్డి 34 వర్ధంతి కార్యక్రమం జరిగింది. నారాయణ రెడ్డి చిత్రపటానికి పంజాల శ్రీనివాస్ పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పంజాల శ్రీనివాస్ మాట్లాడుతూ భారతదేశానికి స్వాతంత్ర్యం కావాలని దేశవ్యాప్తంగా పెద్ద ఎత్తున జరుగుతున్న ఉద్యమాలకు ఆకర్షితుడైన రావి నారాయణరెడ్డి స్వాతంత్ర్య ఉద్యమం సందర్భంగా అనేక పోరాటాలలో పాల్గొని జీవితం గడిపారని, హైదరాబాద్ సంస్థానం నిజాం నవాబుల పాలనలో మగ్గుతున్న ప్రజలకు అండగా నిలిచేందుకు ఆంధ్ర మహాసభలో చేరి ప్రజలను చైతన్య పరచడానికి అనేక కార్యక్రమాలు నిర్వహించారని, వెట్టి చాకిరి రద్దు కావాలని,బానిసత్వం పోవాలని, ప్రజలను చిత్రహింసలు చేస్తున్న నిజాం రజాకార్ మూకలను ఎదిరించడానికి అనేక గ్రామాల్లో సంఘాలు ఏర్పాటు చేశారని, సాయి ద రైతాంగ పోరాటం ద్వారానే నిజాం నవాబులు ఎదుర్కోగలమని 1947 సెప్టెంబర్ 11న బద్దం ఎల్లారెడ్డి,మక్దుం మొహియుద్దీన్ లతో కలిసి తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటానికి పిలుపునిచ్చిన అగ్ర నాయకుల్లో రావి నారాయణరెడ్డి ఒకరని, ఆ పోరాట ఫలితంగా 10 లక్షల ప్రభుత్వ ఎకరాల భూమిని పేదలకు పంచిన చరిత్ర ఉందని, తన వాటా కు వచ్చిన భూమిని కూడా పేదలకు పంచిన గొప్ప నాయకుడని, 1952 లో జరిగిన మొట్టమొదటి పార్లమెంటు ఎన్నికల్లో నల్గొండ నుండి పోటీ చేసి ఆనాటి ఎన్నికల్లో జవహర్లాల్ నెహ్రూ కంటే అత్యధిక మెజారిటీతో ఎంపీగా గెలుపొందారని, ఆనాటి పార్లమెంటు భవనాన్ని కూడా రావి నారాయణరెడ్డి చేతుల మీదుగా ఆవిష్కరించడం జరిగిందని శ్రీనివాస్ గుర్తు చేశారు. రావి నారాయణరెడ్డి ఆశయాలను,లక్ష్యాలను నాయకత్వం ముందుకు తీసుకెళ్లడానికి సిపిఐ శ్రేణులు కంకణ బదులు కావాల్సిన అవసరం ఉందని శ్రీనివాస్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సిపిఐ నగర కార్యదర్శి కసిరెడ్డి సురేందర్ రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు కొయ్యడ సృజన్ కుమార్, జిల్లా కౌన్సిల్ సభ్యులు కటికరెడ్డి బుచ్చన్న యాదవ్,పైడిపల్లి రాజు,న్యాలపట్ల రాజు, బూడిద సదాశివ,శాఖ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## మహిళ కాంగ్రెస్ మండల అధ్యక్షురాలిగా శానం నిర్మల

-ప్రధాన కార్యదర్శిగా చింత చంద్రావతి

మంగపేట,సెప్టెంబర్ 07 (తెలంగాణ పత్రిక)



ములుగు జిల్లా మంగపేట మండల నూతన మహిళా కాంగ్రెస్ మండల అధ్యక్షురాలిగా రెండవసారి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆదివారం మండల కాంగ్రెస్ పార్టీ కార్యలయం లో జిల్లా మహిళా అధ్యక్షురాలు మద్దాలి నాగమణి ఆధ్వర్యంలో, ముఖ్య అతిథిగా మార్కెట్ కమిటీ చైర్మన్ రేగా కళ్యాణి ఏటునాగారం బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షురాలు గీకురు భాగ్య , జిల్లా ఉపాధ్యక్షురాలు కటుకూరి రాధిక సమక్షంలో కాంగ్రెస్ మండల మహిళా నూతన అధ్యక్షురాలుగా శానం నిర్మల, ప్రధాన కార్యదర్శిగా చింత చంద్రవతిని ఎన్నుకొన్నారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన శానం నిర్మల మాట్లాడుతూ..కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన మహాలక్ష్మి పథకం మహిళలకు వరంలాంటిందని, పేదలకు సన్న బియ్యం,మహిళల సాధికారత కాంగ్రెస్ తోనే సాధ్యమన్నారు. త్వరలో మిగిలిన గ్యారంటీలను ప్రభుత్వం అమలు చేస్తుందని, దశలవారీగా కాంగ్రెస్ ఇచ్చిన హామీలన్నింటినీ నెరవేరుస్తుందని తెలిపారు. మండలంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి తనవంతు కృషి చేస్తానని శానం నిర్మల అన్నారు. ఈ కార్యక్రమం లో మండల పార్టీ అధ్యక్షుడు జయరాం రెడ్డి,జిల్లా అధికార ప్రతినిధిఅయ్యోరి యానయ్య, వర్కింగ్ ప్రసిడెంట్ చెట్టుపల్లి వెంకటేశ్వర్లు , ప్రచార కమిటీ చైర్మన్ పూజ సురేందర్ బాబు ,సీనియర్ కాంగ్రెస్ నాయకులు సిద్ధంశెట్టి వైకుంఠం, గుట్ట చైర్మన్ ఎర్రంగారి సురేష్, చింత పున్నారావు,బీసీ జిల్లా ప్రధాన కార్యదర్శి పెద్ది నరసింహారావు మైనార్టీ సెల్ అధ్యక్షులు ఇద్రైతుల్లా, కిసాన్ సెల్ అధ్యక్షులు చౌలం వెంకటేశ్వర్లు,బ్లాక్ కాంగ్రెస్ ధూళిపాల బాలకృష్ణ, డైరెక్టర్ కొమరం బాలయ్య,కొమరం సారయ్య, యూత్ కాంగ్రెస్ ఎడ్ల నరేష్, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, గ్రామ కమిటీ అధ్యక్షులు, మహిళలు పాల్గొన్నారు.

## సిరిపూర్‌కు వచ్చింది గోరంత.. కావాల్సింది కొండంత..!

-వరి పంట చేతికి వచ్చినా అందని యూరియా..

ఆందోళనలో అన్నదాతలు

మల్లాపూర్ సెప్టెంబర్ 7 (తెలంగాణ పత్రిక):





గ్రామాల్లో యూరియా సంచుల కష్టాలు రోజు రోజుకు పెరిగిపోతున్నాయి. ఓ పక్క వరి పంటకు పొట్ట దశకు వచ్చే పరిస్థితి ఉండటంతో ఈ చాలిచాలని అందని యూరియా సంచుల కోసం అన్నదాతలకు తిప్పలు తప్పడం లేదు. సంచుల కోసం పండుగలు, పబ్బులు, వ్యక్తిగత పనులను సైతం పక్కన బెట్టి యూరియా వచ్చిన కేంద్రాలకు రైతులు వేకువజామునే పరిగెత్తాల్సిన పరిస్థితి ప్రస్తుతం నెలకొంది. ఆదివారం జగిత్యాల జిల్లా మల్లాపూర్ మండలం సిరిపూర్ సహకార సంఘంకు 320 యూరియా సంచులతో కూడిన ఓ లారీ వచ్చింది. ఈ సహకార సంఘం పరిధిలో సిరిపూర్, మొగిలిపేట, నడికుడ గ్రామాలు ఉన్నారు. ఈ విషయం తెలుసుకున్న మూడు గ్రామాలకు చెందిన రైతులు వేకువజామునే కార్యాలయంకు చేరుకొని సంబదిత దరఖాస్తుల జిరాక్స్ ప్రతులతో కార్యాలయం తెరవక ముందే పాటు, చెప్పులు, చీపర్లు, ఖాళీ మద్యం సీసాలు, చెట్ల కొమ్మలు, ఖాళీ యూరియా సంచులు, పాత బట్టలను క్యూ లైన్లో వేచిఉన్నారు. చివరికి కేవలం రైతుల భూముల పట్టాలను బట్టి ఒకటి, రెండు సంచుల చొప్పున సహకార సంఘ సిబ్బంది అందజేశారు. చేసేది ఏమి లేక చాలా మంది రైతులు నిరాశతో వెనుదిరిగారు.

## మదర్ తెరిసా ఆశ్రమలోఅంగవైకల్యం కలిగిన విద్యార్థులకుపండ్లు పంపిణీ చేసిన సీనియర్ జర్నలిస్ట్ బాబురావు

(తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 7 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో)





సమాజంలో ప్రతి ఒక్కరూతమకున్న శక్తి మేర సమాజంలో నిరుపేదలు వివిధ రకాల అంగవైకల్యం కలిగినటువంటి పేదలకు పేద విద్యార్థులకు చేయూతనందించి సమాజాభివృద్ధికి తోడ్పాటు అందించాలని ప్రముఖ సీనియర్ జర్నలిస్ట్,ఇండియన్ జర్నలిస్టుల యూనియన్ ఖమ్మం జిల్లా ఉపాధ్యక్షులుడాక్టరేట్ అవార్డు గ్రహీత మోటపోతుల బాబురావు పేర్కొన్నారు. ఆదివారం ఖమ్మం పట్టణంలోని రఘునాథపాలెం సమీపంలో మదర్ తెరిసా ఆశ్రమలో నిరుపేద అంగవైకల్యం ,డెఫెండం బ్లైండ్ వివిధ రకాల వైకల్యం కలిగినటువంటి నిరుపేద విద్యార్థులు తదితరులకుబాబురావు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమాజంలో అనేక సేవా కార్యక్రమాలు చేయటంతో పాటు జర్నలిజంలో పత్రికా రంగంలో పేరు ప్రఖ్యాతలో పొందటం నీతి నిజాయితీ నిబద్ధతతో ఉండటం పట్ల గ్రహించినటువంటి ఇంటర్నేషనల్ యూనివర్సిటీలో డే స్ప్రేయింగ్ అమెరికా ఇండియా సంయుక్త ఆధ్వర్యంలో తమను గుర్తించి డాక్టరేట్ పట్టాను గౌరవ పురస్కారాన్ని తమకు అందించటం సంతోషాన్ని కలిగించిందని అందుకుగానుఆ శుభ సందర్భాన్ని పురస్కరించుకొని మదర్ తెరిసా ఆశ్రమలో తమకున్న శక్తిమేర యాపిల్ అరటి పండ్లనుఅంగవైకల్యం కలిగినటువంటి వారికి అందించటంజరుగుతోందనిబాబురావు తెలియజేశారు. సుమారు 75 మంది పిల్లలకు మదర్ తెరిసా ఆశ్రమంలో పండ్లు పంపిణీ చేయడం తమకు ఎంతో సంతోషాన్ని కలిగించిందని చెప్పారు. ఈ సందర్భంగా అక్కడ ఉన్నటువంటి వివిధ రకాల అంగవైకల్యం కలిగినటువంటి విద్యార్థులు సమాజంలోని కొందరు పౌరులు అక్కడ జీవిస్తున్నటువంటి విధానం చూసి తమకెంతో బాధ కలిగించిందని చెప్పారు. అటువంటి వారికి తమ కొన్న అవకాశం మేరా సహాయ సహకారాలు అందించాలని ఈ విధమైనటువంటి కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో వారితోపాటు ప్రముఖులు మానవ హక్కుల పరిరక్షణ సంస్థ నాయకులు బెస్త సంజీవరావు,చింతల రవి నీరుడు రాంబాబు సంక గణేష్ రామకృష్ణ అనిత ఆశ్రమ నిర్వాహకులు తదితరులు ఉన్నారు.

PDF created with pdfFactory Pro trial version pdffactory.com

## అంబేద్కర్ యువజన సంఘం సమీక్ష సమావేశానికి హన్మకొండ కు బయలు దేరిన మండల కమిటీ

మంగపేట,సెప్టెంబర్ 08(తెలంగాణ పత్రిక)

తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ యువజన సంఘం (రి.నెం.1033/77) యొక్క 49వ ఆవిర్భావ దినోత్సవం నిర్వహించుటకు సమీక్ష సమావేశం 7 న అంబేద్కర్ యువజన సంఘం వ్యవస్థాపకులు డా "జె బి రాజు, రాష్ట్ర అధ్యక్షులు సిహెచ్ అవిలయ్య వేదిక: నేరెళ్ల వేణుమాధవ్ కళా ప్రాంగణం, పబ్లిక్ గార్డెన్, హన్మకొండ డా "మధుపాక ఎల్లయ్య రాష్ట్ర ఉపాధ్యక్షులు,తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ యువజన సంఘం ఉమ్మడి వరంగల్ జిల్లా పరిధిలో 49వ అంబేద్కర్ యువజన సంఘం ఆవిర్భావ దినోత్సవాన్ని



సెప్టెంబర్ 21న ఘనంగా నిర్వహించుటకు సమీక్ష సమావేశనికి బయలు దేరిన మంగపేట మండల అంబేద్కర్ యువజన సంఘం మండల కమిటీ,అంబేద్కర్ ఆశయాల కోసం పని చేస్తాం ఆశయాలను నెరవేరస్తా%శీ% డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ ఆశయాలు కొనసాగిస్తాం సీనియర్ నాయకులు కర్రీ శ్యామ్ బాబు, రాష్ట్ర ప్రచార కార్యదర్శి దిగొండ కాంతారావు, మండల అధ్యక్షులు గుగ్గిళ్ల సురేష్, ప్రధానకార్యదర్శి జానపట్ల జయరాజు, ఉపాధ్యక్షులు గాదె శ్రీనివాస చారి, కర్రీ శ్రీను, కోశాధికారి యాసం హరీష్, నిమ్మగడ్డ ప్రవీణ్, అంబేద్కర్ యువజన సంఘం సమీక్ష సమావేశానికి బయలుదేరిన మంగపేట మండల అంబేద్కర్ యువజన సంఘం నాయకులు.

## సేవాలాల్ మహారాజ్ తండా గ్రామంలో బంజారా న్యాయ పోరాట సమ్మేళనం

అక్కన్నపేట్ మండల్. తెలంగాణ పత్రిక.06

మన బంజారా ఆరాధ్య దైవం సద్గురు సేవాలాల్ మహారాజ్ తండా పేరుతో నూతన గ్రామపంచాయతీ ఏర్పాటు చేసుకోవడం జరిగింది కానీ అగ్ర కులాల వారు గతంలో సేవాలాల్ మహారాజ్ తండా గ్రామపంచాయతీ ఏర్పాటుకు చాలా ఎత్తుగడలతో ఆరాధ్య దైవం అటువంటి సేవాలాల్ మహారాజ్ పేరును అడ్డుకునే ప్రయత్నం చేశారు హైకోర్టులో కేసు వేశారు చాలెంజిగా తీసుకొని మన గిరిజన నాయకులు మరియు సేవాలాల్ మహారాజ్ తండకు చెందిన యువకులు నాయకులు అందరూ కలిసి హైకోర్టులో కౌంటర్ ఎయ్యడం జరిగింది పరిశీలించిన హైకోర్టు గిరిజన తెగల సంబంధించిన ప్రత్యేక 2018 గ్రామపంచాయతీ చట్టం షెడ్యూల్ యాక్టు 8 ప్రకారం గిరిజన బంజారాలకు సానుకూలంగా సేవాలాల్ మహారాజ్ గ్రామపంచాయతీగా తీర్పు ఇచ్చింది తదుపరి పరిణామం కుట్రలు కుతంత్రాలతో రగిలిపోతున్న రెడ్డి కులస్తులు సేవాలాల్ మహారాజ్ గ్రామపంచాయతీ పేరును ఎట్టి పరిస్థితిలోనూ పేరును మార్చాలని ఉద్దేశంతో సేవాలాల్ మహారాజ్ గ్రామపంచాయతీలో ఓట్లు మార్పులు చేర్పులు ముగింపు అయ్యే టైములో దాదాపు 200 ఓట్లు రెడ్డి కులస్తుల ఓట్లు గ్రామపంచాయ తీలో చేర్చడం జరిగింది దీని ద్వారా కొంతమంది అమాయకులైన గిరిజన నాయకులను మందు బానిసగా చేసుకొని నిన్ను సర్పంచి ఎంపిటిసి చేస్తామని చెప్పి గెలిపిస్తాము తదుపరి నువ్వు చేయాల్సిన పని సేవాలాల్ మహారాజ్ గ్రామపంచాయతీ పేరును తొలగించాలి అని కొంతమంది అమాయకులైన గిరిజనులను ఆసరాగా తీసుకొని కుట్ర పన్నుతున్నారు కావున మన గిరిజన ఆరాధ్య దైవం అటువంటి సేవాలాల్ మహారాజ్ పేరును



తొలగించకుండా ఉండటానికి మనం ముందుగానే ఒక బంజారా న్యాయ సమ్మేళనం పేరుతో వాళ్లకు బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో గిరిజన సంఘ నాయకులు మాలోతు బీలు నాయక్, గుగులోతు తిరుపతి నాయక్, గుగులోతు రాజు నాయక్ ధరావత్ తిరుపతి నాయక్, నువ్వు నావత్ మోహన్ నాయక్, మాలోత్ సత్యం నాయక్, భూక్య కృష్ణ నాయక్, బిక్షపతి నాయక్, మోహన్ నాయక్, లక్పతి నాయక్, భాస్కర్ నాయక్, హరిలాల్ నాయక్, సతీష్ నాయక్, రాజు నాయక్, రైనా నాయక్ ఆటో శీను తదితరులు పాల్గొన్నారు.

## ఆత్మీయ వీడ్కోలు అభినందనలు

(తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 7 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో)

ఈరోజు GHS రికాబ్ బజార్ పాఠశాల నందు గత నాలుగు సంవత్సరాలుగా ఉమ్మడి ఖమ్మం జిల్లా ఓపెన్ స్కూల్ కోఆర్డినేటర్ గా పనిచేసి బదిలీపై వెళ్లిన శ్రీ మద్దినేని పాపారావు కి ఖమ్మం మరియు భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల ఓపెన్ స్కూల్స్ సెంటర్ కోఆర్డినేటర్లు మరియు అసిస్టెంట్ కోఆర్డినేటర్లు ఆత్మీయ వీడ్కోలు అభినందన సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ప్రసంగించిన వక్తలు చదువు మధ్యలో మానేసిన వారికి వారి పనులు చేసుకుంటూనే ఓపెన్ స్కూల్ ద్వారా పదవ తరగతి లేదా ఇంటర్మీడియట్ పూర్తి చేయవచ్చునని, ప్రతి ఒక్కరూ ఈ అవకాశమును సద్వినియోగం చేసుకోవాలని రెండు జిల్లాలలోని ప్రతి మారుమూల ప్రాంతానికి శ్రీ మద్దినేని పాపారావు తెలియజేసి ఓపెన్ స్కూల్ నందు అడ్మిషన్ల



పెంచుటకు విశేష కృషి చేశారని, ఓపెన్ స్కూల్ పరీక్షలను పారదర్శకంగా నిర్వహించి ఓపెన్ స్కూలుకు మంచి గుర్తింపు తీసుకువచ్చారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిలుగా DCEB సెక్రటరీ శ్రీ కనపర్తి వెంకటేశ్వర్లు, మాజీ DCEB సెక్రెటరీ శ్రీ ఎం నారాయణ, ప్రస్తుత ఓపెన్ స్కూల్ జిల్లా కోఆర్డినేటర్ శ్రీ కూరపాటి మంగపతి రావు, కొత్తగూడెం గవర్నమెంట్ జూనియర్ కాలేజీ ప్రిన్సిపల్ రమేష్, నేలకొండపల్లి మండలం ఎంఈఓ శ్రీ D చలపతిరావు, ఓపెన్ స్కూల్ సెంటర్



కోఆర్డినేటర్లు కట్టా శేఖర్ రావు,G రమేష్,SK నాజర్, హుస్సేన్, సతీష్ కుమార్ రెడ్డి, విజయకుమార్,రామారావు, సత్యజిత్,వంశీ, శోభన్, ఏక స్వామి రెడ్డి, హుస్సేన్, రంగారెడ్డి, జలంధర్, దయానంద్, ఆదిశేషు, శ్రీ వేణు, శ్రీను,రామారావు, డి వెంకటేశ్వరావు, రమేష్ , దశరధ రామ్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎస్టీ ఉప తెగల మధ్య అనిశ్చిత పరిస్థితిని తెరదించాలి

-1976లో పార్లమెంట్ ఆమోదంతో ఎస్టీ జాబితాలో చేర్చబడ్డ ఉపకులాలు (లంబాడీ, ఎరుకల, యానాది) పేర్లతో కూడిన జాబితాను సుప్రీం కోర్టులో సమర్పించాలి

-ఈ నెల 14న భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలో వేలాదిమంది లంబాడీ బిడ్డలతో భారీ ర్యాలీ

-భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లంబాడీ కుల, ఉగ్యోగ, ఉపాధ్యాయ సంఘాల జేఏసీ డిమాండ్

కొత్తగూడెం ఆర్ సి సెప్టెంబర్ 7 (తెలంగాణ పత్రిక )

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా. కొత్తగూడెం క్లబ్ లో ఆదివారం ఏర్పాటు చేసిన రౌండ్ టేబుల్ సమావేశంలో లంబాడీ కుల ఉద్యోగ ఉపాధ్యాయ సంఘాల జేఏసీ నాయకులు పాల్గొని మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎస్టీ ఉప తెగల మధ్య అనిశ్చిత పరిస్థితిని తెరదించాలి. 1976లో



పార్లమెంట్ ఆమోదంతో ఎస్టీ జాబితాలో చేర్చబడ్డ ఉపకులాలు (లంబాడీ, ఎరుకల, యానాది) పేర్లతో కూడిన జాబితాను 9 తారీకున సుప్రీం కోర్టులో సమర్పించాలని డిమాండ్ చేశారు. ఈనెల 14న లక్ష్మీదేవి పల్లి మండల కేంద్రంలోని మార్కెట్ యార్డు నుంచి కొత్తగూడెం పోస్ట్ ఆఫీస్ సెంటర్ వరకు వేలాది మంది లంబాడీ బిడ్డలతో భారీ ర్యాలీ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు గుగులోత్ రాజేష్ నాయక్, ఇస్లావత్ లక్ష్మణ్ నాయక్, లావుడియా ప్రసాద్, మూడ్ బాలాజీ, లాల్ సింగ్, రాములు, హత్తిరామ్, శ్రీనివాస్, సత్యనారాయణ, రమేష్ రాథోడ్, భూక్యా రాంబాబు, మంగీలాల్, మాలోత్ గాంధీ, భోజ్యా నాయక్, బోడ లాలు, వీరు నాయక్, దేవీలాల్, తారా సింగ్, ఎల్వీ, బాలు, రాందాస్, చందర్ నాయక్, అమర్ సింగ్, రవి రాథోడ్, గడ్డం శ్రీనివాస్, కృష్ణ, దస్రు, హర్యా నాయక్, గోబ్రియా నాయక్, మోతిలాల్, భద్రు, రమేష్ రాథోడ్, రాంబాబు, కాన్సిరాం, కేశవ్, పూర్ణచందర్ నాయక్, భానోత్ శ్రీనివాస్ నాయక్, లచ్చు, హుస్సేన్, శంకర్, వీరన్న, కుశాల్ నాయక్, సీతారాం నాయక్, వెంకట్, మూడ్ అశోక్, మూడ్ జయరాం, బాబూలాల్, రాము, డాక్టర్ వెంకన్న, నాగేష్, వెంకట్, మోహన్, కిషన్, దుర్గాప్రసాద్, హరిలాల్, శీను, సాగర్, గణేష్ మహారాజ్, బోడా పునియా జేఏసీ నాయకులు పాల్గొన్నారు.

## సమిష్టి కృషితో జిల్లాలో ప్రశాంతంగా ముగిసిన గణేష్ నిమజ్జనం

-జిల్లా ఎస్పి అశోక్ కుమార్

-క్షేత్ర స్థాయిలో కష్టపడి విధులు నిర్వర్తించిన అదికారులు, సిబ్బందిని అభినందించిన ఎస్పీ

జగిత్యాల పట్టణం (తెలంగాణ పత్రిక) సెప్టెంబర్ 7

గత నెల 27వ తేదీన ప్రారంభమైన గణేష్ నవరాత్రి ఉత్సవాలు జిల్లాలో ప్రశాంతంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సమిష్టి కృషితో నిమజ్జనాన్ని ప్రక్రియ పూర్తి చేయడం జరిగింది అని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపిఎస్ తెలిపారు. జిల్లాలో 3500 పైగా గణేష్ మండపాల నుండి విగ్రహాలు శాంతియుత వాతావరణంలో నిమజ్జనం చేయబడ్డాయిని నిమజ్జన ప్రాంతాల్లో పోలీసులు, రెవెన్యూ, మున్సిపల్, అగ్నిమాపక, ఆరోగ్యశాఖలు సహకారంతో సమన్వయంగా



పనిచేయడం వల్ల ఎటువంటి ఇబ్బందులు తలెత్తలేదని ఎస్పీ అన్నారు.గడిచిన 11 రోజులపాటు 24 గంటలు పని చేసిన పోలీస్ అధికారులు, క్షేత్రస్థాయిలో పనిచేసే సిబ్బంది యొక్క కృషి వల్లనే గణేష్ ఉత్సవాలను విజయవంతంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నిర్వహించుకున్నామని దీనికి కృషి చేసిన పోలీస్ అధికారులను, సిబ్బందిని జిల్లా ఎస్పీ అభినందించారు.అదేవిధంగా నిమజ్జనం జరిగే ప్రాంతాల్లో ట్రాఫిక్ నియంత్రణలో ట్రాన్స్‌జెండర్స్ సక్రమంగా విధులు నిర్వర్తించి తమ వంతు పాత్ర పూర్తి చేసినందుకు అభినందనలు తెలియజేశారు.జిల్లా ప్రజలు, మండపాల నిర్వాహకుల సహకారం వల్ల గణేష్ ఉత్సవాలు,నిమజ్జనం ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండ సాఫీగా ముగిసిందని ఈ సందర్భంగా జిల్లా ప్రజలకు, మండపాల నిర్వాహకులకు ఎస్పీ గారు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తూ రాబోవు రోజుల్లో జరిగే పండుగలను ఇదే స్ఫూర్తితో జరుపుకోవాలని కోరారు.

## గణపతి నవరాత్రులు, నిమజ్జనం బ్రహ్మాండంగా జరిగాయి

-మిలాద్ ఉన్ నబీ వేడుకలు విజయవంతం చేద్దాం

-సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి



కరీంనగర్ తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 7:

గణపతి నవరాత్రి ఉత్సవాలు, నిమజ్జన కార్యక్రమాలు బ్రహ్మాండంగా జరిగాయని సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి అన్నారు.ఆర్ అండ్ బి అతిథి గృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కలెక్టర్ పమేలా సత్పతి,పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం,మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్,అడిషనల్ కలెక్టర్లు అశ్విని తానాజీ వాఖడే,లక్ష్మి కిరణ్,సంభంధిత శాఖల అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేస్తూ భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు చూసుకున్నారని కాంగ్రెస్ ప్రభుత్వంలో అన్ని వర్గాల ప్రజలు సుఖ సంతోషాలతో ఉండే విధంగా పరిపాలన ఉంటుందని నరేందర్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం జరిగే మిలాద్ ఉన్ నబీ వేడుకలు కూడా విజయవంతం చేయాలని అధికారులను నరేందర్ రెడ్డి కోరారు.

## వినూత్న ఆలోచనకు శ్రీకారం చుట్టిన చిట్టాపూర్ యువకులు

-ఇంటింటికి 500 మొక్కల పంపిణీ

మల్లాపూర్ సెప్టెంబరు 07 (తెలంగాణ పత్రిక)



పర్యావరణ పరిరక్షణలో భాగంగా వినూత్న ఆలోచనకు శ్రీకారం చుట్టిన యువకులు మట్టి వినాయకుడిని ప్రతిష్టించడమే కాకుండా ఐదు వందల మొక్కలను ప్రతి ఇంటికి పంపిణీ చేశారు. జగిత్యాల జిల్లా మల్లాపూర్ మండలం చిట్టాపూర్ గ్రామానికి చెందిన ఫ్రెండ్స్ స్టార్ యూత్ సభ్యులు 9 రోజుల పాటు పూజలు అందుకున్న మట్టి గణపతిని ఉన్న చోటనే గోదావరి జలాలను తీసుకువచ్చి నిమజ్జనం చేసి అందరికి ఆదర్శంగా నిలిచారు. అంతే గాక అదే మట్టిని పూల మొక్కలలో వేసి భక్తులకు ఉచితంగా పంపిణీ చేశారు. వినూత్నంగా కార్యక్రమాన్ని నిర్వహించిన యువకులను గ్రామ ప్రజలు అభినందించారు.

## బోధన్ షర్బతి కెనాల్ బ్రిడ్జి మరమ్మత్తులు పనులను వేగవంతం పెంచాలి





తెలంగాణ పత్రిక .సెప్టెంబర్ 7.

బోధన పట్టణంలోని ఇటీవల భారీ వర్షాల కారణంగా బాన్సువాడ వెళ్లే ప్రధాన రహదారి షర్బతి కెనాల్ బ్రిడ్జి మరమ్మత్తులు పనులు వేగవంతంగా పూర్తి చేయాలని స్థానిక సంబంధించిన ప్ అధికారులకు బస్టాండ్ ప్రాంతంలో ఉన్న వ్యాపారస్తులు కోరుతున్నారు. బోధన్ బస్టాండ్ ప్రాంతంలోకి వచ్చే బాన్సువాడ బస్సులకు షర్బతి కెనాల్ బ్రిడ్జి మరమ్మత్తుల పనులు రాకపోకల మధ్య అంతరాయం ఏర్పడిందని ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలో ఉన్న వ్యాపారస్తులు తమ వ్యాపారం దెబ్బతింటుందని వాపోయారు.. బాన్సువాడ కి సంబంధించిన వెళ్లే బస్సులు పూర్తిగా దారిమళ్లించి అంబేద్కర్ చౌరస్తా కి వచ్చి అక్కడినుండి ప్రయాణికులని బస్సులో ఎక్కించుకొని తిరిగి బాన్సువాడ కి వెళ్లడం వలన అంబేద్కర్ చౌరస్తా ఒక బస్టాండ్ గా మారిపోయిందని వ్యాపారస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కానీ ఆర్టీసీ బస్టాండ్ ఉన్న దుకాణాలకు ఒక నెల మాసము నుండి వినియోదారుల వ్యాపారం లేకపోవడం వల్ల వ్యాపారం దెబ్బతిన్నాయని వ్యాపారస్తులు పేర్కొన్నారు. బస్టాండ్ లో ఉన్న వ్యాపారస్తులు నెలకు ముప్పై నుండి నలభై వేల వరకు అర్టిసికి అద్దె కడుతున్నామని వ్యాపారస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. బోధన్ ప్రాంత స్థానిక రెవెన్యూ అధికారి సబ్ కలక్టర్, మున్సిపాలిటీ శాఖ, ఆర్ అండ్ బి శాఖ, షర్బతి కెనాల్ బ్రిడ్జి మరమ్మత్తు పనులు వేగవంతం పెంచి తొందరగా పూర్తిచేయాలని. బోధన్ పట్టణ ప్రజలు మరియు బస్టాండ్ లో ఉన్న వ్యాపారస్తులు షాదుల్,లతీఫ్, గంగాధర్, రమేష్,నహీం, ప్రభుత్వ అధికారులకు కోరుతున్నారు.

PDF created with pdfFactory Pro trial version pdffactory.com

# జి టి ఆర్ కాలనీలో లడ్డు వేలం



సదాశివపేట, సెప్టెంబర్ 7 (తెలంగాణ పత్రిక)



శనివారం నాడు వినాయక నిమర్జనం సందర్భంగా సదాశివపేట పట్టణంలోని జిటిఆర్ కాలనీలో లడ్డు వేలం జరపగా కాలనీకి చెందిన ఇప్పపల్లి రాజు పటేల్ 27 వేల రూపాయలు లడ్డును స్వాధీనపరచుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన సంతోషం వ్యక్తపరుస్తూ ఆ గణనాథుని లడ్డు ప్రత్యేకమైనదని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు జేటీఆర్ డెవలపర్ తుల్జారాం, పట్నం సుభాష్,పోల పెద్ద సిద్ధిరాములు , సోలాపురం నర్సింహులు, రాయపాడు రమేష్, నవీన్ కుమార్, రాజ్ కుమార్, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# వినాయక నిమజ్జనంలో అపశృతి

మల్లాపూర్ సెప్టెంబర్ 07 ( తెలంగాణ పత్రిక)



వినాయక నిమర్జనం ఉత్సవాలు ఆనందంగా సాగుతుండగా మండలం లోని ముత్యం పేట గ్రామం లో విషాదం చోటు చేసుకుంది.స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం ముత్యం పేట గ్రామానికి చెందిన యువకుడు చిట్యాల అరవింద్ వినాయక నిమర్జనం లో టపాకాయలు కాల్చుతుండగా కొన్ని టపాకాయలు పేలక పోవడం తో పరిశీలించడానికి దగ్గరికి వెళ్ళడం తో ఒక్కసారిగా టపాకాయలు పేలడంతో యువకుడు చిట్యాల అరవింద్ తీవ్రంగా గాయపడ్డాడు. కళ్ళు, ముఖం దెబ్బతినడంతో రక్తపుమడుగులో కుప్పకూలిపోయాడు. స్థానికులు ఆందోళన చెందుతూ వెంటనే నిజామాబాద్ ఆసుపత్రికి తరలించారు. గాయపడిన వ్యక్తి పరిస్థితి విషమంగా ఉన్నట్లు వైద్యులు తెలిపారు. ఈ ఘటనతో వినాయక నిమర్జన వేడుకల్లో ఒక్కసారిగా కలకలం రేగింది. స్నేహితులు, కుటుంబ సభ్యులు కన్నీటి పర్యంతమయ్యారు.

## మాల మహానాడు మంథని నియోజకవర్గం ఇంచార్జీగా కందుగుల రాజన్న



కాటారం( తెలంగాణ పత్రిక)

జాతీయ మాల మహానాడు జాతీయ అధ్యక్షులు అద్దంకి దయాకర్ ఆదేశాల మేరకు తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు పిల్లి సుధాకర్ ఆధ్వర్యంలో కాటారం మండలంకు చెందిన కందుగుల రాజన్న ను మంథని నియోజకవర్గం ఇంచార్జీ గా నియమించడం జరిగినది. ఆదివారం రోజున మంథని పట్టణంలోని డాక్టర్ బి ఆర్ అంబేడ్కర్ మాల మహానాడు కమ్యూనిటి హాల్ లో రాష్ట్ర ఉపాధ్యక్షులు నూకల బాణయ్య చేతుల మీదుగా నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కందుగుల రాజన్న మాట్లాడుతూ ఈ నెల 8 సోమవారం రోజున మంథని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మాల సామాజిక వర్గానికి జరిగిన రోస్టర్ విధానం రద్దు చేయాలని వినతి పత్రం అందజేయడం జరుగుతుందని అన్నారు. త్వరలో జాతీయ మాల మహానాడు నియోజకవర్గం, డివిజన్, మండల కమిటిలను ఏర్పాటు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం నాయకులు అప్పాల పోచమల్లయ్య, టీం అధ్యక్షులు నూకల శంకర్, మండల అధ్యక్షులు జంజర్ల రాజు, ఎరుకల ప్రవీణ్, బండి రాజయ్య, కొవ్వూరి రాజలింగు, కొవ్వూరి వేణు ప్రసాద్, పసుల పోచయ్య, బొడ్డేల్లా రవి, ఆర్ల జ్ఞాని, డికొండ లక్ష్మణ్, జంజర్ల శ్రీనివాస్, ఆర్ల సందీప్, లింగాల సురేష్, నవ రమేష్, రావుల మొగిలి, వెంకటేష్ లు పాల్గొన్నారు.

## డోంగ్లి మండలంలో 3200 ఎకరాలు పంట నష్టం

మద్నూర్ ( తెలంగాణ పత్రిక)



ఇటీవల కురిసిన భారీ వర్షాలకు డోంగ్లీ మండలంలో పంట నష్ట సర్వే కొనసాగుతోందని డోంగ్లీ మండల వ్యవసాయ అధికారి శివకుమార్ తెలిపారు. ఇప్పటికీ సుమారుగా 3,200 ఎకరాల్లో పంట నష్టం వాటిల్లిందని ఈ సందర్భంగా వారు తెలిపారు. అదేవిధంగా ఏఈవోలతో పంట నష్టం గురించి క్షేత్రస్థాయిలో పరిశీలన కొనసాగుతున్నట్లు మండల ఏవో శివకుమార్ వివరించారు.

# ఖమ్మం జిల్లా మహిళా కాంగ్రెస్ జనరల్ బాడీ సమావేశం ఘనంగా నిర్వహణ

(తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 7 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో)



ఖమ్మం జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు శ్రీమతి సౌజన్య ఆధ్వర్యంలో జిల్లా జనరల్ బాడీ సమావేశం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షురాలు శ్రీమతి జి. శైలజా రెడ్డి, జనరల్ సెక్రటరీ శ్రీమతి రామాదేవి, సెక్రటరీ శ్రీమతి పవని ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.జిల్లా వ్యాప్తంగా మహిళా కాంగ్రెస్ కమిటీ సభ్యులు, స్థానిక సంస్థల అనుబంధ సభ్యులు పెద్ద ఎత్తున హాజరై, సమావేశాన్ని విజయవంతం చేశారు. ఈ సందర్భంగా పార్టీ అభివృద్ధి, మహిళా కాంగ్రెస్ విస్తరణ, మహిళా నాయకత్వాన్ని బలోపేతం చేయడం, కార్యకర్తల చైతన్యం పెంపుదల వంటి అంశాలపై సమగ్రంగా చర్చించారు. ప్రధాన విషయాలు మహిళలు రాజకీయాల్లో చురుకైన పాత్ర పోషించాల్సిన అవసరం. గ్రామ స్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు మహిళా కాంగ్రెస్ విస్తరణపై కృషి. మహిళల హక్కుల పరిరక్షణ, సాధికారత కోసం ప్రత్యేక కార్యక్రమాల రూపకల్పన. రాబోయే ఎన్నికలలో మహిళా కాంగ్రెస్ శక్తిని ప్రదర్శించేందుకు వ్యూహాత్మక కార్యాచరణ. రాష్ట్ర ఉపాధ్యక్షురాలు శ్రీమతి జి. శైలజా రెడ్డి మాట్లాడుతూ:"మహిళా కాంగ్రెస్ ప్రతి గ్రామంలో బలంగా వేర్లు వేసుకోవాలి. మహిళల హక్కుల పరిరక్షణతో పాటు, సమాజంలో వారి పాత్రను మరింత బలంగా ప్రతిపాదించాల్సిన అవసరం ఉంది. కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలు ప్రజల్లోకి చేర్చడానికి ప్రతి కార్యకర్త చురుకుగా కృషి చేయాలి. రాబోయే రోజులు కాంగ్రెస్ పార్టీ పునరుద్ధరణకు అనుకూలంగా ఉంటాయి. అందుకు మనమంతా ఐక్యంగా పని చేయాలి" అని పేర్కొన్నారు. జనరల్ సెక్రటరీ శ్రీమతి రామాదేవి మాట్లాడుతూ:"ప్రతి మహిళా కార్యకర్త తాను ఒక నాయకురాలిననే భావనతో ముందుకు సాగాలి. ఇంటి పరిమితుల్లో మాత్రమే కాకుండా, సమాజ నిర్మాణంలో మహిళల పాత్ర అత్యంత ముఖ్యమైనది. కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ మహిళల పక్షాన నిలబడింది" అని తెలిపారు. సెక్రటరీ శ్రీమతి పవని మాట్లాడుతూ:"ప్రజా సమస్యలను గుర్తించి, వాటి పరిష్కారానికి మనం వంతు పాత్ర పోషించాలి. మహిళా కాంగ్రెస్ ఒక శక్తివంతమైన వేదిక. ఈ వేదిక ద్వారా ప్రతి మహిళకు తన సామర్థ్యాలను చూపించే అవకాశం ఉంది" అని అన్నారు. ఈ కార్యక్రమం లో పాల్గొన్న మహిళా నాయకులు, భవిష్యత్‌లో ప్రతి గ్రామంలో మహిళా కాంగ్రెస్ యూనిట్లను బలపరచడం, ప్రజా సమస్యలపై పోరాటానికి ముందుండడం, కాంగ్రెస్ పార్టీ జెండా మరింత ఎగురవేయడం కోసం కట్టుబడి ఉన్నట్లు తెలిపారు.

# ఎదురెదురుగా రెండు కార్లు ఢీ

-ఇద్దరికీ తీవ్ర, మరో ఇద్దరికి స్వల్ప గాయాలు

ముధోల్, 07సెప్టెంబర్(తెలంగాణ పత్రిక)

ఎదురెదురుగా రెండు కార్లు ఢీకొని ఇద్దరికీ తీవ్ర,మరో ఇద్దరి కి స్వల్ప గాయాల పాలైన సంఘటన మండ లంలోని తరోడ గ్రామం వద్ద ఆదివా రం రాత్రి జరిగినట్లు ముధోల్ ఎస్సై బిట్ల పెర్సిస్ తెలిపారు. ఆమె తెలిపి న వివరాలు ప్రకారం .. బైంసా నుండి నిజామాబాద్ కు కారులో వెళ్తున్న నిజామాబాద్ జిల్లా నీల గ్రామానికి చెందిన బలరాం, వర్ని గ్రామానికి చెంది న అనసూయలకు కాళ్లు విరిగి తీవ్ర గాయాలయ్యాయి. అదే విధం గా నిజామాబాద్ నుండి భైంసాకు కారులో వెళ్తున్న నిజామాబాద్ జిల్లా నీలా గ్రామానికి చెందిన అనురాధ, నవ్య శ్రీలకు స్వల్పగాయాలయ్యాయి అన్నారు.వెంటనే గాయాలపాలైన వారిని చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించా





రు. మేరకు కేసు నమోదు చే సుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై పేర్కొన్నారు

# స్వతంత్ర విదేశాంగ విధానం ప్రధానం

(తెలంగాణ పత్రిక)

తియాన్‌జిన్ రేవు పట్టణం షాంఘై సహకార సమితి (ఎస్.సి.వో) శిఖరాగ్ర సమావేశానికి ఘనంగా ఆతిథ్యమిచ్చింది. ఎస్.సి.వో తన పరిధిని విస్తరించుకుని ఆర్థిక సహకారం, సాంస్కృతిక సంబంధాలు, ఇంధన రంగాలను కూడా చేర్చుకుంది. భారత్, పాకిస్తాన్‌లు 2017లో దీనిలో పూర్తి స్థాయి సభ్యులుగా చేరగా తర్వాత ఇరాన్ 2023లో, బెలారస్ 2024లో చేరాయి. 21వ శతాబ్ది సవాళ్లనూ అవకాశాలను ఎస్.సి.వో స్వీకరించిందని చెప్పడానికి సంకేతమా అన్నట్లు చైనా ఇటీవలి కాలంలో సాధించిన ఆశ్చర్యకర పురోగమనాన్ని ప్రతిబింబించే ప్రదర్శన నిర్వహించింది. శిఖరాగ్ర వేదిక పక్కనే వున్న మీడియా కేంద్రం వద్ద జరిగిన ఈ ప్రదర్శనలో మానవశక్తి రోబోలనూ, కృత్రిమ మేధ ఎ.ఐ తో నడిచే వ్యవస్థను ప్రదర్శించింది. భద్రతనూ జవాబుదారీతనాన్ని పెరుగు పర్చుకునే క్రమంలో ఎ.ఐ ని ఉపయోగించుకోవడంలో చిక్కులను తగ్గించుకోవడానికి సహకరించుకోవాలని సభ్యదేశాలు అంగీకారానికి వచ్చాయి. ప్రస్తుతం క్లిష్టమైన సమయం నడుస్తున్నది. అమెరికా అధ్యక్షుడు ట్రంప్ సంతలో ఎద్దు వచ్చిపడిన తరహాలో టారిఫ్ దురాక్రమణ చేస్తున్నాడు. ఇలాంటి నేపథ్యంలో తియాన్‌జిన్ సమావేశం కీలకంగా దృష్టిని ఆకర్షించడం సహజం. అమెరికాను మళ్లీ గొప్ప స్థానంలోకి తీసుకు రావాలంటున్న (ఎం.ఎ.జి.ఎ) ట్రంప్ ఎజెండాతో ఇప్పటి వరకూ నిబంధనల ప్రకారం నడుస్తున్న వాణిజ్య వ్యవస్థను తనకే అత్యధిక లాభాలు చేకూర్చే విధంగా ద్వైపాక్షిక ఒప్పందాల దిశలోకి మారుస్తున్నది. ఈ కారణంగా- అమెరికా నాయకత్వంలోని ప్రపంచ వ్యవస్థకు మరింత వేగవంతమైన తక్షణ ప్రతిస్పందన కావాలనే హడావుడి పెరిగిన అంశాన్ని ఇది పట్టి చూపించింది. ఈ మార్పు నిస్సందేహంగా ఒక బహుళ ధృవ ప్రపంచం అవసరాన్ని నాటకీయమైన రీతిలో కళ్లకు కట్టింది.ట్రంప్ ఉన్మాదానికి పాఠం ఇండియా రష్యా నుంచి చమురు కొని ఎక్కువ లాభానికి అమ్ముకుంటున్నదనే సాకు ప్రధానంగా ముందుకు తెచ్చి భారత్, బ్రెజిల్ దేశాలపై ట్రంప్ టారిఫ్‌లు దారుణంగా వేటు వేశాయి. నిజానికి ట్రంప్ ఉన్మాదపూరితంగా తయారైనాడు. "ఇండియా మాపై అంతటి హెచ్చు టారిఫ్‌లు విధించింది. మాతో వాణిజ్యం చేసే అనేక దేశాలు ఆ కారణంగా దానికి అమ్మకాలు చేయలేకపోతున్నాయి." అనీ, భారత దేశ "ఆర్థిక వ్యవస్థ నిర్జీవంగా" తయారైందనీ, దాంతో వ్యాపారం చేయడమంటే "కోరి ఏకపక్ష వినాశనం" కొని తెచ్చుకోవడమేననీ నోరు పారేసుకున్నాడు. సైనిక ఘర్షణల విరమణలో తన పాత్రకు భారత్ తగినంత గుర్తింపునివ్వలేదని కూడా ట్రంప్ కుదేలైపోయాడు. ఆయన సహాయకులొకరైతే రష్యా ఉక్రెయిన్‌పై యుద్ధం చేయడానికి భారత్ కారణమనేంత వరకూ వెళ్లారు. ఇవన్నీ ఎంత వరకూ నిజాలో ఎవరైనా ఊహించుకోవచ్చు. అయితే ఇక్కడ సందేశం భారత్‌కు మాత్రమే కాదు. తమకు సంతృప్తికరమైన విధంగా ద్వైపాక్షిక ఒప్పందం కుదుర్చుకునే విధంగా భారత్‌ను లొంగదీసు కోవడమే ఇక్కడ అమెరికా ప్రధానోద్దేశం. బహుళ ధృవ ప్రపంచ దృశ్యం, సామర్థ్యం, సత్తా ఏమిటో తియాన్‌జిన్ చూపెట్టింది. సీ జిన్‌పింగ్, వ్లాదిమిర్ పుతిన్, నరేంద్ర మోడీలు అక్కడ వుండటం సుస్థిర ప్రపంచ వ్యవస్థను నొక్కి చెప్పింది. ప్రాంతీయ, ప్రపంచ భద్రతపై ఎస్.సి.వో కేంద్రీకరించింది. తియాంజియన్ డిక్లరేషన్ ఏ మాత్రం అస్పష్టత లేకుండా ఇలా ప్రకటించింది:"ఇజ్రాయిల్, అమెరికాల సైనిక దాడులను తీవ్రంగా ఖండించింది. అవి అంతర్జాతీయ చట్టాలనూ ఐక్యరాజ్యసమితి చార్టర్‌ను ఉల్లంఘించేవిగా వున్నాయి. ఇరాన్ సార్వభౌమాధికారానికి తూట్లు పొడిచేవిగా జరిగాయి" అని పేర్కొంది. గతంలో ఈ ఒక్క అంశంపై ఎస్.సి.వో చేసిన ప్రకటనపై ఇండియా తీసుకున్న అస్పష్టమైన వైఖరికి పూర్తి భిన్నం. ఈ నిర్ణయం తీసుకోవడంలో తాము పాలుపంచుకోలేదని అప్పట్లో విదేశాంగ శాఖ ప్రతినిధి ప్రకటించారు. 'విచారం వెలిబుచ్చడం' వరకే పరిమితమై చర్చలు జరపాలనీ, దౌత్య మార్గాలు చూడాలనీ చెప్పింది. గాజాలో ఇజ్రాయిల్ మారణకాండ పట్ల కూడా గతంలో ఇదే వైఖరిని ప్రకటించింది. అమెరికా ఆ నేరంలో కడదాకా భాగస్తురాలైంది. ఈ వైఖరి మార్పును తియాన్‌జిన్ తీర్మానం నొక్కి చెబుతున్నది. పాలస్తీనా, ఇజ్రాయిల్ ఘర్షణ తీవ్రం కావడం పట్ల తీవ్ర ఆందోళన వెలిబుచ్చింది. అనేకానేక పౌర మరణాలు, గాజాలో విపత్కరమైన మానవీయ సంక్షోభ పరిస్థితులకు కారణమైన చర్యలను ఖండించింది. ప్రధాన సంకేతం తియాన్‌జిన్ సమావేశానికి ముందు మోడీ, జిన్‌పింగ్‌లు శిఖరాగ్ర సమావేశం జరిపినప్పుడే




గాలి ఎటు వీస్తున్నదీ స్పష్టమైపోయింది. భారత్, చైనాలు భాగస్వాములేగానీ విరోధులు కాద' న్నది ఉమ్మడి స్ఫూర్తిగా వచ్చిన ప్రధాన సందేశం. బహుళ ధృవ ప్రపంచం, వాణిజ్య స్వేచ్ఛను ప్రముఖంగా చెబుతూ న్యాయమైన, సహేతుకమైన పరస్పర అంగీకార యోగ్యమైన పరిష్కారాలను కనుగొనాలని ఈ రెండు గొప్ప పొరుగు దేశాలు అవగాహనకు వచ్చాయి. విదేశాంగ శాఖ విడుదల చేసిన ప్రకటన పేర్కొన్నట్టుగా ప్రపంచ వాణిజ్య సుస్థిరత సాధించడంలో ఉభయ దేశాల ఆర్థిక వ్యవస్థల పాత్రను ప్రస్తావించాయి. విధానపరమైన స్వీయ నిర్ణయాధికారాన్ని ఇరు దేశాలు పాటిస్తాయి. ఉమ్మడి ప్రయోజనాలు కాపాడుకునే దిశలో బహుముఖ సహకారాన్ని బలోపేతం చేసుకోవాలని సీ జిన్‌పింగ్ పేర్కొన్నారు. మొత్తం భారత్, చైనా సంబంధాలను సరిహద్దు సమస్యను బట్టి మాత్రమే నిర్ణయించరాదని కూడా ఆయన చెప్పారు. దీన్నే అలంకార భాషలో "డ్రాగన్ గజరాజుతో నృత్యం చేసే సమయం ఆసన్నమైందని" అభివర్ణించారు. బిజెపి ఐ.టి విభాగం బలగాలు చైనా పైన, దాని నాయకత్వం పైన విషం కక్కిన తీరు గమనించిన భారతీయ వీక్షకులు ఈ మొత్తం సందేశంలో దాగివున్న విచిత్రాన్ని తేలిగ్గా తెలుసుకోగలరు. ఒక విధంగా చెప్పాలంటే తియాన్‌జిన్ రియో డి జనీరో లో జరిగిన బ్రిక్స్ శిఖరాగ్ర సమావేశానికి సజావుగా జరిగిన కొనసాగింపు. దురదృష్టవశాత్తు అక్కడ సీ జిన్‌పింగ్, పుతిన్ ప్రత్యక్షంగా పాల్గొనలేకపోయారు. జులై 5న బ్రిక్స్ సమావేశంలో అభివృద్ధి చెందుతున్న దేశాల కూటమి టారిఫ్‌ల హెచ్చింపునూ ఇరాన్‌పై దాడులనూ ఖండించింది. అమెరికా అధ్యక్షుడు ట్రంప్ పేరు మాత్రం ప్రస్తావించలేదు. ఆ బృందం విడుదల చేసిన ప్రకటన కూడా మధ్య ప్రాచ్యంలో ఇజ్రాయిల్ సైనిక చర్యలపై విమర్శలు చేసింది. అయితే తన సభ్య దేశమైన రష్యాను ఉపేక్షించి యుద్ధంలో చితికిపోయిన ఉక్రెయిన్‌ను ఒక్కసారి ప్రస్తావించింది.

PDF created with pdfFactory Pro trial version pdffactory.com